VISALANDHRA VIJAYAWADA PHONE No. 376

901664

8 పేజీలు 13 నయాపైసలు రిజిష్టర్డు నెం. H-203 A

# విశాలాంధ్ర

విజయవాడ ] 1-3-1964 • ఆదివారం [ సంపుటి 13 సంచిక 332

'విశాలాంధ్ర'
చందా వివరాలు

| | ఏజంటుద్వారా | పోస్టుద్వారా |
|---|---|---|
| సంవత్సరం | 28 00 | 30.00 |
| ఆరు మాసాలు | 14.00 | 15 00 |
| మూడు మాసాలు | 7 00 | 7.75 |
| ఒక మాసం | 2.40 | 2 60 |

## తూర్పు పాకిస్తాన్‌లో జరిగిన మతకలహాలపై రాజ్యసభ చర్చ

### ఏప్రిల్ 4 వ తేదీన

న్యూఢిల్లీ ఫిబ్రవరి 29

తూర్పు పాకిస్తాన్‌లోజరిగిన మత కలహాలపై శ్రీ భూపేష్‌గుప్త ప్రతిపాదించిన తీర్మానంపై మార్చి 4 వ తేదీన రాజ్యసభలో చర్చ జరుగుతుందని నేడు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ సత్యనారాయణసిన్హా ప్రకటించారు.

# పరోక్షపన్నులు 25 కోట్లు, ప్రత్యక్షపన్నులు 15 కోట్లు పెరుగుదల

## లోక్‌సభలో బడ్జెట్ ప్రవేశపెడుతూ ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి ప్రకటన

### 1964-65 సంవత్సరానికి ఆదాయం 2095 కోట్లు; వ్యయం 2041 కోట్లు

న్యూఢిల్లీ ఫిబ్రవరి 29

కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నేడు పార్లమెంటుకు 1964 _ 65 సంవత్సరానికి తన బడ్జెట్‌ను ప్రవేశపెడుతూ పరోక్ష పన్నుల మూలంగా గతంకన్న 25 కోట్ల రూపాయలవరకూ ఎక్కువ వస్తుందని చెప్పారు. ప్రత్యక్ష పన్నులు మరో 15 కోట్ల పెరుగుతుందని అన్నారు.

ఒకరకం సిగరెట్లపై సుంకాన్ని తగ్గించి, మరోరకం సిగరెట్లపై కొద్దిగా సుంకాన్ని పెంచడానికి నిర్ణయించామని తెలియజేశారు.

అనేక పరిశ్రమల అభివృద్ధికోసం కంపెనీలపై విధించే కార్పొరేట్ పన్నులో ఈ ఏడాదికి అవి చెల్లించే ఆదాయపన్ను, సూపర్‌టాక్సీ ప్రాతిపదికపై శాతం మేరకు రిబేటు ఇస్తామని ఆర్థికమంత్రి ప్రకటించారు.

గ్రామఫోను రికార్డులపైన, కార్బోనైక్స్‌టెడ్ ఉపయోగించని అన్విన్‌లపైన తక్కువ వోల్టేజి ఎలక్ట్రిక్ మోటార్లపైనా సలూన్‌యానిడ్ మినహా తతిమ్మా అనియాసిడ్లపైనా సుంకాలను పూర్తి తొలగించదలచామనికూడా ఆయన ప్రకటించారు.

నిరక్ష పొడుపు పన్నును పూర్తిగా రద్దుచేస్తామనీ, వ్యయంపై పన్ను విధిస్తామని ఆర్థిక మంత్రి చెంచారు

ఎక్సైజ్‌స్టమ్స్‌లలోని పరోక్షపు పన్నులలోని సూర్పులను తీసుకొని రాదలచామని. ఇందువలన ఆర్థికంగా ఎలాంటి భారం వుండబోదని ఆర్థికమంత్రి తెలియజేశారు

తాముఅనుసరించుతున్న ఉదారమైన విధానం ఫలితంగా రు 486 లక్షల వరకు ఆదాయం తగ్గగలదన్నారు

ఎక్సైజు సుంకాల్లో చేసేమార్పులవలన రూ 1954 లక్షలవరకూలాభం వుండగలదనీ, ఇందులో రూ 39 లక్షలే వరకూ ధాన్యాలకు వెడుతుందని తెలిపారు.

ఎక్సైజు సుంకాన్ని బట్టలనుండి నూలుకు బదలాయింపు చేయడానికి నిర్ణయించామన్నారు.

సున్నితమైన, అతిసున్నితమైన నూలుపై సుంకాలను పెంచడం అవసరమైనదంటూ, దిగుమతి చేసుకొన్న పత్తినుండి తయారుచేసిన నూలుపై హెచ్చు లాభాలను గడించుతున్నందున ఇది అవసరమైనదని ఆయన వివరించారు

పరోక్షపన్నులద్వారా 1964-65 సంవత్సరంలో రూ 25 కోట్లకువైగా ఆదాయం రాగలదన్నారు

కొబ్బరిపీచు పైన ఎడు వళ్ళపైన కాస్తిస్‌సోడాలపై కస్టమ్స్ సుంకం పెంచబడుతుందని ఆర్థికమంత్రి చెప్పారు.

కార్పరేటు పన్నుల స్వరూపాన్ని మార్చుతున్నానని కూడా ఆయనన్నారు

సూపర్‌టాక్సుకు బదులుగా కంపెనీలలాభాలపై "సర్‌టాక్సు ను విధించదలచా మన్నారు

ప్రిఫెరెన్సు షేర్లుమీదుగాక, డిబెంచరు షేర్లబదులుపై 7½ శాతం రేటు చొప్పున పన్నును విధించాలని నిర్ణయమైన దన్నారు

నాన్‌రెసిడెన్సు కంపెనీల విషయంలో సూపర్‌టాక్సు రేటును 88 శాతం నుండి 40 శాతం వరకూ పెంచడానికి నిర్ణయించామని కూడా ఆయన చెప్పారు.

మనఆర్థిక విధానంలో ప్రవాన స్థానంగలిగిన అదేక పరిశ్రమల అభివృద్ధిని ప్రోత్సహించేందుకుగాను కార్పరేషన్ టాక్సుకు రిబేటు ఇవ్వబడుతుందన్నారు. అది దూమూలుగా చెల్లించబడే ఇన్‌కమ్‌టాక్సు సూపర్‌టాక్సులను 10 శాతంకు సమానంగా వుంటుందన్నారు

ప్రజలకు అంతగా అసక్తిలేని కంపెనీల విషయంలో సూపర్‌ట్యాక్సుకు 25 శాతం నుండి 35 శాతం వరకూ పెంచబడుతుంది

నిర్బంధ పొదుపు పథకాన్ని మానివేస్తామన్నారు

ఆర్థికమంత్రి నేడు 1964 - 65 సంవత్సరానికి తన బడ్జెట్‌ను ప్రతిపాదించుతూ ప్రస్తుత పన్నులస్థాయి ప్రకారం ఆదాయం 2095 కోట్ల రూపాయలు వుంటుందనీ ఖర్చు 2041 కోట్లు వుంటుందనీ ప్రకటించారు.

వచ్చే ఆర్థిక సంవత్సరానికిరక్షణ వ్యయం రూ 718 కోట్లు వుంటుందనీ. పౌరవ్యయం 1323 కోట్ల రూపాయిలు వుంటుందనీ పేర్కొన్నారు

రాబోయే ఆర్థిక సంవత్సరానికి ప్రణాళికా ఖర్చు 1516 కోట్లు వుంటుందన్నారు.

దేశంలోగాని వెలుపలగాని తెచ్చుకోవలసిన రుణాలు రూ 997 కోట్లవరకూ వుంటాయనీ. చిన్న మొత్తాల పొదుపు ద్వారా 125 కోట్ల రూపాయిలు రాగలవని తాము ఆశించు తున్నామని శ్రీ కృష్ణమాచారి చెప్పారు

గుత్తపెట్టుబడులపైనా, భారత ఆర్థిక విధానంలో సంపద కేంద్రీకరణపైనా దర్యాప్తు జరపడానికి ఒక కమిషన్‌ను నియమించడానికి ప్రభుత్వం ఆలోచించుతున్నదని కూడా ఆర్థికమంత్రి ప్రకటించారు

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (1963-64) మొత్తంమీద బడ్జెటు లోటు గత అంచనాకన్న 46 కోట్ల రూపాయిలు తక్కువగా వుంటుందన్నారు

ప్రయివేటురంగంలో నిర్వహించబడుతున్న పరిశ్రమల విషయంలో లోతుగా జోక్యం కలిగించుకొనే ఉద్దేశ్యం ప్రభుత్వానికిలేదని శ్రీకృష్ణమాచారి స్పష్టంచేశారు

మనం రూపొందించుకొనే పన్నుల విధానం ప్రధాన పరిశ్రమల్లో హెచ్చు పెట్టుబడులకు ప్రోత్సాహ మిచ్చేదిగా వుండాలని శ్రీ కృష్ణమాచారి అన్నారు. అలాగే పరిశ్రమలను సమర్థవంతంగా నిర్వహించేందుకు,తగిన నిపుణులను ఆకర్షించేందుకు కూడా వీలుగా వుండాలని ఆయనఅన్నారు.

మొత్తం బడ్జెట్ స్థితిని అయన సమీక్షిస్తూ, ఆర్థికమంత్రి పూర్వదానికి వీలులేని బడ్జెట్ లోటు 176 కోట్ల రూపాయిలవరకూ వుంటుందని తెలియజేశారు.

వచ్చే ఆర్థిక సంవత్సరం ఆరంభంలో నాలుగో ఆర్థిక కమీషన్‌ను నియమించ గలమనీ, దానివేదిక,నాలుగో ప్రణాళికస్వరూపం నిర్ణయింపబడేటప్పటికి అందగలదన్నారు.

వచ్చే సంవత్సరంలో చిన్న మొత్తాల పొదుపును సమీకరించడానికి ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకొని కృషిచేస్తామని ఆయనఅన్నారు ఇందుకు కావలసిన పరిపాలనా సంబంధమైనపర్పాట్లు సచేయగలమనికూడాఅన్నారు

విదేశాలనుండి తెచ్చుకొన్న రుణాలను చెల్లించవలసిన దృష్ట్యా, విదేశ పెట్టుబడులను వివిధరంగాల్లోకి ఆహ్వానించేందుకుగాను మరికొన్ని సౌకర్యాలను కలుగజేయవలసి వుంటుందనికూడా ఆయన చెప్పారు

## సత్యాగ్రహులపై లాఠీఛార్జీలు నిరసిస్తూ వాయిదా తీర్మానాలు

### వీటిపై చర్చకు తమవద్ద ప్రస్తుతం సమాచారం లేదని ముఖ్యమంత్రి జవాబు

హైద్రాబాద్, ఫిబ్రవరి 29

రాష్ట్రమంతటా జరుగుతున్న ప్రస్తుత సత్యాగ్రహ ఉద్యమం సందర్భంగా వివిధ కేంద్రాలలో సత్యాగ్రహులపై జరుగుతున్న లాఠీఛార్జీలను,వీరిపై దేశరక్షణ చట్టంలోనినిబంధనలను ప్రయోగిస్తూఅరెస్టు చేయటాన్ని నిరసిస్తూ ప్రతిపక్ష నాయకులు శ్రీ సుందరయ్య, తరిమెల నాగిరెడ్డి కె యల్. నరసింహారావు. అరుట్ల కమలాదేవి ఇండిపెండెంటు సభ్యులు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారల తరపున రెండు వాయిదా తీర్మానాలు ప్రతిపాదించారు

ఈ ఉదంతాలపై ప్రస్తుతం తమ వద్ద సమాచారం లేదనీ, కాగా యీ చర్చను మార్చి 3 వ తేదీకి వాయిదా వేయాలని ముఖ్యమంత్రి కోరారు

వివిధ జిల్లాకేంద్రాలలోని పోలీసుఉద్యోగుల నుండి ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి సమాచారం అందుతూనే వుందనీ, ఏకెటింగ్, అరెస్టులు, లాఠీఛార్జీలు మొదలయిన విషయాలు గురించి సమాచార శాఖవారు పత్రికలకు ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూనే వున్నారనీ, కాగ్లా యీ విషయంలో వ్యవధి కోరడం సబబుకాదని శ్రీసుందరయ్య అన్నారు.

కొంత వాదోపవాదం జరిగిన అనంతరం దేశరక్షణ చట్టం దుర్వినియోగం జరుగుతున్న విషయం 2 వ తేదీన సమాచారం యివ్వడానికి ముఖ్యమంత్రి సమ్మతించారు.

### శ్రీ నాగిరెడ్డిగారి ప్రస్తావన

సొంతపూచీపై ప్రతిపక్ష ఉపనాయకులు శ్రీ టి నాగిరెడ్డిగారిని విడుదల చేయడానికి అధికారులు సమ్మతించారనీ. అయితే ఆయన అలాంటి హామీ యివ్వడానికి నిరాకరించారని స్పీకర్ నేడు శాసనసభలో ప్రకటించారు.

### వాయిదా తీర్మానాల జాప్యం

#### ప్రతిపక్ష నాయకుని విమర్శ

హైద్రాబాద్, ఫిబ్రవరి 28

ఈ వేళ శాసన సభలో ప్రశ్నోత్తరాల సమయం పూర్తికాగానే ప్రతిపక్ష నాయకుడు శ్రీ సుందరయ్యగారు లేచి సత్యాగ్రహులపై లాఠీఛార్జి జరపడంపై తాను నోటీసు యిచ్చిన వాయిదా తీర్మానం విషయం ఏమి జరిగిందని స్పీకర్‌ను ప్రశ్నించారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, శ్రీ కె యల్ నరసింహారావు (కమ్యూ) శ్రీ మోహన్ రావు (కమ్యూ) గార్లు కూడా లేచి తాముకూడా అదేసమస్యపై వాయిదా తీర్మానాలకు నాలుగు రోజులక్రిందట నోటీసు యిచ్చామని తెలియజేశారు

స్పీకర్ బదులుచెప్పుతూ తాను నోటిస్సును చదివానసీ, శాసనసభ కార్యాలయానికి పంపించానసీ, అవి ఇంకా తనకు తిరిగిరాలేదని చెప్పారు.

దానిపై శ్రీ సుందరయ్యగారు నిబంధనల ప్రకారం రెండు గంటల వ్యవధిలోపునే వాయిదా తీర్మానానికి నోటీసు యివ్వవచ్చునసీ పార్లమెంటులో ఆ తీర్మానం ఆరోజు నే చర్చకు వచ్చే సాంప్రదాయంగలదనీ, ఆ పద్ధతినే మన శాసనసభలో అమలుపరిచడం మంచిదని స్పీకర్‌కు సూచించారు.

అలా వెంట వెంటనే వాయిదా తీర్మానాలను తీసుకొనక పోతే దాని ప్రాధాన్యత పోతుందన్నారు నిన్న సాయంత్రం తాను నోటీసు యిచ్చాననీ. అది ఈవేళ ఉదయం సభలోకి రాగలదని తాను ఆశించానన్నారు.

శ్రీ రాజగోపాల నాయుడు (స్వతంత్ర) మాట్లాడుతూ నిన్న, ఈవేళ కూడా వరుసగా లాఠీఛార్జి జరిగిందని, రేపు కూడా జరుగవచ్చునని అన్నారు అందువలన ఆ సమస్యపై సభలో చర్చకు అవకాశం ఇవ్వడం మంచిదన్నాడు

దానిపై స్పీకర్ మాట్లాడుతూ ఆ తీర్మానాలను తాను చూస్తానని, అందులో అత్యవసరమైనవి వుంటే తానే నిర్ణయంచేసి సభముందు వుంచుతానని చెప్పారు ఇకనుండి జాప్యం జరుగకుండా వెంట వెంటనే అర్జీలు జారీచేయగలనని ఆయన వాగ్దానంచేశారు.

వరంగల్ తాలూకా సంగం బ్లాక్ వంచనగిరి గ్రామదళం ఫిబ్రవరి 24న వరంగల్‌లో శ్రీ వంపెని నర్సయ్య నాయకత్వాన సత్యాగ్రహంజరిపారు.

భారత-చైనా సరిహద్దు

## ప్రత్యక్ష అధీనరేఖ పొడుగునా రాతిదిమ్మల నిర్మాణం

### చైనాకు భారత ప్రభుత్వం నిరసన

న్యూఢిల్లీ ఫిబ్రవరి 29

ప్రత్యక్షాధీన రేఖ అని చైనావారు చెబుతున్న రేఖ పొడవునా లడక్ ప్రాంతంలో రాతి దిమ్మలను పెట్టినందుకు భారత ప్రభుత్వం చైనాకు తన నిరసనను తెలిపింది.

పశ్చిమరంగంలో తన సాయుధ దాడిద్వారా యాంగ అక్రమించుకున్న భూభాగాలలో అటు ఆక్రమించుకున్న భారత భూభాగాలను తన వంటిగుర్తులు పెట్టడం దుష్టబుద్ధితో తాడుకున్నదనీ" అని కూడాపేర్కొన్నది.

భారత ప్రభుత్వం లేఖలో ఇంకా ఇలా వుంది:

"చైనా - భారత సరిహద్దులోని పశ్చిమ రంగంలో సైనిక దాడిద్వారా ఆక్రమించుకున్న భారత భూభాగాలను కాజేయడానికి చైనా ప్రభుత్వం ఇటీవలచేస్తున్న యీప్రయత్నాలను భారత ప్రభుత్వం ఖండిస్తున్నది. వెంటనే అటువంటి ప్రయత్నాలను మానుకోమని హెచ్చరిస్తున్నది.

కొలంబో ప్రతిపాదనలను సూత్రప్రాయంగా ఆమోదించామనే దానికి కూడా ఈ దర్య విరుద్ధమని భారత ప్రభుత్వం ఆ లేఖలో పేర్కొన్నది.

చైనాకు పంపిన లేఖ ప్రతిని విదేశాంగ వ్యవహారాలమంత్రి శ్రీ మతి లక్ష్మీమీనన్ నేడు రాజ్యసభకు సమర్పించారు.

ఇదివరకులేని రాతి దిమ్మలను చైనా ఇప్పుడు ఎందుకు పెట్టవలసి వచ్చిందని భారత ప్రభుత్వం తన లేఖలో ప్రశ్నించింది ఇటువంటి దుష్టపన్నాగాలద్వారా భారత ప్రభుత్వాన్ని మోసం చేయలేరనికూడా స్పష్టం చేసింది ఇటువంటి చర్యలవల్ల చైనా-భారత విభేదాలు శాంతియుత పరిష్కారానికి దోహదం చేయవని పేర్కొన్నది.

కొలంబో ప్రతిపాదనలను సూత్రప్రాయంగా ఆమోదించామనే ముసుగు క్రింద చైనా ప్రభుత్వం, బహిరంగంగా కావాలని కొలంబో ప్రతిపాదనలకు విరుద్ధంగా పశ్చిమ రంగంలో నెలకొల్పిన 7 పోస్టులలో 6 పోస్టులను విస్తరించి సైనికమండలంలో ఉంచిందనిభారత ప్రభుత్వం తెలియచేసింది.

గత అక్టోబరు 24 నవంబరు 21 ప్రకటనల ప్రాతిపదికపై చైనా ప్రభుత్వం తన ఏకపక్ష నిర్ణయాన్ని భారత దేశంపై రుద్ద ప్రయత్నించుచున్నదని కూడా పేర్కొన్నది.

ఇటువంటి న్యాయ వ్యతిరేక చర్యలను మానమని హెచ్చరించింది.

ఇలా రాతి దిమ్మలను ఇప్పుడుపెట్టి, కొంత కాలమయిన తర్వాత తాము చెప్పే ప్రత్యక్షాధీన రేఖవెంట సరిహద్దు గుర్తింపు వున్నదని చెప్పవచ్చులెమ్మని చైనావారు ఊహిస్తే, అది వారి వారు మోసము చేసుకోవటమేనని స్పష్టం చేసింది 'ఇటువంటి రాతి దిమ్మలు సరిహద్దులలో ఇంతకు ముందు లేవని భారత ప్రభుత్వానికి బచ్చితంగా తెలుసు, అవి గత కొద్ది వారాలుగా నెలకొల్పబడ్డాయి చైనా సైన్యాలు అన్యాయిక్కడ నిరాహారవ్రతం చేశారు.

మార్చి 7 న శేడీన జరిగే కార్మిక వ్రదర్శనలకోసం సన్నాహాలు చురుకుగా సాగుతున్నవి.

## విజయవాడలో సత్యాగ్రహం

### 377 మంది అరెస్టు

విజయవాడ, ఫిబ్రవరి 29

విజయవాడలోని తాలూకా కార్యాలయం ముందు నేడు 30 దళాల నాయకత్వాన 377 మంది సత్యాగ్రహం చేశారు.

వీరిలో కార్మిక నాయకులు శ్రీ బూరాత సీతారామయ్య, మునిసిపల్ కౌన్సిలర్లు శ్రీ పేటేటి రాజారావు, శ్రీ మన్నం నాసరయ్య గార్లు ఉన్నారు.

తొంభై మంది మునిసిపల్ కార్మికులు, 150 మంది రిక్షా కార్మికులు, అంజుమన్‌నవజవాన్‌కు చెందినవారు ఏడుగురు ఉన్నారు ఈ రోజు సత్యాగ్రహం చేసినవారిలో 9, 3, 2, 7, 14,5, 6, వార్డులకు చెందినవారు ఎక్కువగా ఉన్నారు.

సత్యాగ్రహానికి ముందు కొత్తపేటలోని పార్టీ కార్యాలయం నుండి పెద్ద ఊరేగింపుగా సత్యాగ్రహులు తాలూకా కార్యాలయానికి చేరుకున్నారు.

పట్టణ మహిళాసంఘ కార్యకర్త శ్రీమతి సింహాద్రి గంగారత్నమ్మ నాయకత్వాన 14 మంది మహిళలు కూడా నేడు సత్యాగ్రహంలో పాల్గొన్నారు.

పీరందరిని అరెస్టు చేశారు

ఈ క్రిందివారు దళాలకు నాయకత్వం వహించారు. శ్రీయుతులు తమ్మనరాములు,గంటి వెంకయ్యనూర్‌మహమ్మద్, జి సుబ్రహ్మణ్యం, సముద్రాలు, పైడయ్య, టూ, నాగరాజు, పి. కృష్ణయ్య, టి సింహాచలం అల్లం రాములు, కె వెంకటేశ్వర్లు, ఆర్. చలమయ్య, జి. వెంకటేశ్వర్లు.

## భీమవరంలో 356 గురు కార్మికుల నిరశనవ్రతం

భీమవరం, ఫిబ్రవరి 29

అఖిలభారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ యూనెల 20 వ తేదీన శ్రీ కొల్లా వెంకటరత్నంగారి నాయకత్వాన 356 మంది కార్మికులు యిక్కడ నిరాహారవ్రతం చేశారు.

మార్చి 7 న శేడీన జరిగే కార్మిక ప్రదర్శనలకోసం సన్నాహాలు చురుకుగా సాగుతున్నవి.

## అందరికీ ఉచిత సెకండరీవిద్య

### మద్రాసు ప్రభుత్వ నిర్ణయ

మద్రాసు, ఫిబ్రవరి 29

తల్లి దండ్రుల ఆదాయాలతో నిమిత్తం లేకుండా పిల్లలందరికీ సెకండరీ స్థాయివరకూ ఉచితవిద్యా సౌకర్యాలను కల్గించడానికి మద్రాసు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది,

1964-65 సంవత్సరం బడ్జెట్టును రాష్ట్ర శాసనసభకు సమర్పిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం నేడు ప్రకటించారు.

యస్ జి ఓ. పిల్లలకూ, 1500 లకంటె తక్కువ ఆదాయం వచ్చే వారిపిల్లలకు మాత్రమే ఉచిత విద్యసౌకర్యాలను రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకూ కల్గిస్తూవున్నది దీనివల్ల ఇప్పటికి నూటికి 33 మంది విద్యార్థులకు ఉచిత విద్యాసౌకర్యం లభించిందనీ అయితే ఎవ్వరికీ కూడా ఉన్నత విద్య అవకాశాలు లేకుండా ఉండరాదనే ఉద్దేశ్యంతో అందరికీ సెకండరీ స్థాయి వరకు ఉచిత విద్యావకాశాలను కల్పించ దలచామని అన్నారు.

దీనివల్ల ప్రభుత్వానికి అదనంగా 50 లక్షల రూపాయలు ఖర్చు కాగలదని అన్నారు.

ప్రస్తుత సంవత్సరానికి విద్యా పద్దు క్రింద ఖర్చు 725 లక్షలు కాగా వచ్చే సంవత్సరానికది 923 లక్షలు కాగలదని అన్నారు.

కాంగ్రెసు నాయకులు సోషలిస్టు సిద్ధాంతాలు జపించటవే తప్ప ఆవరణకు పూనుకోటం లేదు పి. యస్. పి. అధ్యక్షుడు శ్రీ ఎస్.ఎమ్ జోషి విమర్శించారు.

## పలు కేంద్రాలలో వేలాది ప్రజల సత్యాగ్రహం

### అన్ని పార్టీలవారు పికెటింగ్‌లో పాల్గొంటున్న వైనం

విజయవాడ ఫిబ్రవరి 28

రాష్ట్రంలోని పలు కేంద్రాలలో సామూహిక సత్యాగ్రహం జరుగుతోంది పార్టీవిభేదాలతో నిమిత్తంలేకుండా యావన్మంది ప్రజానీకం సత్యాగ్రహంలో పాల్గొంటున్నారు మరింతగా ఎక్కువ సంఖ్యలో పాల్గొనేందుకు ఉదుటీత్తు లపుతున్నట్టు వార్తలు అందుతున్నాయి.

భీమవరంలో ఈరోజు తహసీల్ కార్యాలయముందు 117 మంది సత్యాగ్రహం చేశారు

ఎండగండి గ్రామంనుండి 70 సంవత్సరాల వృద్ధులు శ్రీ యిందుకూరి జానకిరామరాజు శ్రీ పెనుమత్స చినవెంకట్రాజు, ఇందుకూరి వెంకట్రాజుగార్లు నాయకత్వం వహించారు.

పాకర్లమెరక గ్రామంనుండి 7 గురు రైతులు ఒక దళంగా శ్రీ వల్లభనేని నాగుగారి నాయకత్వంక్రింద శాంతియుతంగా సత్యాగ్రహం చేశారు

నిన్న జరిగిన 251 మంది గల సత్యాగ్రహదళంలో 97 మంది గల ఒక దళానికి శ్రీ వర్మగారు నాయకత్వం వహించారు.

### రేపల్లె

రేపల్లెలో ఫిబ్రవరి 28 వ తేదీన 25 గ్రామాలనుండి వచ్చిన 169 మంది సత్యాగ్రహం చేశారు. జిల్లా అఖిలపక్ష కార్యాచరణ సమితి కన్వీనరు శ్రీ కొరటాల సత్యనారాయణ, జిల్లా కమ్యూనిస్టు సమితి సభ్యులు శ్రీ గంటా సీతారామయ్య జిల్లా రైతు సంఘ కార్యదర్శి శ్రీ కాట్రగడ్డ వెంకట్రాయుడు, శ్రీ టి అచ్యుతరామయ్యగార్లు నాయకత్వం వహించారు సత్యాగ్రహంలో పాల్గొన్నవారిలో తాలూకాకమ్యూనిస్టుసమితిసభ్యులు శ్రీ డి. పద్మినిది శ్రీ జియాఉద్దీన్ శ్రీ వెంచురామయ్య శ్రీ శేలం మస్తాన్‌రావు, శ్రీ కొత్తపల్లి వెంకట్రామయ్య, గ్రామ కార్యదర్శులు శ్రీయుతులు, సి. హెచ్ రాధాకృష్ణ దానియేలు, గరికిపాటి వెంకటకృష్ణ, వెంబటి నీలయ్య, కాకుహాను గురుమిగం, గుమ్మడి అప్పారావు వేమూరు ముకుందరావు, పి కోటయ్య, పి హెచ్ దండమయ్య, జిల్లా యువజన సంఘ కౌన్సిల్ సభ్యులు మద్దిపట్ల సూర్యనారాయణమూర్తి భట్టిప్రోలు బ్లాకు యువజన సంఘాధ్యక్షులు రాములు రంగారావు, వెల్లటూరు పంచాయతీ అధ్యక్షులు శ్రీ ఎమిడిముక్కల వీరరాఘవయ్య తదితరులున్నారు

వెయ్యిమందితో సత్యాగ్రహులతో పూరేగింపు ఇసుకపల్లిలోని మృతవీరుల స్తూపం నుండి ప్రారంభమై రేపల్లెవచ్చి పట్టాభీపురంగుండా సాగింది తాలూకా ఆఫీసువద్దకు వచ్చేసరికి మూడువేలమంది చేరారు. శ్రీ కొరటాల

(మిగతా 7 వ పేజీలో)

## ఆంధ్రప్రదేశ్ నూతన మంత్రి వర్గం ప్రమాణ స్వీకారం

హైద్రాబాద్, ఫిబ్రవరి 29

నూతన ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారి నాయకత్వాన పునర్నిర్మింపబడిన మంత్రివర్గ సభ్యులంతా నేడు పదవీ స్వీకారం చేశారు. కొత్త మంత్రి వర్గంలోనికి తీసుకొనబడిన వారంతా శ్రీ సంజీవరెడ్డిగారి మంత్రివర్గంలో వుండినవారే శ్రీ సంజీవరెడ్డి మినహా మిగతా వారంతా యీ మంత్రివర్గంలో వున్నారు

కమ్యూనిస్టు ప్రజాతంత్ర సంఘటన సభ్యులెవరూ యీ ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరు కాలేదు.

పాత మంత్రివర్గానికి వీడ్కోలుసందర్భంగా స్పీకర్ దేర్పాటు చేసిన విందునుగూడా వారు బహిష్కరించారు

శాసనమండలి ప్రతిపక్ష ఉపనాయకులు శ్రీ బిడుకల్లు సదాశివన్, వారి సతీమణి శ్రీమతి రాజమ్మ అనంతపురం తాలూకా ఆఫీసుముందు సత్యాగ్రహం చేయటానికై పూరేగింపుగా వెళ్ళుతున్న దృశ్యం.

ఈనెల 24 న గన్నవరంలో పంచాయతీ అధ్యక్షులు శ్రీ కాట్రగడ్డ పెదవెంకట్రాయుడు గారి నాయకత్వాన సత్యాగ్రహం జరిపిన దళం ఇందులో గన్నవరం సమితి అధ్యక్షులు శ్రీ సి ఎస్ రాయుడు, 'విశాలాంధ్ర' ప్రధాన సంపాదకులు శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావు. నియోజకవర్గ సత్యాగ్రహసమితి కన్వీనర్ శ్రీ మానికొండ సుబ్బారావు ప్రభృతు లున్నారు.

# జనరాజకీయాలు

## పన్నుల భారం తగ్గాలనే ప్రజా వాంఛ : ప్రభుత్వ వైఖరి

**1964-65** సంవత్సరానికి కేంద్ర బడ్జెట్ ప్రతిపాదనలను ఆర్థిక మంత్రి కృష్ణమాచారి మరి కొన్ని గంటలలో వెల్లడించనున్నారు అ ప్రతిపాదనలు ఎలా ఉండనున్నవో తెలియదు. కాని గత వారంరోజులుగా పార్లమెంటు దర్బారులో వెల్లడైన విషయాలు, కొన్ని ఘటనలు ఈ సందర్భంలో గమనించదగ్గవి అవసరం

దేశీయ విదేశీయ పెట్టుబడిదారులకు, మరింతగా సౌకర్యాలు కలిగించి 'ఉత్పత్తి పెంపు చేయండి' వారిని ప్రోత్సహించాలనే నూతన ఆర్థిక మంత్రి కృష్ణమాచారి వదవిని స్వీకరించినప్పటి నుండీ వేస్తున్నారు

ఆ పేరుతో దేశీయ పెట్టుబడిదారులకు ఇది వరకే అనేక సౌకర్యాలు కలిగించారు.

పారిశ్రామిక రుణమానములకు బ్యాంకులు మరింత ఉదారంగా అప్పు లిచ్చే ఏర్పాటు గత ఆగస్టుత్సవం ఆర్డినెన్సులో జరిగింది ఎగుమతులకై ఉత్పత్తులకు 85 తరహాల ఇంజనీరింగ్ సరుకులపై రైతేతర వారికి రేట్లను తక్కువ తగ్గించింది, కొన్ని సరుకులపై తగ్గింపు సుంకాలు తగ్గింపబడ్డాయి.

ఇవన్నీ గాకపోతే శ్రమలకు అవసరమైనందుకై ప్రభుత్వం ఒక అభివృద్ధి వ్యాపకమను ఏర్పరచనున్నది ఇందుకు కేటాయించిన విత్తము రోక్సభలో ఆర్థిక మంత్రి కృష్ణమాచారి ప్రతిపాదిస్తారు.

విదేశీ ప్రయివేటు పెట్టుబడిదారులకు మరిన్ని సౌకర్యాలు కలిగించాలనే ఆలోచనలు జరుగుతున్నాయి.

ప్రభుత్వరంగంలో పైతం విదేశీ ప్రైవేటు పెట్టుబడికి ప్రవేశం కలిగించాలని, మంత్రివర్గ ఆర్థిక ఉపసంఘం నిర్ణయించినట్లు ఇటీవల ఒకవార్త వెలువడ్డది. రాజ్యసభలో కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ భూపేష్‌గుప్త ఈ అంశాన్ని ప్రస్తావించగా, అలాంటి నిర్ణయమేదీ జరగలేదని, ఆర్థికమంత్రి సమాధానమిచ్చారు అయితే 'ప్రభుత్వ రంగంలో ప్రయివేటు పెట్టుబడులకు అనుమతి ఇవ్వబోము' అని నొక్కివక్కాణించారా అని అడగ్గా అట్టి హామీని ఇవ్వటానికి ఆర్థికమంత్రి నిరాకరించారు. "అలా సందర్భాలలో ఉచితమైన నిర్ణయాలను ప్రభుత్వం చేస్తూఉంటుందా?" కొచ్చిన్‌లో ప్రభుత్వ రంగంలో ఏర్పడే నూనె శుద్ధి ఫ్యాక్టరీలో అమెరికాకుచెందిన ఫిలిప్స్ కరోసిన్ కాటాలిస్టుకూడా ఇమేమేనని కృష్ణమాచారి అంగీకరించారు

'అలా సందర్భాలను' బట్టి నిర్ణయాలు తీసుకుంటుతాయనే పేరుతో విదేశీ ప్రయివేటు పెట్టుబడులను ఆహ్వానించే ధోరణి ప్రభుత్వ వర్గంలో ప్రబలుతున్నది. ఇది ప్రమాదకరం.

## విదేశీ, ప్రైవేట్ పెట్టుబడులు

1960-62 సంవత్సరాలమధ్య భారతదేశంలో అమెరికా ప్రైవేట్ పెట్టుబడులపై లాభాలు 8.5 శాతం నుండి 13.2 శాతానికి పెరిగాయి. ప్రపంచంలో ఏఇతర దేశం కంటె కూడా భారతదేశంనుండే తమకెక్కువ లాభాలు వస్తున్నాయని అమెరికా వాణిజ్యశాఖవారు ప్రకటించారు

ఏ యేట 480 ఒప్పందంకింద భారతదేశానికి అమెరికా గోధుమలను అమ్మి, అంతకుగానూ వచ్చిన రూపాయి మూలధనాన్ని భారతపరిశ్రమలలోనే పెట్టుబడులు పెడుతున్నారు. ఈ విధంగా ఈ వాడికే మన దేశంలో చలామణీలో ఉన్న మొత్తం కారెన్సీలో అయిదో వంతు, దాదాపు 900 కోట్ల రూపాయలు, అమెరికన్ల ఆధిపత్యంక్రింద ఉన్నవి. ఈవిధంద్వారా అమెరికన్ పెట్టుబడి కాయలు, దేశీయ పెట్టుబడిదారులపైన తద్వారా మన ఆర్థికవ్యవస్థపైనా ఎంతో పెత్తనం వహిస్తున్నారు.

ఆరేళ్లకాలం విదేశీ పారిశ్రామికులతో మిలాఖత్తైన దేశీయ పెట్టుబడిదారులకు మాత్రమే కొత్త పరిశ్రమలను స్థాపించడానికి భారత ప్రభుత్వం లైసెన్సు లిస్తున్నది ఇలాచేయటం ద్వారా, కొత్త పరిశ్రమలకు యంత్రాల దిగుమతి మొదలైన వాటికి విదేశీ మారకం కేటాయించే బదులు తొలిగిపోతుందని విదేశీ సాంకేతిక నైపుణ్యంకూడా లభ్యమౌతుందని ప్రభుత్వం వాదిస్తున్నది.

ఈ విధంగా వచ్చే అమెరికన్ సాంకేతిక పరిజ్ఞానం, సాంకేతిక రహస్యాలను వేటినీ భారతీయులకు ఇవ్వక, ఎల్లకాలమూ తమపైనే భారతీయులు ఆధారపడి ఉండేటట్టు కట్టిపడేస్తున్నది విషయం విదితమె ఇది తెలిసీ కూడా కేంద్రప్రభుత్వం విదేశీ ప్రయివేటు పెట్టుబడులకు, సాంకేతిక నిపుణులకు ఇలా ద్వారాలు తెరవడం ప్రమాదకరం.

కీలకమైన నూనె ఉత్పత్తిలో ప్రభుత్వ రంగం అభివృద్ధి కావలసినంతగా పెరగటం లేదు బ్యాక్సైట్, కాల్టెక్స్, ఎస్సోవంటి అమెరికన్ కంపెనీలు తమ ఉత్పత్తిని పెంచుకోవటానికి అవకాశాలు కల్పించబడ్డాయి.

ప్రభుత్వ రంగంలోని నూనెశుద్ధి కర్మాగారాన్నీ పూర్తిగా పని చేసినవిమ్మట అని ఉత్పత్తి చేయగలిగేది 87½ లక్షల టన్నులే మాన మాత్రమే. కాగా ప్రైవేటు రంగంలో ఉత్పత్తి 75 లక్షల టన్నులు వుంటుంది. అంటే ప్రభుత్వరంగంలో ప్రయివేటు రంగం పోటాపోటీలో ఉంటుందన్నమాట.

ఇంపాటికే అమెరికా, బ్రిటన్ దేశాలకు చెందిన ప్రయివేటు పెట్టుబడులకు భారత ప్రభుత్వం విస్తారంగా ప్రవేశమిచ్చింది

గత సంవత్సరంగా ఆర్థికమంత్రి కృష్ణమాచారి అధ్యాన్న చాటుమాటుగా మరి కొన్ని సౌకర్యాలుకూడా లభించాయి

నూనె పరిశ్రమ అభివృద్ధి యావత్తూ ప్రభుత్వరంగంలోనే ఉండే విధంగా మాజీ కేంద్రమంత్రిశ్రీ కె డి మాళవీయా అనుసరించిన విధానాన్ని ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం అమలుపరచకపోగా నెమ్మదిగా ఆ విధానానికి తూట్లు పొడుస్తున్నట్లు స్పష్టమౌతున్నది.

అమెరికాతో సరికొత్త ఒప్పందాలు చేసుకునే విషయంలో ప్రభుత్వం కనీస జాగ్రత్తలనుకూడా తీసుకోవడంలేదు

భారత దేశానికి 107 కోట్ల రూపాయలు అమెరికా అప్పుగా ఇచ్చే ఒక ఒప్పందంపై ఇటీవలనే ఢిల్లీలో సంతకాలు జరిగాయి భారత పరిశ్రమలకు అవసరమైన పారిశ్రామిక సముడి సరుకుల దిగుమతికి ఈ అప్పు వినియోగించబడుతుంది

పోనీ, ఈ విధంగా తయారైన పారిశ్రామిక సరకులను తిరిగి అమెరికాయే కొనే విధంగా ఒప్పందంలో షరతేమైనా ఉన్నదా అంటేలేదు. అమెరికాభారతదేశానికి చేసే సహాయం అంతా ఏకపక్షంగా జరిగి, రుణభారాన్ని పెంచేదిగా ఉన్నదేగాని, భారతదేశ స్వతంత్ర ఆర్థికాభివృద్ధికి ఉపయోగపడేదిగా మాత్రం లేదు.

విదేశీ ప్రైవేటు పెట్టుబడులకు ఇతోధిక సౌకర్యాలు కలిగించే ఈ విధానం సమూలంగా మారాలి, అలా కాక, విదేశ ప్రయివేటు పెట్టుబడులకు మరిన్ని సౌకర్యాలు కలిగించే ప్రతిపాదనలేగనక బడ్జెట్‌లో ఉన్నట్లయితే భారతఆర్థికాభివృద్ధి మూలసూత్రాలకు - 1948 పారిశ్రామిక విధాన తీర్మానానికి విరుద్ధంగా ప్రభుత్వం నడుస్తున్నదని చెప్పవలసి ఉంటుంది

## పన్నుల భారం

గత సంవత్సరం పేదప్రజలపై విపరీతమైన పన్నులు విధింపబడ్డాయి. ఆ భారానికి వ్యతిరేకంగా గత సెప్టెంబరులో జరిగిన మహా విజ్ఞాపన, మహాయాత్రలపరిణామం. నిర్బంధ పొదుపు పథకంలోనూ బంగారు కంట్రోలు చట్టంలోనూ ప్రభుత్వం కొన్ని మార్పులు ప్రవేశపెట్టింది, కాని ఈ సౌకర్యాలు అతి స్వల్పం

మూడోప్రణాళిక అయిదేండ్ల కాలంలోనూ కేంద్రప్రభుత్వం మొత్తం 1100 కోట్ల పన్నులను విధించాలని మొదట్లో అంచనా. కాగా గత సంవత్సరం ఆఖరుకు, అనగా మూడేండ్లు ముగిసేటప్పటికి 1000 కోట్లదాకా పన్నులను విధించినది అనుకున్నదానికంటే 800 కోట్లదాకా పన్నులను అదనంగా విధించింది ఇందులో హెచ్చు భాగం ఎరోక్ష పన్నులు.

చైనా దాడి వలితంగా ఏర్పడిన అత్యవసర పరిస్థితిని దుర్వినియోగం చేసుకొని ప్రభుత్వం పై విధంగా పేదప్రజల నడుములు విరగ్గొట్టింది.

కోసిన్, తేయాకు, కాఫీ, వంటదార, బట్టలు మొదలైన నిత్యజీవితావసర వస్తువులన్నిటిపైన విధింపబడిన ఎక్సైజ్ పన్నుల వలితంగా ఆ వస్తువుల ధరలు పెరిగాయి కార్మిక, మధ్యతరగతి ప్రజల నిజవేతనాలు ఎదిరోయాయి.

ఈ పన్నుల భారం తగ్గాలని ప్రజానీకం అంతా గగ్గోలు పెడుతున్నది.

ధనికవర్గాల పన్నుల ఎగవేతను ప్రభుత్వం సమర్థవంతంగా అరికట్టగలిగితే, కొత్త పన్నుల విధింపు అవసరమే ఉండదు ప్రస్తుతమున్న చట్టాలలోని న్యాయపరమైన లోపాలను అవకాశంగా తీసుకుని గుత్త పెట్టుబడిదారులు బూటకపు పేర్లతో కొత్త కంపెనీలను స్థాపించి పన్నుల చెల్లింపును తప్పించుకొంటున్నారు

ఆర్థిక వ్యత్యాసాలపై విచారణ జరిపిన మహలనోబిస్ కమిటీ ఈ విషయాన్ని పరిశీలించి, గుత్త పెట్టుబడిదారీ వర్గాల ఈ దర్యలను అరికట్టేందుకు సమగ్రమైన శాసనాలు అవసరమని సూచించినట్లు తెలుస్తున్నది. ఈ కమిటీని సమర్థించిన ముసాయిదా నివేదిక ప్రభుత్వానికి అందింది కాని ప్రభుత్వం మాత్రం దానినింకా విడుదల చేయలేదు.

జాతీయాదాయం 1960-61 లో 12,730 కోట్లుకాగా, 1962-63 కల్లా 13370 కోట్లకు పెరిగినట్లు, కాగా తలసరి ఆదాయం మాత్రం ఇదేకాలంలో 293.2నుండి 294.7 కు పెరిగినట్లు ఇటీవల ప్రభుత్వం ప్రకటించింది

తలసరి ఆదాయంలో ఈ నామమాత్రపు పెరుగుదల సగటు లెక్కలవలన మాత్రమే వ్యక్తమౌతున్నది. ఆదరణలో లక్షలాది పేద ప్రజల తలసరి ఆదాయం పడిపోయింది కొద్దిమంది ధనికవర్గాల ఆదాయం మాత్రమే పెరిగింది.

కనుక ప్రభుత్వ ఆర్థికవిధానాలలో సమూలమైన మార్పులు రావాలని, దేశవ్యాపంగా శ్రామికప్రజలేడు కార్యాచరణ జరుపుతున్నది

ఫిబ్రవరి 20 22 తేదీలలో దేశం మొత్తం మీద, 50 వేలకు పైబడిన శ్రామికప్రజలు, వారి నాయకులు, మూడురోజుల సారాహారదీక్ష వాగినచారు.

మార్చి 7 న అన్ని పరిశ్రమల ఎదుట ప్రదర్శనలు చేయటకు సన్నాహాలు జరుగుతున్నవి.

ఏప్రిల్ 6 న పార్లమెంటు ఎదుట సత్యాగ్రహానికి అనుమతి జనరల్ సమ్మెకు కార్మిక ప్రజానీకం సన్నద్ధమౌతున్నది

కార్మికుల వేతనాలను వెంటనే 25 శాతం పెంచి, కరువుభత్యాన్ని జీవనవ్యయసూచికో జోడించి బోనసు కమిషన్ నివేదిక సూచనలు అమలు జరపాలనే కోర్కెలతోపాటు, ధరల అదుపు, పన్నుల తగింపు, బ్యాంకుల జాతీయకరణ, ఎగుమతి - దిగుమతి వ్యాపారం జాతీయకరణ మొదలయిన కోర్కెలు కూడా శ్రామిక జన

# "మార్చి 7వ తేదీ ప్రదర్శనకు సన్నద్ధంకండి"

మూడు దశలలో సాగిస్తున్న మన పోరాటంలో మొదటి దశ ముగిసింది. అఖిల భారత కార్యాచరణ కమిటీ ఆదేశానుసారం ఫిబ్రవరి 20-22 తేదీలలో దేశం మొత్తం మీద 50 వేలకు పైగా కార్మిక కార్యకర్తలు, నాయకులు నిరశన దీక్ష జరిపారు వీరిలో కార్మిక సంఘ అధ్యక్షులు, కమ్యూనిస్టులు, కమ్యూనిస్టేతరులు, ఇంకా రాజకీయ కార్యకర్తలూ ఉన్నారు

నిరాహారదీక్ష కుపక్రమించిన ఈ వేలాది దీక్షాప్రతులు ఐక్యత, క్రమశిక్షణ, పట్టుదల, విశ్వాసాలు, లక్షలాది ఇతర ప్రజలలో ఆలోచనను రేకెత్తించాయి.

గుత్త పెట్టుబడిదారులు, బ్యాంకర్లు, భూస్వాములు ప్రభుత్వం తన విధానాల ద్వారా దేశంలో కరువు కాటకాలను సృష్టిస్తున్నది వారి విధానాలకు వ్యతిరేకంగా దేశ వ్యాపితంగా ఐక్య కార్యాచరణ అవసరం ఇట్టి కార్యాచరణ అవశ్యకతను ఇంతవరకూ గుర్తించని కార్మిక, మధ్యతరగతి ప్రజలు, వందలాది కేంద్రాలలో, నిరశన దీక్షాపరుల చర్యను అభినందించి, వారి చర్యకు అండదండలు చేకూర్చారు 'నోరులేని పేద ప్రజలకొరకై' దీక్షా వ్రతులు సాగిస్తున్న కృషిని ప్రశంసించారు.

కొన్నిచోట్ల, కాంగ్రెసు, జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు కార్యకర్తలు వారి నాయకుల ఏలుపుమ లోసిపుచ్చి ఈ ఉద్యమంలో చేరారు. త్రివర్ణ పతాకాలతో సహా, మహాండోళన లక్ష్యాలుగా వున్నాయి

ఆంధ్ర రైతాంగం అధికశిస్తు ధరానికి వ్యతిరేకంగా బంజర్ల పంపకానికి గత 26 రోజులుగా, వేలసంఖ్యలో పాగిస్తున్న అపూర సత్యాగ్రహ పంరంభాన్నికూడ ఈసందర్భంలో గమనించడం అవసరంకాగా ఈప్రజా ఉద్యమాలవల్ల ప్రభుత్వ వైఖరిమాత్రం గర్హనీయంగా వుంది.

## బోనసు కమిషన్ నివేదిక బుట్టుదాఖలుచేసే యత్నం

ఏ మాత్రం అవకాశం దొరికినా కార్మిక వర్గానికి, ప్రజలకు ఇచ్చిన పాత వాగ్దానాలను బుట్టదాఖలు చేయటానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది.

బోనస్ కమిషన్ నివేదిక ఏకగ్రీవంగా ఉంటే, ఆ నివేదికను ప్రభుత్వం వెంటనే అమలుజరుపుతుందని మాజీ కార్మిక మంత్రి, ప్రస్తుతం హోంమంత్రి శ్రీ నందా రెండు నెలల క్రితం ప్రకటించారు

అనుకున్న సమయానికి బోనస్ కమిషన్ నివేదిక ప్రభుత్వానికి అందింది. ఏదో స్వల్ప విషయంలో తప్ప అన్ని ముఖ్య విషయాలలోనూ, ఏకాభిప్రాయం కుదిరినట్లు వ్యక్తం చేసింది. యజమానికిలాభంవచ్చిన కార్మికులకు వారి నెలసరి వేతనంతో కనీసం 4 శాతం, బోనసుగా లభించాలని, ఖర్చులు మినహాయించగా మిగిలే నికరలాభంలో 60 శాతం కార్మికులకు బోనసురూపంలో ఇవ్వాలని నివేదిక సూచించింది

నికర లాభాలను లెక్కగట్టే విషయంలో మార్గదర్శి కమిషన్‌లోని పెట్టుబడిదారుల ప్రతినిధి భిన్నాభిప్రాయం వ్యక్తం చేశారు

కాగా ఈ సూచనలను అమలుజరపటం అటు ప్రైవేటు యజమానులకూ, ఇటు ప్రభుత్వానికి కూడా ఇష్టంలేదు.

నివేదిక ఏకగ్రీవం కాదనే పాకుతోను ప్రభుత్వరంగానికి తగినంతగా లాభాలు రావటంలేదనే పేరుతోను, నివేదికను బుట్టదాఖలు చేసి మరొక కమిషన్‌ను ఎలా నియమించాలా అని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నది.

బోనసు కనుక్షన్ నివేదిక వెలువడటానికి, కార్మికవర్గం ఏంతో ఆందోళనచేసింది, బొంబాయి కార్మికవర్గం ఒకరోజు సర్వవ్యాపిత సమ్మెకూడా చేయవలసి వచ్చింది కాగా ఇప్పుడు మొత్తం కమిషన్ నివేదికను బుట్టదాఖలుచేయాలనే ప్రయత్నాన్ని భారత కార్మికవర్గం తప్పక ప్రతిఘటించి తీరుతుంది

దేశంలో ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని ప్రభుత్వ లెక్కలే తెలియజేస్తున్నాయి

"1963 సెప్టెంబరులో కొద్దిగా తగ్గుముఖం పట్టిన ధరలు, 1963 డిసెంబరుకల్లా తిరిగి పెరగ సాగాయని రిజర్వుబ్యాంకు రిపోర్టు తెలియజేస్తూంది.

1964 జనవరి, ఫిబ్రవరి నెలలలో ధరల పెరుగుదల ప్రమాదకరంగా తయారైందని ఆర్థికమంత్రే అంగీకరించారు.

ఆహారధాన్యాల ధరలను అదుపులో పెట్టాలంటే, ప్రభుత్వమే ధాన్య వ్యాపారం చేయాలనే కోర్కె ప్రజలనుండే గాక పెక్కుమంది కాంగ్రెసువాదులనుండి సైతం వ్యక్తమౌతున్నది. ఉపశేశ్వర్ మహాసభకు ముందు, పెక్కు రాష్ట్ర కాంగ్రెసు కమిటీలు, బ్యాంకులను జాతీయం చేయాలని, ప్రభుత్వమే ధాన్యవ్యాపారం చేయాలని తీర్మానించాయి.

కాని కాంగ్రెసు నాయకత్వం తన అనుచర వర్గం వ్యక్తంచేసిన ఈ కోర్కెను, ఆమోదించకుండానే ఉపశేశ్వర్ మహాసభలో తప్పుకొగలిగింది.

కాగా ఆనాటినుంచి దేశంలో ఆహార పరిస్థితి మరింత తీవ్రమైంది.

పంట మార్కెట్లోకి వచ్చే తరుణంలో హామూలుగా ధరలు తగ్గవలసింది, ఈ సంవత్సరం అలా జరగలేదని ఆర్థిక మంత్రి కృష్ణమాచారి తన ఆర్థిక సమీక్షలో అంగీకరించక తప్పలేదు

ఉత్తర ప్రదేశ్‌లో గోధుమపంట బాగాదెబ్బతిన్నది ఉత్తరప్రదేశ్ విధానసభలో ఆహార పరిస్థితిపై జరిగినచర్చలో, గోవింద సాహే, నారల్‌కిశోర్, మొదలైన కాంగ్రెసు వాదులు, ప్రజాసోషలిస్టు పార్టీ కమ్యూనిస్టు పార్టీలకు చెందినవాడు ప్రభుత్వమే ఆహారధాన్యాల టోకు వ్యాపారంచేబట్టాలని కోరారు అప్పాం ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అదేవిధమైన తీర్మానం చేసింది.

ధరల పెరుగుదలకు వర్తకులే కారణమని, ప్రభుత్వం ఇచ్చే కొద్దిపాటి కరువు భత్యం పెరుగుదల, ఎందుకు కొరగని విధంగా వారు ధరలు పెంచివేస్తున్నారని, కేంద్ర హోంమంత్రి నందా అన్నారు.

కాగా ఇటీవలజరిగిన ఆహార మంత్రుల సమావేశం ఈ అంశాలను ప్రస్తావించక భవిష్యత్తులో ఏర్పడే నియ్యం మిల్లుల ఆను ప్రభుత్వ రంగంలో ఏర్పడాలని. వర్తకులపై లైసెన్సు నిబంధనలను కఠినంగా అమలు జరపాలనిమాత్రం తీర్మానించింది.

ధరలను అదుపులో పెట్టే బాధ్యత, మాదికాదంటే మాదికాదని కేంద్ర, రాష్ట్ర ఆహార మంత్రులు వాగ్వాదాలు చేస్తున్నారు ఈ బలహీనతను అవకాశంగా తీసుకొని ఆహార వర్తకులు ప్రభుత్వాన్ని బెదరించే వైఖరి అవలంబిస్తున్నారు. తమవైన విధించిన షరతులన్నిటిని ప్రభుత్వం మార్చి 15 లోగా తొలగించకపోతే, భవిష్యత్ చర్యలను గురించి తాము ఆలోచించుకోవలసి ఉంటుందని ఆంధ్ర ప్రదేశ్ ధాన్యం వర్తకుల సంఘం ఇటీవల హైద్రాబాదు సభలో తీర్మానించింది.

వారంరోజులక్రితం జరిగిన కేంద్ర కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ సమావేశంలో పెక్కుమంది సభ్యులు ధరలను అదుపులో పెట్టి, పన్నులను తగ్గించి, ధనికవర్గాలపన్నుల ఎగవేతను అరికట్టేందుకు దృఢమైన చర్యలను తీసుకోవలసిందిగా కేంద్ర ఆర్థికమంత్రి కృష్ణమాచారిని కోరినట్లు తెలుస్తున్నది.

కాగా న్యాయమైన సర్వవ్యాపితమైన ఈ ప్రజావాంఛను ఏకొంచెమైనా ఆర్థికమంత్రి మన్నిస్తాడో లేక దేశీయ, విదేశీయ గుత్త పెట్టుబడిదారుల పట్ల మరింతగా మమకారం ప్రదర్శించే ప్రతిపాదనలే చేస్తాడో చూడవలసి వుంది.

* * *

## ఆంధ్ర - మంత్రివర్గం

శ్రీ బ్రహ్మానందరెడ్డి ఆంధ్ర ముఖ్యమంత్రిగా పదవీ ప్రమాణం చేశారు. ఒక్క శ్రీ ఎండీవ రెడ్డి మినహా, పాత మంత్రులందరూ అవే శాఖలతో కొత్త మంత్రివర్గంలోనూ ఉంటారని మంత్రివర్గ విస్తరణ శాసనసభ బడ్జెటు సమావేశానంతరం జరగ వచ్చునని నూతన ముఖ్యమంత్రి ప్రకటించారు.

మంత్రివర్గ విస్తరణ కాంగ్రెసు పార్టీ ఆంతరంగిక సమస్య. కాగా రాష్ట్రవ్యాపితంగా 26 రోజులనుండీ అదనపు భూమిశిస్తు రద్దుకు, బంజర్ల సక్రమ పంపకానికి రాష్ట్రంలో జరుగుతున్న సత్యాగ్రహంఎట్ల మంత్రివర్గ వైఖరిలో మార్పుటంబుదా లేదా అనేదే ప్రజలకు సంబంధించినంతవరకు ముఖ్య విషయం.

ప్రతిరోజూ, 6 వేలకు పైచిలుకు సత్యాగ్రహులు, 140 కి పైబడిన కేంద్రాలలో ప్రస్తుతం సత్యాగ్రహంజరుపుతున్నారు అన్ని పార్టీలకు చెందినవారూ ఇందులో పాల్గొంటున్నారు గ్రామాలనుండి, స్త్రీలు పురుషులు, పశువులుంబింగా తరలివచ్చి సత్యాగ్రహంలో పాల్గొంటున్నారు.

యావత్ ప్రజానీకమూ, సత్యాగ్రహోద్యమంవల్ల అందదండలు వ్యక్తం చేస్తున్నారు ప్రభుత్వంమాత్రం రక్షణచట్టం పేరుతో కొందరిని నిర్బంధించి, కొందరిపై కేసులు పెట్టి ఉద్యమాన్ని ఎదుర్కోవాలని అనుకుంటున్నట్లున్నది

ఈ ఉద్యమం - ఏదో ఒక పార్టీకి లేక ఏదో ఒక ప్రాంతానికి పరిమితమైనదనే పాత భ్రమలను ప్రభుత్వ వర్గాలు ఇప్పటికయినా వదలుకోవటం సమంజసం శాసనసభ బడ్జెటు చర్చలలో పెక్కుమంది కాంగ్రెసుపార్టీకి చెందిన సభ్యులువైన సూచించినట్లు, రైతులపై శిస్తుభారం తగ్గే ఉపాయం ఆలోచించటం అవసరం '

— బలరామమూర్తి

నాడ్ కూడా ఈ వుద్యమంలో పాల్గొంటుంది

## మొదటిదశ ఫలితాలు

ఫిబ్రవరి 20, 22తేదీలమధ్య జరిగిన కార్యాచరణ దేశవ్యాపితమైనది. ప్రజల ఆసంతృప్తి నిర్మాణయుతమైన కేంద్రీకృతమైన క్రమశిక్షణా పూరితమైన, శాంతియుతమైన, శక్తివంతమైన అఖిలభారత పోరాటంగా రూపొందుతున్నదనే వాస్తవాన్ని ప్రతిఒక్కరూ గుర్తించసాగారు, క్రమజీవుల కష్టార్జితం హరించి కొద్దిమందిగా వున్న గుత్తపెట్టుబడిదారులకు, పాలకవర్గపార్టీ దోహదులకు సంపద కట్టబెట్టే ప్రభుత్వ ఆర్థిక విధానానికి వ్యతిరేకంగా ఈ పోరాటం రూపొందుతున్నది

ఇక, మార్చి 7 వ ప్రారంభం కానున్న రెండో దశ విషయం, ఆ రోజున లక్షలాది కార్మికులు, దేశమంతటా తమతమ ఫ్యాక్టరీలలోనూ, పరిశ్రమలలోనూ పనిలోకి ప్రవేశించే ముందు నినాదాలిస్తూ కోర్కెలు వెలిబుచ్చుతూ బహిరంగ సభలకు పిలుపు ఇవ్వనున్నారు.

ఈ ప్రదర్శనను క్రమబద్ధంగా సంపటిత పరచవలసిఉంది ఈ కార్యాచరణ పైకి చాలా తేలికైనదిగా కనుంచినా, నెరవేర్చటం చాలా కష్టంతో కూడుకున్న పని ఫ్యాక్టరీలోకీ, పిడి పిడిగానో, గుంపులు గుంపులుగానో మామూలుగా ప్రవేశించే కార్మికులందరినీ 15 నిమిషాల సేపు ఆపి ఉండవలసి ఉంటుంది ఈ కార్మికులు వేర్వేరు సంఘాలకు, పార్టీలకు చెందినవారై ఉంటారు. వారిలో కొందరు ఈ కార్యాచరణలో పాల్గొనటానికి ఇష్ట ఎడక పోవచ్చు

మా నాయకత్వం అలా ఆ దేశాలివ్వలేదు అని వారు వదిందవచ్చు. ఆరోజు జరిగే కార్యాచరణలో పాల్గొనవలసిందిగా వారికి విజ్ఞప్తి చేయవలసిన బాధ్యత మన కార్యకర్తలపైన ఉన్నది, మనతో పూర్తిగా ఏకీభవించని వారితో, సౌహార్దపూరితంగా, సోదరభావంగా ఐక్యతకై కృషిచేయవలసి ఉంది వారు మనతో ఏకీభవించకపోయినా వారితో కలహం మాత్రం పెట్టుకోకండి కాని మనస్థ తగినంత ఉత్సాహ వాతావరణాన్ని కలిగించ గలిగితే, కోర్కెలు అందరికీ సంబంధించినవి గనుక ఐక్యతను సాధించవచ్చు

ఈవిధంగా లక్షలాది కార్మికులఐక్యధోరణి ఆ రోజున ఆకాశం బద్దలయ్యేలా వినిపించాలి ఫ్యాక్టరీ గొట్టాల మోతలు, యజమానుల బెదిరింపులు, ఈ శంఖారావంలో వినిపించకుండా పోవాలి. గుత్త పెట్టుబడిదారీ విధానాలకు పదవీచ్యుతి జరగాలని వాటినినిర్మూలించాలనే కోర్కె వ్యక్తంకావాలి.

## ఏది సరైన పోరాట రూపం

నిరాహారదీక్ష చేయండి అని అఖిలభారత కార్యాచరణ కమిటీ ఇచ్చిన పిలుపు సమర్థవంతమైనదేనా, ఈ విజ్ఞతతోకూడినదేనా అని కొందరు ప్రశ్నిస్తున్నారు. 'రైతులు ఉన్నత పోరాట రూపాన్ని అందుకొని, దుకాణాలనే బూటీచేస్తుంటే, చప్పగాఉండే నిరశన దీక్షవలన ప్రయోజన మేమిటి" అని నేనువెళ్లిన కొన్ని స్థలాలలో కొందరు ఇలా విన్పించారు

రైతుల కార్యాచరణను మీరు ఆమోదిస్తున్నారా, సత్యాగ్రహం, నిరశనదీక్షలవంటి కార్యాక్రమాన్ని కమ్యూనిస్టుపార్టీ స్వీకరించవచ్చునా అని కాన్పూర్‌లో జరిగిన పత్రికా గోష్ఠిలో నన్ను కొందరు ప్రశ్నించారు.

ఈప్రశ్నకు ఏమిసమాధానం ఇవ్వగలను? పేద ప్రజల ఉద్వేగకు, తీవ్ర ఆసంతృప్తికి లూటీలు ఒక వ్యక్తీకరణ అనే విషయంలో సందేహంలేదు కాగాపరిశ్రమ ఒక గుణపాఠాన్ని నేర్పుతున్నది లూటీలద్వారా విప్లవం రాదని లూటీలు ఉన్నత పోరాటరూపం కాదనేదే అగుణపాఠం. భారతదేశంలోని దుకాణాలన్నీ లూటీ చేసినా, సమస్య మాత్రం పరిష్కారంకాదు పైగా అభివృద్ధి నిరోధ కత్వం బలపడేందుకుమాత్రమేఅవకాశంఏర్పడుతుంది క్రమబద్ధంగా విప్లవయుతంగా అధికారాన్ని హస్తగతం చేసుకొని భూములను, ఫ్యాక్టరీలను ప్రజలవశంచేసే కార్యక్రమానికి, అనాచకవర్గ అయిన లూటీలకూ ఎట్టి సంబంధమూ లేదనీ, కనీసం లూటీలు, ఉన్నతకార్యాచరణకు ప్రారంభవర్గాగా కూడా ఉపకరించవనీ, చరిత్ర పరిజ్ఞానమున్న ప్రతివారికీ తెలుసు,మార్క్సిజం-లెనినిజానికిగాని, ఉన్నత పోరాట రూపాలను గురించిన పూకదరుపుడు ఉన్యాసాలకూ లూటీలకూగాని ఎట్టి సంబంధమూ లేదు.

జాతీయ కార్యాచరణ కమిటి ఇచ్చిన మూడు దశలకార్యక్రమం, దేశవ్యాపిత హర్తాల్, జనరల్ సమ్మె-ఇవి అధికారాన్ని హస్తగతం చేసుకోటానికి ఉద్దేశించబడినవి కావు, అదే సమయంలో, ఈ కార్యక్రమానికి విప్లవకర స్వభావమూ, సోషలిస్టు లక్ష్యాలూ లేకపోలేదు. కార్మికులు, రైతులు, మేధావులు షాపు యజమానులు, చివరకు చిన్నవర్గం పారిశ్రామికులను సైతం గుత్తపెట్టుబడిదారవర్గాలకు అనుకూలమైనప్రభుత్వవిధానాలపుట్టతిరేకంగా పై కార్యక్రమం ఐక్యఎదుస్తుంది క్రమశిక్షణతో కూడిన శాంతియుత కార్యాచరణకు వారందరినీ నడుపుతుంది ప్రభుత్వ ఆర్థిక విధానాలు శారీరిక, మానసిక క్రమలద్వారా జీవించే సృజనశీలత కుట్టులన్నింటినీ దారిద్ర్య కూపంలోకి నెట్టి, గుత్తపెట్టుబడిదారులకు సంపద కూడబెట్టుతున్న విషయం విదితమే

## జాతీయ వారసత్వం

అవును జాతినంతా ఐక్యం చేసే, దేశవ్యాపిత హర్తాల్ కార్యక్రమాల రంగంలోనికి జాతిని దింపిన వ్యక్తి మహాత్మాగాంధి 'సైతాన్ బ్రిటిష్ పాలనకు' వ్యతిరేకంగా శాసనోల్లంఘనచేయడానికీ,జనరల్‌సమ్మెలుజరపడానికీ హర్తాల్ కార్యక్రమం తోడేటిలుంది అదే కార్యాచరణను, అదే పద్ధతిని, అదే పటిమను అందులో ఏ మత సంబంధమైన వ్యక్తి ప్రాధాన్యమైన పార్శ్వాలను మాత్రం వదిలివేసి దేశంలోని లక్షలాది శ్రామిక ప్రజ నేడు స్వీకరిస్తున్నది ఇది మన వారసత్వం ఏ శ్రామికప్రజ, దేశ స్వాతంత్ర్యంకొరకు పోరాడిందో వారే తరువాత జాతీయ రాజకీయ స్వాతంత్ర్య స్థాయినుండి. ఆర్థిక వ్యవస్థనంతా

# శాసనసభ పార్టీ నాయకత్వం

## వదలుకోడానికి జంకనని శ్రీ సంజీవరెడ్డి

హైద్రాబాద్, ఫిబ్రవరి 28

ముఖ్యమంత్రి పదవి వదలుకున్నప్పుడు తాను కాంగ్రెసు శాసనసభాపార్టీ నాయకత్వాన్ని వదలుకోవడానికి జంకనని శ్రీ నీలం సంజీవ రెడ్డి నేడిక్కడ అన్నారు

పదవీ విరమణ చేస్తున్న పదవీ బాధ్యత శ్రీయుతులు సంజీవరెడ్డి, బ్రహ్మానంద రెడ్డిగార్ల గౌరవార్థం శాసనసభ స్పీకరు శ్రీ బి. వి. సుబ్బారెడ్డి చేసిన విందులో ప్రసంగిస్తూ శ్రీ సంజీవరెడ్డి పై విధంగా అన్నారు

కొంతమంది వ్యక్తులూ పత్రికలూ ఆరోపిస్తునట్లు తాను పార్టీ నాయకత్వానికి అంటిపెట్ట

# సాహితీస్రవంతి

## కమ్యూనిస్టు రచయితల మహాసభ చర్చించవలసిన కొన్ని సమస్యలు

కమ్యూనిస్టుపార్టీ రచయితల, పాత్రికేయుల మహాసభ సన్నాహక సంఘం ఏప్రిల్ 2 వ తేదీన, "స్టూడెంట్" లో ఒక ప్రకటన చేసింది. ఈ ముఖ్యమైన మహాసభ ఆశయాలగురించి ఆ ప్రకటనలో స్థూలంగా తెలియజేయడానికి ప్రయత్నించాము. ఇపుడు కమ్యూనిస్టు రచయితలు చేసే తీవ్రకృషిపైన మన మహాసభ విజయం ఆధారపడి వుంటుంది. ఇదీ మన మహాసభముందున్న విషయం

మన జాతీయ భాషలలో ప్రతిదానిలోనుండి కనీసం ప్రధానమైన భాషలనుండి ప్రతినిధులు అఖిలభారత స్థాయిలో కేంద్ర సమావేశం ఒకటి జరిపి మన సాహిత్య (నవల, కథానిక, కవిత, నాటకం, జానపద సాహిత్యం, విమర్శ, వ్యాసాలు) ప్రస్తుతస్థితిపై చర్చించాలి వీటిలో ఎన్నతగ్గ ధోరణులను గురించి చర్చించాలి ముఖ్యంగా వీటిలో కమ్యూనిస్టు, ప్రజాతంత్ర రచయితల పాత్రనుగురించీ, మన రచనల, మనల్ని వ్యతిరేకించే వారి మనతో విభేదించే వారి రచనల నాణ్యం, ప్రభావం గురించీ చర్చించాలి.

సహజంగా ఇందులో మన రచనలగురించి విమర్శ, ఈ రచనల మంచి చెడ్డలు, వాటి బలమూ బలహీనతా మొదలైనవి ఇమిడి ఉంటాయి మన రచనలను వ్యక్తిగతంగా, సమష్టిగా ఎలా అభివృద్ధి చేయాలి అనే విషయాన్ని పరిశీలించాలి

మన రిపోర్టులు ఊరికే భోగట్టా ఇచ్చేవిగా మాత్రమే ఉండరాదు అవి విమర్శనాత్మకంగా ఉండాలి మన సృజనాత్మక రచనలద్వారా, విమర్శద్వారా, మనప్రజల సాధారణ సాహిత్య సాంస్కృతిక కలాపాలలో మనం పాల్గొనడంద్వారా, మనదేశ సాంస్కృతిక విపుల జీవితంపై, ప్రజాతంత్ర సోషలిస్టు దిశలో మన ప్రభావం ఎలా కలుగ చేయగలమో, ఆఫ్రో-ఆసియా సాంస్కృతిక పరిణామాల్లో ప్రపంచ సాంస్కృతిక పరిణామంలో మనదేశం వరియైన పాత్ర వహించగల్గేటట్లు ప్రభావం కలుగ చేయగలమో, ఆ రిపోర్టులు సూచించాలి.

కమ్యూనిస్టురచయితలు, ఇతర మార్క్సిస్టు అభ్యుదయ రచయితలు తూర్పులో పనిచేయ[illegible] సాగించుచున్న సామ్రాజ్యవాద వ్యతిరేక విశాల ప్రజాతంత్ర ఉద్యమంలో మన సాహిత్య ఉత్కృష్టమంకూడా ఒక భాగమే ఆ ఉద్యమంలో సాంస్కృతిక అగ్రవాయక దళమని మనం చెప్పుకొంటాం. ఆధునిక భారతసాహిత్యం ఆమెలోకి వచ్చిన 19, 20 శతాబ్దాల ప్రజాతంత్ర సాంస్కృతిక వారసత్వం అంతా మనదేనని వ్యాయంగానే మనం వాదింతాం.

### మహాకవుల రచనలు

టాగోర్, ప్రేమచంద్, భారతి, ఇక్బాల్, బల్లతోల్ మొదల్నవారినామాజిక దృక్పథంతో మనం పరిశీలించుతాం. అయినప్పటికీవారు మన సాహిత్య రంగంలో సిద్ధహస్తులు. అన్నిటికన్నా వారు, తమ అద్భుత ప్రతిభద్వారా మన సంస్కృతిలో ఉదార ప్రజాతంత్ర, జాతీయ చైతన్యాన్ని సృష్టించారు.

మన ప్రజల, ముఖ్యంగా శ్రామిక ప్రజా నీకం పోరాటాలు అనుభవమూవల్ల మన దేశ ప్రస్తుత వృద్ధిలో ప్రస్తుతనామాజిక సత్యాన్ని దాని అనుకూల వ్యతిరేక అంశాలతోసహా అర్థం చేసుకోడానికి మన మార్క్సిస్టు సిద్ధాంతమూ, మన కమ్యూనిజమూ సహాయ పడుతుంది

మన ప్రజాతంత్ర జీవితానికి ఒక ప్రయోజనమూ అర్థమూ ఇచ్చేందుకూ, ఆ ప్రజాతంత్ర జీవితం సోషలిజం కమ్యూనిజంలక్రింద వికాసం పొందేటందుకూ, ప్రోత్సాహపరచే శక్తులూ సిద్ధాంతాలూ ఒకప్రక్క ఉన్నాయి. మరొక ప్రక్క అర్థమూ ప్రయోజనమూ కోల్పోయి మనకు గుదిబండలైన మూఢ నమ్మకాలు, ఆచారాలు, పద్ధతులూ ఉన్నాయి. ఆటవిక వ్యవస్థతోసహా భూస్వామ్య వ్యవస్థ శతాబ్దాలుగా కొనసాగాయి వాటి దుష్ఫలితాలే ఈ మూఢ భావాలు. మరొక ప్రక్క స్వార్థపరత్వంతో నిండియున్న, నిర్దాక్షిణ్యమైన పీడనమైన తెలివి తేటలుగల పెట్టుబడిదారీ విధానం ఉంది. మరొక ప్రక్క భయంకరమైన మానవ ద్వేషమైన విదేశీ సామ్రాజ్యవాదం ఉంది. వీటిమధ్య నేడాను గమనించడానికి మార్క్సిజం మనకు సహాయ పడుతుంది.

పైన చివరిభాగంలో చెప్పినవే మన ప్రజల ప్రజాతంత్ర ఐక్యతకు ఆటంకం కల్గించుతాయి సుఖప్రదమైన మంచి జీవితంకోసం చేసే ప్రజా పోరాటాన్ని, దారిద్ర్యం వెనుకబడ్డతనం నిర్మూలించడానికి వారు చేసే పోరాటాన్ని, విధ్వంసం చేయడానికి ప్రయత్నించుతాయి సృజనాత్మకమైన ఫలప్రదమైన శ్రమ చేయడంలో, తన మనస్సును వ్యక్తిత్వాన్ని అభివృద్ధి చేసుకోడంలో నిమగ్నం కాడానికి వీలులేకుండా, స్వేచ్ఛ లేకుండా, వ్యక్తుల్ని ఇవి నాశనం చేస్తున్నాయి

సామాజిక, రాజకీయ లేక ఆర్థిక రంగాలలో ఎందులో ఉన్నప్పటికీ ఈ అభివృద్ధి నిరోధక శక్తులకు వ్యతిరేకంగా పోరాడుతూ జాతీయ పురోగతితోపాటు నడుస్తూ, మన ప్రజల ఈ నైతిక భావావళులకు సిద్ధాంత సాంస్కృతిక పరంగా రూపమివ్వాలి. ఇవి మన కృషి అంతటికీ బలమూ శక్తి ఇస్తాయి.

### అభ్యుదయ రచనలు

మనదేశంలో 30 ఏండ్లక్రితం అభ్యుదయ ప్రజాతంత్ర విస్తృత ఉద్యమంలో కమ్యూనిస్టు మార్క్సిస్టు రచయితలు ప్రత్యేకంగా ఈ చైతన్యాన్నే తీసుకువచ్చారు. సాహిత్యం వహించవలసిన పాత్ర గురించిన అవగాహనే ఆ రచయితలు భారతదేశంలోని అనేక భాషలలో చెప్పుకోదగిన నవలలు, కథలు, కవిత, నాటకం, విమర్శ వ్రాయడానికి సహాయపడ్డాయి అలాగే భారతదేశ సాహిత్యం ప్రజాతంత్ర సోషలిస్టు దిశలో పెంపొందడానికి సహాయపడ్డాయి

అయితే, ఇంకా పురోగమించడానికి మన విజయాలను అపజయాలను, లోట్లను విమర్శ నాత్మకంగా పరిశీలించాలి మనం మహాఉద్యమం తయారుచేసే నివేదికలు ఈ విషయాన్ని చర్చించాలి

ఉదాహరణకు మన రచయితలలో చాలమంది ఉన్నతస్థాయిగా రచనలు చేసినప్పటికీ, ఆ రచనల్లో చాల భాగం ఒకే మూసలో వ్రాయడం, పరుషత, పిడివాదం ప్రస్ఫుట మయ్యాయి వీటి బలహీనత అది మన రచనలో కావ్యానంద గుణాలు (ఈ స్టటిక్ క్వాలిటీస్) లేవనీ, వట్టి రాజకీయ పరిభాష (జార్గన్)లో నిమగ్నమై ప్రచారకాదు అని ఈ మిత్రులు వాదించులున్నారు

రాజకీయ ఆర్థికరంగాలలో, స్వాతంత్ర్యం సోషలిజంలకై ప్రజలు పాగించే పోరాటాన్ని సంఘటితం చేయడానికి మనకు మార్క్సిజం సహాయపడుతుంది కాని ప్రముఖమైన అందమైన కళాఖండాలను రేక కవిత సాహిత్య ఖండాలను సృష్టించడంలో మార్క్సిజం మన కెలా సహాయపడుతుంది? అని వీరడుగుతున్నారు

ఈ పైఖరి ఫలితంగా సాహిత్యం లేక కళపట్ల కమ్యూనిస్టుపార్టీకి ఒక విధానం ఉండాలి అనే విషయాన్ని, సిద్ధాంత ప్రాతిపదికపై రచయితలసంస్థ ఏర్పడాలనడాన్ని, ప్రాముఖ్యత తగ్గించడమూ లేక తిరస్కరించడమూ దాకా కొందరు కామ్రేడ్స్ పోతున్నారు.

### దాడులకు అవకాశం

అలాంటి పైఖరివల్ల, మన అపారవకాశాలతో సాంస్కృతిక సిద్ధాంతరంగాలలో మనకు వ్యతిరేకంగా నిరంతరం ప్రచారం చేస్తున్న స్వదేశ, విదేశ అభివృద్ధివిరోధకులు, కమ్యూనిస్టు వ్యతిరేకులందరి దాడులముందు మనం నిరాయుధులమై బలహీనులమై నిర్మాణరహితమైపోయేటట్లు చేస్తుంది

మనం శక్తివంతమైన విప్లవోద్యమాన్ని కమ్యూనిస్టుపార్టీ అధ్వర్యాన నిర్మించగలగినట్లయితే, పెట్టుబడిదారీ విధానం అభివృద్ధి నిరోధక తత్వాలతో మనం పోరాడి కూలద్రోయ గల్గినట్లుగానే, మనం గనుక బయ్యంగా మనం పుచతంగా ఉన్నట్లయితే, సిద్ధాంత విషయంలో స్పష్టంగానూ దృఢ గానూ ఉన్నట్లయితే, ఈ దాడులు ఎదుర్కొనగలం.

సంఘటితంకాని సృజనాత్మక రచయితలు, విద్యావేత్తలూ గతంలోనూ, ఇప్పుడుకూడా మంచి సాహిత్య కళాఖండాలను సృష్టించిన మాట నిజమే గత కొద్ది సంవత్సరాలుగా అభ్యుదయ రచయితల సంఘం బలహీనంగా ఉన్నప్పటికీ కమ్యూనిస్టు ఇతర అభ్యుదయ రచయితల సృజనాత్మక సాహిత్యం ఇంకా కొనసాగుతూ పెంపొందుతూనే వుంది.

రచయితల సంఘంలో సాహిత్య సమస్యలను స్వేచ్ఛగా చర్చించినందువల్ల, రచయితల కావ్యాలపై చిత్తశుద్ధితో ప్రశాంతంగా అభిప్రాయాలను పరస్పరం తెలియజేసుకొన్నందువల్ల, రచనా సృష్టికి ప్రోత్సాహకంగా తుంది నూతన రచయితలను ఆకర్షించి, రచనా పాటవాన్ని ప్రమాణాన్ని పెంచడానికి సహాయపడుతుంది

మన దేశం, ప్రజల విషయంలో కమ్యూనిస్టువాళ్ళే ఒక సాంస్కృతిక విధానాన్ని లేకుండా వదులుకోజాలరు అట్టి విధానాన్ని రూపొందించడానికి

మనదేశంలోని సాంస్కృతిక పరిణామాలను నడపటంలో తన అభిప్రాయాలను చెప్పకుండా, సాంస్కృతిక రంగంలో తమ విధానం జయప్రదం చేయడానికి ప్రయత్నించకుండా ఉండజాలదు

అలాంటి సాంస్కృతిక విధానం మనదేశంలో సాంస్కృతిక పరిస్థితిని సమష్టిగా అధ్యయనం చేయడం ద్వారానే రూపొందించగలం కొద్ది మంది, పైన ఉన్న నాయకులు ఆ విధానాన్ని ప్రతిపాదించ వీలు లేదన్నది స్పష్టమే. ఎందువల్లనంటే, ఇతర వ్యాపకాలలో వారు నిమగ్నులై ఉండటంవల్ల లేక వారి తర్కిదుదృష్ట్యా సాంస్కృతిక వ్యవహారాల విషయంలో గంభీర అభిప్రాయాన్ని వెల్లడించడానికి కూడా వారు బహుశా అర్హులు కాకపోవచ్చు

కమ్యూనిస్టు రచయితల కళాకారుల, ఇతర ప్రజాతంత్ర, అభ్యుదయ రచయితల సహాయంతో అలాంటి విధానం ప్రజాతంత్ర పద్ధతుల్లో రూపొందింప బడాలి. అలాంటి విధానం ఎట్టు విడుపులు లేకుండా, సర్వకాలానికి ఎలా పనికి వచ్చేటట్లు ఉండజాలదు ఆ విధానాన్ని రూపొందించాలి నిరంతరం, వ్యక్తిగతంగాను సమష్టిగాను కృషి చేయడం ద్వారా అది పెంపొందుతుంది. గాఢమౌతుంది. అందుకు రానున్న రచయితల మహాసభ ఒక అడుగు.

నేను వ్యక్తిగత హోదాలో వ్రాశానుకాని, కమ్యూనిస్టుపార్టీరచయితల మహాసభనన్నాహ, కమిటీ కన్వీనర్‌గా నేనీ వ్యాసం వ్రాయలేదు ఇతర కామ్రేడులుకూడా ఈ దర్శలో పాల్గొని "న్యూ ఏజ్" వారిక ప్రారంభించబోతున్న చర్చా వేదికకు వ్యాసాలు పంపుతారని ఆశిస్తున్నాను.

శ్రీ సజ్జాద్ జహీర్

## భార్యల ఉద్యోగాలు: భర్తల అయిష్టత: పశ్చిమజర్మనీలో మహిళల స్థితి

పశ్చిమజర్మనీ శ్రామిక జనాభాలో మూడవవంతుకు పైగా మహిళలు వున్నారు 1950 నుంచి 1960 నాటికి పనిచేసే మహిళల సంఖ్య సూటికి 59 వంతులు హెచ్చింది. మహిళలను కాదనే వృత్తికాని, పనికాని లేదు అందరు బాలికలు. మహిళలు వృత్తి సంబంధమైన అభిలాషను తీర్చుకొనడానికి తగినన్ని శిక్షణా కేంద్రాలు, అవకాశాలు కూడా వున్నాయి ఇలా మహిళలకు ఈనాడు వున్నంత అనుకూల వాతావరణం ఇదివరకెన్నడూలేదు. అయితే మహిళల సమానహక్కు, ఆందులోను వివాహితకు కుటుంబంలో వుండే సమానహక్కు సంగతి ఏమిటి?

ఈ విషయాన్ని డాక్టర్. ఇర్స్‌బెత్ పెయర్ పరిశీలించింది వివాహితులలో ఉన్నతపదవులు, సాధారణవృత్తులలోవున్న పురుషులలో సూటికి 90 మంది తమ భార్యలు పనిచేయడానికి అభ్యంతరం చెప్పడంలేదు. అయితే ఇలాంటి మహిళల సంఖ్య శ్రామిక మహిళలలో సూటికి 27 మాత్రమే. వివాహానంతరం పనిచేయడానికి ఇష్టపడే మహిళలు సూటికి 40 మందిగావున్నా వారి భర్తలలో సూటికి 25 మంది మాత్రమే ఇందుకు అంగీకరిస్తున్నారు ఇందువల్లనే కాబోలు చాలామంది మహిళలలో సంతృప్తితో పాటు విచారము కూడా వుంది ఇంటివనులలో సతమతమౌతున్న మహిళలసంఖ్య హెచ్చుగా వుంది.

అంటే వివాహానంతరం కూడా కొనిగా వ్యక్తులమ అంటిపెట్టుకొని వుండే మహిళలు కూడావున్నారు స్వేచ్ఛగా వుండాలని మాత్రమే కాక, ఏదో ఒకటి సాధించి తమ విలువను రుజువు చేసుకోవాలని ఇలాంటివారు కాంక్షిస్తున్నారు, ప్రతిష్ఠను పొందదలుస్తున్నారు, నాణ్యమైతే ఆర్థిక, మానసిక స్వాతంత్ర్యాలను నిలబెట్టుకొన దలుస్తున్నారు. సాంఘికంగాను, పృత్తులలోను ఉన్నత స్థానంలో వున్న మహిళల విషయలలో ఇది చాలవరకు నిజం. కాని పశ్చిమ జర్మనీ సాంఘిక వ్యవస్థ, పనిచేసే మహిళల పట్ల వున్న ద్వేషాలు కారణంగా, మిగిలిన నిత్య జీవిత పద్ధతులలో మార్పు సాధ్యపడడం లేదు

అయితే డాక్టర్. ఫియర్ పరిశోధనలవల్ల క్రమంగాను, నెమ్మదిగాను మార్పులు వుంటున్నట్లు తెలుస్తున్నవి. ఇతర దేశాలలోని యువతులుకూడా గృహిణిగా, మాతగా తన భార్యతలు నిర్వహించిన తర్వాత అవకాశాన్నిబట్టి చేసుకొనడానికి అభిరుచిగల వృత్తిని నేదుస్తున్నారు. కాని పశ్చిమ జర్మనీలో ఈ అవకాశం లేదు సూటికి 97 మంది మహిళలు వివాహం అయిన మూడేళ్లకే తమ ఉద్యోగాలు మాని వేస్తున్నారు. మహిళలకు అరరోజు, కొన్ని గంటల పని పద్ధతి సహాయపడవచ్చు. కార్మికులు తక్కువగావున్న పశ్చిమ జర్మనీ ఆర్థిక వ్యవస్థ అందుకూ అవకాశం ఇవ్వడంలేదు పారిశ్రామిక, వాణిజ్య రంగాలకు ఇదొక సమస్యగావుంది. (యు. పి. ఎస్)

## ఎల్జిబత్ జెల్ విర్జ్

పెదకాకానిలోని హేమలతా టెక్స్‌టైల్ మిల్లు కార్మికులు ఫిబ్రవరి 20, 21, 22 తేదీల్లో నిరశనదీక్ష వహించారు.

## ఢిల్లీలో పోలిష్ చలన చిత్రోత్సవం

ఢిల్లీ ఫిల్మ్ సొసైటీ సహకారంతో మన దేశంలోని పోలిష్ రాయబార కార్యాలయం, న్యూఢిల్లీలో మార్చి 3 నుంచి 6 వరకు పోలిష్ ఫిల్మ్‌లను ప్రదర్శించుతారు.

ఎరోయికా, ఎలా ప్రేమించబడాలి, పుట్టుక సర్టిఫికెట్, నీటిలో కత్తి అనేవి ఈ చిత్రాలు అంతర్జాతీయ చలన చిత్రోత్సవాలలో ఇవన్నీ కూడా బహుమతులు పొందినవే ఇవిగాక ప్రపంచ చలన చిత్ర ఉత్సవాలలో మెప్పు పొందిన కొన్ని హ్రస్వ చిత్రాలను కూడా ప్రదర్శించుతారు



కథానిక

## కనువిప్పు

శ్రీ కాజ సుబ్బారావు

"మరీ ఇంత కసాయి వాడిలా తయారైందేం యీ కాంగ్రెస్సు!" ఎంగిట్కున్నాడు. వామనరావు, చదువుతున్న ఎత్తికను పేపరు కేసి కొడ్తూ

ఆలోచించిన కొద్దీ కాంగ్రెస్ కాంగ్రెస్ కాకుండాపోతోంది కమ్యూనిస్టులకు కాంగ్రెస్సు తేడాఏమిటో అసలే బోధపడటంలేదు వామనరావుకు. సోషలిజం నినాదాన్ని మంటూ రోజుకో మార్కు తెచ్చి నానా రభస చేస్తోంది. ప్రజలను చిత్రహింస పెడుతున్నది

మొదట్లో జమిందారులను, ఈనాములను రద్దు చేశామన్నారు కాంగ్రెస్‌వారు మనదేం పోయిందిలే అని తచూచుకున్నారు నిజానికి అంతేగా! తర్వాతవాటాన్తుగానోషలిస్టుమార్కు సొసైటీ కావాలన్నారు. అతనికి ఆశ్చర్య మేసింది! అయినా 'మార్కు' లో ఏముందన అంటే అన్నదులే అని చప్పరించాడు తను పరిశ్రమలను జాతీయం చేస్తున్నాం అని అన్నప్పుడు కూడా తను ఎట్టించుకోలేదు. నిజానికి తనకా అవసరంగూడా లేదు. చివరకు బస్ రూట్లను జాతీయ చేసినా తనకు అట్టే బాధ కలగలేదు కానీ ఉమ్మడి సేద్యం అనేసేసరికే పొలాలనుగూడా జాతీయం చేస్తారని వినే సరికి ఆజ్యం పోసిన అగ్గిలా మండి ఎద్దారు వామనరావు ఇక నోరు మూసుకొని కూర్చోరాదని తేల్చుకున్నాడు, నాలుగురోట్లు కలిసినోట నిలబడినలుగురితో వాదించాడు మధ్య తరగతి మన్నెపొరోందని రైతు నాశనమౌతున్నాడని ఆ దెబ్బతో ఎంబడి అదిరిపోయి నిర్వంధమీటీలేదు ఇష్టమువచ్చే ఎహకార వ్యవసాయంలో చేరమన్నారు. 'అని హామీ ఇచ్చిన తర్వాతగాని వామనరావు చల్లబడలేదు.

ఆలోచిస్తే ఇప్పుడు అర్థమౌతోంది. అప్పుడు తనను మభ్యపరచటానికే అహాబలన్నాడని!

కాకపోతే సెనెస్టీస్ ఎమెండ్‌మెంటును ఇప్పుడు తీసుకురావడం ఎందుకు? అదే గనక పార్లమెంటులో ప్యాసై తే తన గతి ఏంకావాలి? పుట్కిన్న ఎట్టి మూగిదూ! తీరుబడిగా తిని తిరిగే స్వేచ్ఛ పాడుడూ! అదే తీరని వ్యథ అయింది అతనికి!

వామనరావుకు పిత్రార్జితం వడికరాలుంది. అతని తండ్రి భజగోవిందం ఏదో ఆఫీసులో ఎనిఎస్తూ కిందా మీదాపడి క్రమంగా ఆ ఎడెకరాలను సంపాదించారు. పాపం! తీరా రిటైరై తీరిగ్గా కూర్చొని తినబోయేసరికి ఈ లోకమే వదిలిపెట్టాడు. నువ్వుత్రుర్నీ అనుకుపించమని చెప్పి అప్పటిదాకా ఉద్యోగ ప్రయత్నాలంటూ చేస్తున్న వామనరావు తనిమిని ఆసీనే కాలు మీద కాలేసుకొని నోట్లో చిన్నసైజు చుట్ట పెట్టుకొని తీపిగా కూర్చున్నాడు

అదేమిటండీ? అని విస్తుబోయి అడిగింది భార్య "మనకి పనంయాయుంటే చాలదా?" అన్నాడు. ఉద్యోగం పురుష లక్షణం అంటారు గదా!" అన్నది ఆమె. వాడెపడో అరుక్కు తిరేవాడి మాటల్ను పట్టుంటావేం? ఉద్యోగం, ఊడిగం. దానిసత్తం. ఇవన్నీ ఒకే జాతి లోనివే. మనకేం ఖర్మే ఉద్యోగం అఘోరించేదాకా అన్నాడు రైలింజనులపొగ వదుల్తూ ఇని ఎప్పుడో అన్నమాటలు. అంటే కాంగ్రెసు మనది అనుకున్న రోజుల్లో అన్నవి.

కానీ ఇప్పుడు వ్యవహారమంతా తారుమారైంది ప్రభుత్వ విధానాలే వేరు! పదిహేడవ సవరణ బిల్లు వచ్చేటంతోంది. వామనరావు మదిలోపల చెప్పాలంటే పొలాలు ఊడ్చుకుపోతున్నాయి. కొంపలు కూలి నడిపోటున్నాయి.

ఇదివరకు మాదిరిగా ఇరవై నాలుగ్గంటలూ క్లబ్బుల్లో గడపటానికి వీల్లేదే! బజార్లెంట తిరగటానికి తీరికే ఉండదే! నడుం వంచి పని చేయకపోతే ఉక్తి గడిచే దెలా??

అందుకే కాంగ్రెస్ అంటే అగ్గి మీద గుగ్గిలం చల్లినట్లవుతాడు వామనరావు!

"ఇకమాస్తూ కూర్చోరాదు. దీని అంతు తేల్చుకోవాలి, అంటూ వీధిలోకి ఉరికాడు.

* * *

అప్పటికే ప్రజలు గగ్గోలుగా పదిహేడవ సవరణబిల్లునుగూర్చివర్చిస్తుంటారనుకున్నారు కొట్లన్నీ హర్తాళ్ చేసి ఉంటారని తలపోశారు పెద్ద ఊరేగింపు బయలుదేరి ఉంటుందని ఆశించారు.

కానీ అతని అంచనాలు తలక్రిందులైనాయి! కొట్లన్నీ మామూలుగానే తెరవ బడ్డాయి. జనం మామూలుగానే ఎవరి పని వాళ్లు చేసుకెళ్తున్నారు ఉడిపి హోటల్ జనంతో కిటకిట లాడి పోతూంది ఎక్కడా ఉరేగింపు చిహ్నాలే లేవు

"మూర్ఖులు" చీదరించుకున్నాడు వామనరావు అవతల కొంపలు కూలి పడ్తుంటే దర్జాగా చంకలెగరేసుకుంటూ పోతారేం ఈ ప్రజలు? ఎవరికీ ఏమీ పట్టినట్లే లేదు .. కాబట్టే ఇలాఆఘోరిస్తోందీ దేశం.' అనుకుంటూ అడుగులు ముందుకు వేశాడు వామనరావు. జారిపోతున్న పాంటును పైకి పీక్కుంటూ, అతను నడుస్తుంటే టెన్సింగ్ ఎవరెస్టు పాకుతున్నట్లుంటుంది

"వెంకట్రావ్!"

"వచ్చిందిరా, గొర్రె!" అనుకున్నాడు మైసూర్ కఫేటెట్లు దిగుతున్న వెంకట్రావ్. వామనరావు పట్టుకుంటే ఒక పట్టాన వదిలి పెట్టడే! ఎదున్నా దూసుకుందామనుకున్నాడు వెంకటరావు ఈ లోగానే వచ్చి వాలేడు వామనరావు.

'ఎక్కడకోయ్, హడావుడిగా పోతున్నావ్!' నిలేశాడు వామనరావు.

'వస్తా. పనుంది.' వెంకట్రావ్ తప్పుకుందామనే ప్రయత్నమే.

"పెద్దగాని లేవోయ్ .పేపరు చూడావా?' అడిగాడు వామనరావు కాసేపు పాంటు జేబులో నుంచి పొగాకుకాడ పైకిలాగుతూ వెంకట్రావు సమాధానం ఇచ్చేలోగానే "ఈ కాంగ్రెసు మరీ బుర్ర లేకుండా పోతన్న దేమోయ్!" అన్నాడు చుట్టను నీటుగా చుట్తూ.

'అసలు మనకుంటే గదా బుర్ర"అన్నాడు వెంకట్రావు. అనాలనిగాదు. ఏదో మాట్లాడక పోతే బాగుండదేమోననే బాధ!

'మాబాగా అన్నావు. లేకపోతే అనెస్టీసు అమెండ్‌మెంటును గూర్చి ఒక్కడూ నోరెత్తడేం? ఛీ! ఛీ! ఛా! ఛా!" అన్నాడు వామనరావు అగ్గిపెట్టుకోసం జేబులన్నీ వెతుకుతూ.

వామనరావు రాజకీయాల్లో పడితే ఎక్కడ తేల్తాడో చెప్పరాం కష్టం!

'ఇప్పుడా రాజకీయాలు దేనికి కాలేజీకి వైపైంది. వస్తా' తేలగొట్టి బయలుదేరబోయాడు. రాజకీయాలంటే సరిపడని వెంకట్రావు.

'అది కాబోయ్! మరేమో చదువుకున్నవాడివి నీవుగూడా అలా అంటే ఎలా? నీ రెండెకరాలు ఊరికే ఏం చేస్తా?' అన్నాడు వామనరావు అగ్గిపుల్లగీస్తూ

పీడ విరగదైందనుకుంటాను" తనిమిని సమాధానం చెప్పాడు వామనరావు నిత్తర బోయాడు. ఆ జవాబు అతను ఆశించలేదు

'చూడు, బ్రదర్! ఆ పొలం ఉండి ఉద్ధరించింది గాబట్టి అది పోతే దిగులా? అది ఎక్కడ ఉన్నదో నాకు తెలియదు. కౌలు దారుడు మత్తా సక్రమంగా ఇచ్చిన పాపాన పోలేదు అమ్ముదామంటే కొనేవాడు లేడు కౌలుదారుణ్ణి హడుద్దామంటే కొత్తవాణ్ణి రానీయడు పాతవాడు. ఎందుకొచ్చిన పీడ?' అంటూ జనంలో కలసిపోయాడు వెంకట్రావు

వామనరావు కసికొద్దీ వెలగని చుట్టను నేంకేసి కొట్టాడు!!

'అవును తెలిసే! పెద్ద సినవాడిలా పోజు పెట్టి ఆ పని ఏల్లల ముందు ఏ పిచ్చి కూతలో నాలుగు వాగితే నెల తిరిగే సరికి రెండు పందు రూపాయలు కాలేజీ కమిటీవారు భరణం పారేస్తుంటే పొలం తోలి నీకు దేనికి??" అనుకున్నాడు. అంగలు పంగలువేస్తూ.

గాంధీ చౌక్ దగ్గరకు వచ్చే సరికి కఫే బ్రుందావన్ కనిపించింది కాసీ త్రాగు దామని లోపలికి వెళ్లాడు అట్టే జనంలేదు. కృష్ణారావును చూచి వామనరావు ముఖం వికసించింది

కృష్ణారావు మాజీ బస్సు ఓనరు. చింత చచ్చినా పులుపు చావలేదు తెరిలిన్ సూట్ టూటూర్‌పై. ట్రిమ్ముగా దువ్విన తల ఒక చేత్తో టీ కప్పు మరొక చేతిలో వెలుగుతున్న గోల్డ్‌ఫ్లేక్ సిగరెట్. ప్రస్తుతం ఏదో ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ పెట్టాలనే ప్రయత్నంలో వున్నాడు.

వామనరావే పలకరించాడు. సమాధానంగా చిరునవ్వు విసిరాడు కృష్ణమూర్తి.

"విన్నావా" వామనమూర్తి ఉపోద్ఘాతం.

ఏమిటన్నట్లు కనుబొమ్మలు ఎగరేశారు కృష్ణమూర్తి. సిగరెట్‌ను సుతారంగా పెదాలకు అంటిస్తూ

"అదే! సెనెస్టీస్తు ఎమెండ్‌మెంట్ ."

"వాడెవడు?'

భగ్గున నవ్వాడు వామనరావు

'మనరాజ్యాంగం లేదూ దానికి సవరణ ప్రతిపాదించ బోతున్నారు పదిహేడవసారి "

ఓస్! అంతేగదా!" కొట్టిపారేశాడు

"అదేమిటయ్యా! అలా అంటావు? కొంప అంటుకుంటుంటే " విస్తుబోయి అన్నాడు వామనరావు

"బస్సులు అంటుకొనగా తేంపి కొంపలుంటుకుంటే ఏమిలే! చూడు వామనా ఆ పెద్ద గొడవంతా మన కెందుకు చెప్పు? అవన్నీ మాట్లాడానికి యంపీసు వంపాముగా గంపల కొద్దీ ఓట్లిచ్చి! మన మంచేదో వాళ్ళకు తెలుసు కాబట్టి అనవసరంగా డోస్టు రాక్ యువర్ బ్రెయిన్సు...చూడూ! పిదన్నా కూల్‌డ్రింక్ తాగుదామా? ఏయ్ బాయ్ ఒక డ్రాక... వస్తా పీరియో" కృష్ణమూర్తి బూట్లు టక టకలాడిస్తూ వెళ్ళాడు.

వామనరావు నోరు చేపల తట్టలా తెరుచుకొంది. సర్వరు తెచ్చిన ద్రాక్ష గటగట త్రాగి చేతిగుడ్డతో నుదురు తుడుచుకొని బయట పడ్డాడు

"ఏం వామన్రావ్ ఎక్కడికి నడక" కాస్త పంకరించాడు పెద్ద పోస్టాఫీసు దగ్గర ఎదురై

ఏల్లోకి!' విసుగ్గానే అన్నాడు వామనరావు

అందుకు కారణాలు రెండు. ఒకటి. కాస్త అంటే కలనొప్పి రెండు. అప్పటికే ప్రాణం విసిగి ఉంది

ఎందుకో జీవితం మీద అంత విరక్తి?" కాస్త పరామర్శింపు

బ్రతక లేక!'

"ఏమొచ్చి ఎడిం దిప్పుడూ

"సెనెస్టీస్తు ఎమెండ్‌మెంటు! అయినా అవన్నీ నీకెందుకులే కడుపునిండిం చేరం! ఆఁ, ఊ అంటే మీ పోస్టల్ వాళ్ళందా ఏకమై ప్రభుత్వాన్నే గడగడ లాడిస్తారు. హూటోటి రైయంలేనే, ప్రభుత్వం ఒంటి కాలిపైద లేస్తుంది!!"

"అదా మీగోరు చూచు వామన్రావ్ ఉప్పెన వచ్చింది ఊళ్ళే కొట్టుకు పోతున్నాయి. పుట్టి గడ్డ 'నాగలేమిటని' ఏడ్చిందట! అన్నాడు కాస్త

ఇలా హట్లాడుతాడనే కాస్తంటే మంట వామనరావుకు

'రైతు అనేవాడు నాపుటూపాల్లేందాకు పోతున్నాడు ఈదెబ్బతో. తెల్సా?' (నిరెవాడు వామనరావు.

"రైతు అంటే ఎవరు? బస్తీలో కూలొం? భరణం తినేవాడా? పల్లెలో పొలంలో నడుం వంచి పనిచేసేవాడా?"

సూటిగానే తగిలింది వామనరావుకు ఎస్టేట్ల చట్టం క్రింద అగ్రహారాలు తుడుచుకు పోతుంటే ఒకవాడు ఇలాగే హట్లాడాడు వామనరావు!

కాస్తితో వాదించటం కష్టం.

'అదిగాదు కాస్తి హటాత్తుగా ఇలా ఉన్న పొలం ఊడబెరికితే ఎలా? మరొక ఉపాధి కల్పించాలిగదా? దిగజారేసు

"అలా అన్నావు బాగుంది ఇష్టమైతే సహకార సేద్యంలోనే చేరవచ్చు కాకపోతే కర్మాగారంలో కార్మికుడుగా చేరవచ్చు ఉపాధికేం పోలెదు" ఉచితసలహా పారేశారు. పెట్రా మరొకమాటగూడా అన్నాడు జగన్నాథుని రథ చక్రాలు కదిలాయ్ వాటిని ఎవరూ ఆపలేరు వాటిక్రింద పడకుండా ఎవరూ తప్పించుకోలేరు అయితే కొంచెం వెనుకాముందు తేడా అంతే

'జ్ఞజులు' గొణిగాడు వామనరావు. కాస్త వెళ్ళనదిక్కే చూస్తూ కోట్ల సజ్జలు తిని సజ్జలనే విసర్జించుకోవాయట, గొ ప్పే చంద్ ఎక్కడో ఒకసారి అన్నాడు. ఆ మాటనే వాడేమో వామనరావు

వామనరావుకు తల విమ్మెక్కిపోయింది. ఎండదూరం పోయినా ఒక్కో ఎదురైంది. ఎవర్ని ఎప్పాలించినా ఏదీ పట్టనట్లే హట్లాడే వారు.

'జరిగేది జరగక మానదుగదా?'

'ఎదు బోసినవాడు నీదు పోయడా?"

ఇదంతా మనకు కాదులెండి పెద్ద పెద్ద భూస్వాములు బ్రాజులు కరిగిందటానికి"

"ఇదీ ఒకందుకు మంచిదేలెండి. సోమరి పోతులంతా నడుంవంచి పనిచేస్తారు. అబ్సెంట్ లాండ్ లార్డిజమ్ పోతుంది '

ఇదీవరకు వామనరావుకు విసుగుపుట్టి ఇంట ముఖం పట్టాడు. లిబర్టీ ప్రెస్ దగ్గర గోపాలరావు కనబడి ఇన్ని అబ్బు చేసిన కార్డులు ఇచ్చాడు

ఏమిటివి?" వామనరావు అర్థంగాక అడిగాడు

"రాజ్యాంగం పదిహేడవ సవరణను మన సంహరించుకోమని రైతుల వేలు ముద్రలు వేయించి వీటిని నెహ్రూగారికి వెంటనే పంపాలి ఆ తర్వాత ఏని అక్కచున్న యం పీలు చూచుకుంటారు" గడగడ అప్పచెప్పాడు గోప

గౌరీప్రొడక్షన్సువారి బంగారు తిమ్మరాజు'లో కాంతారావు రాజశ్రీ

# బంగారు తిమ్మరాజు

గౌరీ ప్రొడక్షన్సువారి బంగారు తిమ్మరాజు ఇటీవల మర్మయోగి తర్వాత విడుదల అయిన మరొక జానపదచిత్రం.

తన కుమారుని తలనీలాలు యిస్తానన్న మ్రొక్కుబడిని ఉపేక్షించినందున ఇటు తిరుమలేశుని ఆదరణకు అటు అమరేశుని ఆగ్రహానికి గురియైరాజ్యభ్రష్టుడైనవాడు సాహసవదేవరాయలు అతని కుమారుడే బంగారు తిమ్మరాజు (కాంతారావు)

పేదవాడైన తిమ్మరాజూ అతని మామ రఘుపతిరాయల కూటుర్రైన వాసవీ (అనూరాధ) వేట సందర్భంగా కలుసుకొని యిద్దరూ ప్రేమించుకుంటారు

ఇంతలో భైరవోపాసకుడైన వేండా భైరవుడు(రాజనాల) అయోనిజయైనవాసవిని భైరవునికి బలివివ్వటానికి తీసుకుపోతాడు అతనిని వలచియున్న యోగి ఎందరి (రాజశ్రీ)ని తిమ్మరాజు మంచిచెయ్యిగొని ఆమెవల్ల శక్తులు పొందుతాడు భైరవునిలో తిమ్మరాజు చాలసార్లు తలబడతాడు కాని పలితం పుంజకు రాదు రూఎంలోవున్న తండ్రిమాటమేరకు వెంకటేశ్వరునికి తలనీలాలు యిచ్చివచ్చి భైరవుణ్ణి సంహరిస్తాడు వాసవిని వివాహం చేసుకొంటాడు

సాహస కళింగ వంట ప్రసిద్ధమైన రాజవంశాలవేర్పను ఉదహరించటంవల్లఇవి చారిత్రక కథ అనుకొనే ప్రమాదముంది జానపదాలకు ఇలా ఉదహరించాల్సిన అవసరంలేదు

పిటూరి అచ్చ్రద వ్రాసిన పాటలకు గీతాంజలి అనూరాధ రాజశ్రీ నృత్యాభినయాలు ఎరవాలేదనిపించాయి తమ తమ పాత్రలను మెప్పించటానికి వారు యథాశక్తి కృషిచేశారు రాగభోగాల తేలించు దొరవనీ" నాగమల్లి కోసలోన బలే బలే బలే బలేబాగుంది "నిండుదంపతుల పాటలు బాగున్నాయి.

## విజయవాడలో బాలల చిత్రాలు

### మార్చి 1 వ తేదీన "ఢిల్లీకథ" ప్రదర్శన

మార్చి 1వ తేదీన విజయవాడ శ్రీ విజయా టాకీస్‌లో బాలల చిత్రసమితి నిర్మించిన ఢిల్లీకథ అనే చిత్రం ప్రదర్శించ బడుతుంది

పాండవుల కాలంలో ఇంద్రప్రస్థపురం నిలువబడిన మయనివంటి వాస్తుశిల్ప ప్రవీణుని మహా భవనాలలో విహారిల్లి నేటివరకు అనేక సామ్రాజ్యాలు పుట్టి ఎతనమైన ఆ మహా నగర చరిత్రను కీర్తిశేషులైన మాజీ రాష్ట్రపతి శ్రీరాజేంద్రప్రసాద్ బాలికలకు వివరిస్తుండగా అదంతా చూపించబడుతుంది

ఈ చిత్రానికి శ్రీ కేదార్‌శర్మ స్క్రిప్టు వ్రాయగా శ్రీ రాజేంద్రకుమార్ దీనికి దర్శకత్వం వహించారు

### 'సత్యమేవజయతే'

ఫిబ్రవరి 23 న శ్రీ విజయటాకీస్‌లోనే 'సత్యమేవజయతే' అనే చిత్రం బాలలకు ప్రదర్శించబడింది పిల్లలు చిలిపితనంకొద్దీ చేసే పనులు ఏవిధంగా నష్ట కరమౌతాయో తెలుపుతూ చిన్నతనంలో వారికి మంచి ప్రవర్తనను నేర్పవలసిన ఆవశ్యకతను గూర్చి వివరించే ఈ చిత్రాన్ని కూడా 'బాలల చిత్ర సమితి వారే నిర్మించారు

పిటి ప్రదర్శనల విషయంలో విజయవాడ బాలల చలన చిత్రోత్సవ సంస్థ ఎమ్మార్కెట్టు విజయటాకీస్ ఎంప్లాయీస్ కృషిచేస్తున్నాయి

## 'పాండవ వనవాసం'

మాదవీ ఫిలింస్‌వారు నిర్మించనున్న పౌరాణిక చిత్రానికి 'పాండవ వనవాసం' అని పేరు పెట్టినట్లు తెలుస్తున్నది

## పోలిష్‌చిత్రంపై నిషేధం

కలకత్తాలో పోలిష్ చలన చిత్రోత్సవం ఇటీవల జరిగింది వారంరోజులపాటు జరగవలసిన ఈ ఉత్సవం ఆరు రోజులలోనే ముగిసింది మిడిల్ డాస్ ఆఫ్ ఏంజెల్స్ అనే చిత్రానికి సెన్సార్‌బోర్డు అర్హతను చెప్పినందున ఏడవరోజు ఈ చిత్రం ప్రదర్శించబడలేదు

ఈ చిత్రానికి 1961లో వేస్పో బహుమతి లభించింది.

## ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకంగా ఫిలిం సెన్సార్ బోర్డు

ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకంగా ఫిలిం సెన్సార్ బోర్డును ఏర్పరచాలని ఆంధ్రప్రదేశ్ సినిమా ప్రేక్షక తృతీయ మహాసభ తీర్మానించింది

ఈమహాసభలుతణుకులోఫిబ్రవరి 24వ తేదీన జరిగాయి ప్రసిద్ధ నటుడు శ్రీయుతులు అక్కినేని నాగేశ్వరరావు రేలంగి వెంకట్రామయ్య గుమ్మడి వెంకటేశ్వరరావు గార్లకు ఈ సందర్భంలో సన్మానం జరిగింది

ఈ మహాసభ ఫిబ్రవరి 22 23 24 తేదీలలో తణుకులోప్రత్యేకంగా నిర్మించబడిన వెంకట్రామయ్య సెగర్‌లో జరిగాయి

భారతప్రభుత్వ సమాచారశాఖ అధికారి శ్రీ ప్రవాళి భయంకరరావు మహాసభలను ప్రారంభిస్తూ చలనచిత్రపరిశ్రమ ప్రజాభిరుచులకు అనుగుణంగా రూపొందించడానికి ఆదివరో కొందరు వ్యక్తులు చేసే కేటీకరించబడరాదని అన్నారు ప్రజలో ఉత్సవ అభిరుచులు నీర్మించడానికి ప్రేక్షక సంఘాలు కృషిచేయాలని ఆయన సూచించారు

తొలుత ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ నిడదవోలు మృత్యుంజయరావుగారు స్వాగతం చెబుతూ ప్రేక్షకరంగం చలన చిత్రాలలోని అవినీతికర సన్నివేశాలను ఖండించాలని చెప్పారు చలన చిత్రాలు కేవలం వ్యాపారదృష్టితో కాక విజ్ఞాన ప్రాప్తికి పుస్తకాలకన్నా నైతిక విలువలతో కళాత్మకంగా ఉన్నతమైన భావనావిధానతో కూడిన కళా ఖండాలుగా రూపొందించబడటానికి ప్రేక్షకసంఘాలు కృషి చేయాలని ఆయన సూచించారు

ఆంధ్రప్రదేశ్ ఫిలింఫాన్స్ అసోసియేషన్‌వారు సంక్రాంతినాడు నిర్వహించిన బ్యాలెట్‌లో విజేతలైన నటులకు సన్మానం జరిపారు తమ అభిమాన నటీనటులను తిలకించడానికి వివిధ ప్రాంతాల నుంచి సుమారు 70 వేలమంది ప్రజలు వచ్చారు

సభకు ప్రముఖ సాంఘిక పోషకులు శ్రీ మద్దుకూరి తిమ్మరాజుగారు అధ్యక్షత వహించారు ఆహ్వానసంఘాధ్యక్షులు శ్రీ నిడదవోలు మృత్యుంజయరావు స్వాగతం చెప్పారు

బ్యాలెట్‌లో ఉత్తమ నటుడుగా ఎన్నికైన శ్రీ నాగేశ్వరరావు ఉత్తమ హాస్యనటుడు శ్రీరేలంగి ఉత్తమ సహాయనటుడుశ్రీగుమ్మడి ఉత్తమ చిత్ర నిర్మాత శ్రీ ఏ శంకరరెడ్డి (లవకుశ) ఉత్తమ రచయిత ఆచార్య ఆత్రేయ ఉత్తమ బాలనటుడు మాస్టర్ నాగరాజులను రాష్ట్రసంఘ కార్యదర్శి శ్రీఅర్లపాటి సుబ్బారావు ఎరియరు చేశారు

నటులకు మిగిలిన బ్యాలెట్ విజేతలకు షీల్డులు సన్మాన పత్రాలు బహూకరించబడినవి

ఈ సందర్భంలో శ్రీ నాగేశ్వరరావు ప్రసంగిస్తూ ప్రేక్షకసంఘాలు ఇంతటిబ్రహ్మాండమైన సభను జరపడం చాలా అరుదన ఇందుకు ఆంధ్రప్రదేశ్ ఫిలిం ఫాన్సు అసోసియేషన్‌ను అభినందిస్తున్నానని లక్ష్మణ శ్రీయుతులు రేలంగి గుమ్మడి ఆచార్యఆత్రేయ వీళకంకర రెడ్డి నాగిరాజు సన్మానం కిక్కిరిసిన జ్ఞప్తి తెలిపారు

ఆ క్రితం రోజు మాదిపూడి భరత నాట్య ప్రదర్శన మిచ్చిన శ్రీమతి టి కృష్ణకుమారి శ్రీ మారేడి శ్రీరామమూర్తి బహూకరించిన వెండి కప్పును శ్రీ నాగేశ్వరరావు యిచ్చారు ఇమిటేషన్‌రాజుగారికి శ్రీ క్యాసు బ్రహ్మానందరావు బహూకరించిన రజత పతకం కూడ ఆయనే యిచ్చారు

వచ్చే సంవత్సరం మహాసభలు విజయవాడలో జరుగుతాయని శ్రీ ఎటుబరావు ప్రసంగించడంతో మూడు రోజుల కార్యక్రమం జయప్రదంగా సమాప్తమైనది విమర్శిత నటులకు శ్రీ యలవర్తి నారాయణరావు చౌదరి ఎండుబారు

శ్రీ జి కృష్ణమోహన్ అధ్యక్షతన మూడవరోజున జరిగిన ప్రతినిధుల సమావేశంలో ఆకాశవాణిలో తరచుగా చలన చిత్ర పరిశ్రమపై గోష్ఠి ఏర్పాటుచేయాలనీ, ఆంధ్రదేశానికి సంబంధించిన చారిత్రక సాంస్కృతిక అంశాలపై డాక్యుమెంటరీల నిర్మాణానికి ప్రత్యేక ఫిలిం బోర్డు ఏర్పాటుచేయాలనీ ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకంగా ఫిలిం సెన్సార్ బోర్డు నేర్పరచాలనీ చలన చిత్ర పరిశ్రమకు సంబంధించిన ఇప్పటి చట్టాలను పరిశీలించడానికి ఆయా రంగాల ప్రముఖులతో ఒక రౌండుటేబులు సమావేశం ప్రభుత్వం ఏర్పాటు చేయాలనీ హైదరాబాద్‌లో ఎర్పిందబడిన రాష్ట్రపతి పతకం పొందిన ఏ చిత్రానికైనా వినోదపన్ను మురరాయించాలనీ, తీర్మానాలు చేశారు రాష్ట్ర సంఘ తరపున ఫిలింఫాన్ పేరుతో ఎత్తిక నడవాలని నిర్ణయించబడింది

డాక్టర్ జి కృష్ణమోహన్ అధ్యక్షుడుగా శ్రీయుతులు కోట నారాయణమూర్తి ఆచార్య హుతి నారాయణరావు యాసంరెడ్డి వెంకట్రావు గారలు ఉపాధ్యక్షులుగా శ్రీయుతులు ఏ ఎస్ ఆర్ సర్వేశ్వరశర్మ, విజయకుమార రథో, వి రామచంద్రరావు పైడి వెంకట్రావు వంటెద్దు సుబ్బారావుగారలు కార్యదర్శులుగాను మరి ఆరుగురు సభ్యులతోను కార్యవర్గం ఎన్నుకోబడింది మరి పదిమంది సభ్యులను కో-ఆప్టుచేసుకొనడానికి కార్యవర్గానికి అధికార మివ్వబడింది

## దుల్లా దుల్లన్

నగీనా ఫిలింస్‌వారి దుల్లా దుల్లన్ ఉత్తర హిందూస్థానంలో విడుదల అయింది ఈ చిత్రం ఆంధ్రలో వి యస్ యస్ ఫిలింస్‌వారు మార్చిమొదటివారంలో ఒకేసారి మూడు కేంద్రములలో విడుదలచేయటకు సన్నాహములు చేస్తున్నారు ఇందు రాజ్ కపూర్ సాధన ఆగా కె యస్ ఎంగ్ రాట్‌మెహ్రా మొదలగువారు నటించారు

## శ్రీరఘురామయ్యకు కనకాభిషేకం

ప్రముఖ రంగస్థల నటుడు సినీనటుడు గాయకుడు నటులఎమోధిశోమ శ్రీ కె రఘురామయ్యగారికి 23 న రాత్రి గుంటూరు బాపూజీ కమిటీ హైస్కూలులో కనకాభిషేకం జరిగింది. ఈ సభకు గుంటూరు జిల్లా సెషన్సు జడ్జి డి వి రెడ్డిగారు అధ్యక్షత వహించారు

చక్కగా అలంకరించబడిన పూల రథంపై శ్రీ రఘురామయ్యగారిని ఊరేగింపుగా తీసుకొనివచ్చి వేదికకుతీసుకువచ్చారు

హైస్కూలు కార్యదర్శి శ్రీ కొత్త వెంకటేశ్వర్లుగారు స్వాగతం పలికారు శ్రీమతి యం వి ధనలక్ష్మి ప్రార్థనాగీతం పాడారు ప్రముఖ పారిశ్రామిక వేత్త పణి కృపులైన శ్రీ మద్దిసుదర్శనంగారు సభను ప్రారంభిస్తూ నాటక రంగానికి కళారంగానికి శ్రీ రఘురామయ్యగారు చేస్తున్న సేవను కొనియాడారు

ఆ తరువాత స్కూలు పాలకవర్గ సభ్యులు శ్రీ కొత్తపాలి రామయ్యగారు మంగళవాయిద్యముల మధ్య శ్రీ రఘురామయ్యగారికి బంగారు అక్షతలతో కనకాభిషేకం గావించారు వారిని వారిసతీమణి శ్రీమతి సావిత్రీదేవిగారిని నూతన వస్త్రములతో సత్కరించారు

తమకు జరిగిన సన్మానానికి కృతజ్ఞత తెలుపుతూ శ్రీ రఘురామయ్య ప్రసంగించారు.

అనంతరం పాఠశాల బాలికలచే నృత్య ప్రదర్శన జరుపబడినది జనగణమనతో కార్యక్రమం ముగిసింది

శ్రీ రఘురామయ్యగారు గుంటూరువచ్చిన సందర్భంలో గుంటూరు పురపాలక సంఘం వారు ఆయనకు పౌరసన్మానం జరిపారు పురపాలక సంఘ కార్యాలయంలో జరిగిన ఈ సభకు చైర్మన్ శ్రీ చేబ్రోలు హనుమయ్యగారు అధ్యక్షతవహించారు శ్రీరఘురామయ్యగారి సంగీత సాహిత్యాన్ని, నటనా కౌశల్యాన్ని వక్తలు ప్రశంసించారు రఘురామయ్యగారు ఉచిత రీతిని సమాధానం ఇచ్చి తమ కృతజ్ఞతను తెలియచేశారు. అనంతరం ఈ సభలో సభికులను ఆనందింపచేశారు

## సినీనటులకు సన్మానం

గుంటూరులో నిన్నరాత్రి బాపూజీ కమిటీ హైస్కూలువారిచే ప్రముఖ సినీ నటీనటులు కుమారి జమున శ్రీ గుమ్మడి వెంకటేశ్వరరావు ప్రఖ్యాతనేపథ్యగాయకుడు శ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావులకు సన్మానం జరిగింది

కాంగ్రెస్ కాలేజీ ఆవరణలో యేర్పాటు చేయబడిన యీసభకు గుంటూరు జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ సి యస్ కృష్ణనాయర్ అధ్యక్షత వహించారు

బాపూజీకమిటీ హైస్కూలు భవననిర్మాణ సహాయార్థమై యేర్పాటుచేయబడిన యీ కార్యక్రమంలో శ్రీ ఘంటసాల పాటకచ్చేరి శ్రీ రఘురామయ్య బృందంవారి 'కురుక్షేత్ర' నాటక ప్రదర్శనహాడ చేర్చబడినాయి

సన్మానితులను ఆహ్వానిస్తూ శ్రీ అమరేంద్రగారు స్వాగతం పలికారు

సన్మానితులకు పాఠశాల తరపున కమిటీ అధ్యక్షులు శ్రీ కర్యూరపు వెంకట నారాయణగారు నూతన వస్త్రాలను శ్రీమతి పద్మజా రాధాకృష్ణనాయర్ చేత బహూకరింపజేశారు

జమునప్రసంగిస్తూ కృతజ్ఞత తెలియచేసింది. దేశంలో విద్యా సంస్థలను ప్రోత్సహించవలసిన అవసరం ఎంతో ఉన్నదని అట్టి ప్రజాహిత కార్యాలకు తమ సహకారం ఎల్లప్పుడు

బాల మురుగన్ వారి 'అద్దాల మేడలో' ఒక దృశ్యం

మైన మహోన్నత మానవ విలువలు వేనోళ్ళ ప్రశంసింప బడ్డాయి

మాస్కోలో జరిగిన 6వ ప్రపంచ యువజనోత్సవాలలో 66 ఫీచర్ చిత్రాలు 100 డాక్యుమెంటరీలు ప్రదర్శింప బడ్డాయి

## మాస్కో ఉత్సవాలు

1959 లో మొట్టమొదటి మాస్కో అంతర్జాతీయ ఫిలిం ప్రదర్శనోత్సవాలు జరిగాయి 700 మంది విదేశ ప్రతినిధులు వందలాది అతిథులు, విలేకరులు పాల్గొన్నారు ప్రతినిధులకు సోవియట్ ప్రధాని ఎస్ ఎస్ కృశ్చేవ్ స్వాగతం చెప్పారు చలచిత్ర కళలో మానవత కావాలి వివిధ దేశాలమధ్య శాంతి మైత్రి కావాలి అనే నినాదంక్రింద చిత్రాల ప్రదర్శకులు ఐక్యమయ్యారు

ఆ ఉత్సవాలలో సోవియట్ చలన చిత్ర కళకు అఖండ విజయం లభించింది 11 దేశాల సినీ ప్రముఖులచే ఏర్పడిన జ్యూరీ ది ఫేట్ ఆఫ్‌మాన్ అనే సోవియట్ చిత్రాన్ని ఉత్తమ చిత్రంగా ఎన్నుకున్నారు అది ఎమ్ షోలకోవ్ కథ ఆధారంగా చిత్రింపబడింది దర్శకుడు ఎస్ బొందార్‌చక్ జపాను ఫిల్మ్ దర్శకుడు కైహాకో ఉషిహారా ఫ్రెంచి నటి నికోలె కోర్సెల్ మెరినాల్లాడిమొదలైనవారు ఆప్రదర్శనలో పాల్గొనియాడారు.

## యుద్ధానంతర కాలం

యుద్ధానంతరం సోవియట్ యూనియన్‌వారెనని అంతర్జాతీయ ఫిలిం ప్రదర్శనోత్సవమంటూ లేదు 1946 లో వెనిస్‌లో జరిగిన ఉత్సవాలలో ది అన్‌కాంక్వర్డ్ అనే చిత్రం అదే సంవత్సరం జరిగిన కేన్స్ ఉత్సవాలలో ది గ్రేట్ ఛేంజ్ అనేచిత్రంఅజయంపొందాయి తర్వాత1959 60 61 సంవత్సరాలలో కేన్స్‌లో జరిగిన ప్రదర్శనలలో ది క్రేన్స్ ఆర్ ఫ్లయింగ్ బాలడ్ ఆఫ్ ఎ సోల్జర్" ఇయర్స్ ఇన్ స్పేస్" అనే చిత్రాలు ప్రశంసలందుకున్నాయి

వెనిస్ ఉత్సవాలలో యువ సోవియట్ దర్శకులు తార్కోవస్కీ కి (బచాన్స్ చైల్డ్‌హుడ్ చిత్రానికి) ఉత్తమ పతకం లభించినప్పుడు (స్టారింగ్ అవుట్ అనే చిత్రానికి) రజత పతకం బహూకరించబడ్డాయి

1963 కేన్స్ ఉత్సవాలలో యాన్ ఆస్టిమిట్క్ బ్రాజెక్ అనే చిత్రానికి ప్రత్యేక బహుమతి ఇవ్వబడింది

ఇటీవలి సంవత్సరాలలో వివిధ చలన చిత్రోత్సవాలలో సోవియట్‌యూనియన్ 300 లకుపైగా చిత్రాలను ప్రదర్శించింది. సోవియట్ దర్శకుల నైపుణ్యం వారి చిత్రాలకు అపారమైన మహోన్నత మానవ విలువలు వేనోళ్ళ ప్రశంసింప బడ్డాయి



నగీనా ఫిలింస్‌వారి 'దుల్లా-దుల్లన్'లో సాధన, రాజకపూర్

## హనుమంతరాయ గ్రంథాలయానికి సినీనటుల ఆగమనం

విజయవాడ ఫిబ్రవరి 26

సినీ నటులు శ్రీ అక్కినేని నాగేశ్వరరావు శ్రీ గుమ్మడి వెంకటేశ్వరరావు నిర్మాత శ్రీ ఎస్ శంకరరెడ్డి మొన్న స్థానిక వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయాన్ని సందర్శించారు గ్రంథాలయ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ పి జి బెనర్జీ అతిథులకు నిర్మాణంలో ఉన్న నాటక మందిరాన్ని గ్రంథాలయ భవనాన్ని చూపించారు

ఈ సందర్భంలో ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీ నాగేశ్వరరావు సంస్కృతి కళాకేంద్రమైన విజయవాడలో అన్ని హంగులు కలిగిన నాటక మందిరాన్ని గ్రంథాలయంవారు నిర్మించి మానడం హర్షింపదగిన విషయం అన్నారు అలాంటి నాటకశాలను లోగడ తాను నిర్మించేందుకు ప్రయత్నించి విఫలుడ నయ్యానని ఈ నిర్మాణానికి తాను తన మిత్రులు యితోధికంగా సహాయంచేస్తే దానిని సర్వాంగ సుందరింగాను అధునాతనంగాను తయారు చెయ్యడంలో పూర్తి సహాయ సహకారాలను యివ్వగల మన్నారు నిర్మాణ ప్రయత్నాన్ని తలపెట్టిన గ్రంథాలయ కార్యకర్తలను అందుకు చేయూత నిచ్చిన దాతలను అభినందించారు

శ్రీ గుమ్మడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నాటక మందిరం నిర్మాణ విషయంలో శ్రీ నాగేశ్వరరావుతో పాటు తాను పాల్గొని ఆర్థిక సహాయం చేయగలనని చెప్పారు.

భవన నిర్మాణకమిటీ ఉపాధ్యక్షుడు శ్రీ గుడివాడ పేర్రాజు గ్రంథాలయకమిటీ ఉపాధ్యక్షుడు శ్రీ వచ్చిపులుసు వెంకటసుబ్బారావు డాక్టర్ శ్రీమతి కె జనాబాయి ప్రసంగించారు

సినీనటి కుమారి జమున, సంగీత దర్శకుడు శ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు 23వ తేదిని నిర్మాణంలో ఉన్న గ్రంథాలయ భవనాన్ని సందర్శించారు ఆ సందర్భంలో జరిగినసభలో మాట్లాడుతూ భవననిర్మాణానికి తాను, తన మిత్రులు పూర్తి గా సహకరిందగలమని వాగ్దానం చేశారు శ్రీ ఘంటసాల మాట్లాడుతూ భవన నిర్మాణ సహాయార్థం తాను తన సహచరులు ఉత్తమసంగీత కచేరీలు చేయగలమని వాగ్దానం చేశారు గ్రంథాలయ కమిటీ అధ్యక్షుడు శ్రీ ఉపరిక జగన్మోహనరావు సభకు అధ్యక్షత వహించారు భవన నిర్మాణకమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ బి ఎ, ఎస్. కాత వందన సమర్పణచేశారు

ఈ సమావేశాలలో సినిమా నిర్మాతలు కళాకారులు మద్రాసులో వాగ్దానం చేసిన మొత్తాలను అధ్యక్షులు ప్రకటించారు

శ్రీయుతులు సుందరలాల్ నహతా రూ 5 000 శ్రీమతి ధనలక్ష్మి సుందరలాల్ నహతా రు 1 116 శ్రీయుతులు పి దూదేశ్వరరావు, రూ. 1 116 టి ఎల్ కాంతారావు, వారి మిత్రులు రు 1,116, రాతినేని ప్రకాశరావు 1 116 వి మదుసూదనరావు రు 1 116 టి వి రమణారెడ్డి రు 1 116, బి ఎస్ రంగా, రు. 1 116 బి ఎ సుబ్బారావు రు 1 116 జి కె మంగతాయారు రు 1 116 పి లక్ష్మణరావు అండ్ సన్స్ (వెల్‌కం హోటల్) రు. 501 లు

ఉండిగలదని ఆమె వాగ్దానం చేసింది

తర్వాత శ్రీ గుమ్మడి ప్రసంగిస్తూ హిందూ కాలేజీకి తుమ్మలపల్లి సన్నిహిత సంబంధాన్ని వివరించారు ఆ తర్వాత శ్రీ ఘంటసాల ప్రసంగిస్తూ విద్యాసంస్థలకు ధనసహాయం చేయవలసినదేనని పరిస్థితులు ఆంధ్రప్రదేశ్‌లోనే కానవస్తున్నాయని అన్నారు ఇటి విషయాలలో స్థానిక ప్రముఖులు ముందంజవేయాలనీ దూరాసతిందే వారు మాత్రం చేసే సహాయమే పాఠశాలాభివృద్ధికి సరిపోదని అన్నారు

తర్వాత హైస్కూలు కార్యదర్శి శ్రీ కొత్త వెంకటేశ్వర్లు తమ కృతజ్ఞతాపూర్వకవందనములను సమర్పించారు

## బీహార్‌లో సినిమాల మూసివేత

ఫిబ్రవరి 23 నుండి బీహార్ అంతటా సినిమా హాళ్లను మూసివేస్తామని ఈస్టర్న్ ఇండియా మోషన్ పిక్చర్ అసోసియేషన్‌వారి పాట్నా కార్యాలయంవారు తెలియ చేశారు బీహారు సినిమా ఎగ్జిబిటర్లకు ఈ సంస్థ ప్రాతినిధ్యం వహించుతూంది. ఫిబ్రవరి 9 న పాట్నాలో సమావేశమైన సినిమా ఎగ్జిబిటర్లు ఈ నిర్ణయానికి వచ్చారు తమవల్ల ప్రభుత్వం అనాదరణ చూపుతోందని/పిరి వాదన

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంనుండి టికెట్లపై 50 నుండి 75 శాతం వినోదపన్నును పెంచారని దానివల్ల ఆదాయం పడిపోయిందని వీరు అంటున్నారు ప్రేక్షకులు తగ్గినందువల్ల డిస్ట్రిబ్యూటర్లు ఎగ్జిబ్యూటర్లకిచ్చేపంలు తగ్గిస్తున్నారట.

## హిందీ చిత్రవార్తలు

సూపర్ ధర్మేంద్ర నాయికా నాయకులుగా ప్రఫుల్ల పిక్చర్సువారి ఏక్ దిన్‌మిలేగీసుంజిల్ చిత్రాన్ని నిర్మిస్తున్నారు కల్యాణ్‌జీ ఆనంద్‌జీ సంగీత దర్శకత్వం వహిస్తున్నారు ఇంకా శశికళ రాజశ్రీకాళ్ నిరంజన్‌శర్మ కుమారి పద్మ లలితాపవార్ మున్నగువారు నటిస్తున్న ఈ చిత్రానికి శ్రీ సతీశ్‌కుమార్ దర్శకులు

* * *

యంగ్ ఇండియా ఎంటర్‌టెయినర్సు నిర్మిస్తున్న హమ్ దివానే లో ముంతాజ్ దంద్రశేఖర్ భగవాన్ హెలెన్ ఆగా హుస్సార్ అన్వర్ రాజేంద్రకపూర్ మున్నగువారు నటిస్తున్నారు పాటలు ఆనంద్ బక్షి సంభాషణలు ఇషాన్‌రిజ్వీ, సంగీతం అన్నా సాహెబ్

* * *

లోగడ 'బీస్‌సాల్‌బాద్'ను నిర్మించిన గీతాంజలీ పిక్చర్సువారు ఇప్పుడు కొత్తగా తీసిన మరొక డిటెక్టివ్‌చిత్రం 'కోహ్ (మంచు) చిత్రాన్ని యూరప్ అమెరికాలలోకూడా విడుదల చేస్తారట. భారతదేశంలో త్వరలోనే ఇది విడుదల అవుతుంది.



పద్మినీ పిక్చర్సువారి 'కర్ణ' లో శివాజీ గణేశన్ ఎన్ టి రామారావు

## కనువిప్పు : కథానిక

( 5 వ పేజీ తరువాయి )

నుండి ఇటువంటి కాన్డులు పోతుంటే" వస్తా ఇంకా చాలమంది దిగ్గరకు వెళ్ళాలి వాటినీ పూర్తి చేయించి పంపుతు మర్చిపోయేయ వెళ్ళి పోయాడు హడావుడిగా గోపాలరావు

వామనరావుకు ఎంతోషం కట్టలు తెంచుకొంది దేవుడే గోపాలరావు రూపంలో సాక్షాత్కరించినట్లు భావించాడు!

* * *

కాన్డులన్నీ పూర్తిచేసి వేలుముద్రలువేయించాడు కానీ ఇంకా రెండు మాత్రం మిగిలాయి ఒకటి తను పూర్తి చేశాడు

ఏయ్! ఇట్టా భార్యను పిల్చాడు ఆమె వచ్చింది

ఆ కాటుక అద్దుకో నీ ఎడమ బొటన వ్రేలికి

ఎందుకండి"

నీ బొందకు! ముందు కాటుక అద్దుకొని ఇక్కడ వేలిముద్ర వెయ్

కన్డును ఆమె ముందు పెట్టాడు

నేను సంతకం చేస్తానండి "

నాన్నెస్సు ముందు చెప్పినవని నోర్మూసుకొని చెయ్ పాలీలు ఇరగ్గొట్టేకుంటేఇడిపోయి

అసలు సంగతి చెప్పకుండానేను వేయను"

ఆమె మొరాయించింది

అదేనే మరేమో మన కాన్ఫిడ్యూషన్ లేదు "

ఏం కాకరకాయో నాకు తెలీదు తెలుగులో తెలిసేట్లు చెప్పండి

ఎలా చచ్చేది నీతో? నాకేమో వెదవ తెలుగు రాదు నీకేమో ఇంగ్లీషు రాదు

ఇద్దరికీ కలిపి ఏదీరాదు ఆమె నవ్వింది

నోర్మయ్ మంచి మంచి అంటే మేడల మీదకు ఎక్కుతున్నావే ముందు వేలుముద్ర వేసి మాట్లాడు దబాయించాడు

ఆ ప్పులేం ఉడరవు అసలు సంగతి చెప్పకపోతే వేయను.

ఆమె గుడ్లు గుడ్రంగా తిప్పింది

ఏయ్! ముందు వేలుముద్ర వేస్తావా? లేదా? అరిచాడు

ఏమిటి బాబు! ఏవో కీచులాడుకుంటున్నారు తీరిద్దా అనోని అంటూ బ్రహ్మయ్య గారు వచ్చారు

"చూడండి బాబుగారు! నన్ను బలవంతం చేసి బెదరించి ఏవో కాగితాల మీద వేలుముద్రలు వేయమంటున్నారు ఏర్పాటుచేసింది

'అదికాదండి మన రాజ్యాంగానికి పెట్టబోయే సవరణను ప్రతిఘటిస్తూ ప్రజానికి ప్రజలంతా ఉత్తరాలు పంపుకున్నారు ఆ మేను గూడా ఎంచమంటే సమేమిరా అంటున్నదండి ఎదుట ఏర్పాటు చేశాను ఏ మనరాపు

అందుకని బలవంతం చేస్తాపుటయ్యా?

అన్నాడు మెల్లగా నవ్వుతూ బ్రహ్మయ్యగారు కొంపదీసి ఆ కార్డన్నీ అలాచేయించినవే కావుగదా! 'పెద్దగా నవ్వాడు

వామనరావు అబ్బే! కాదండి అన్నాడు

ఇంతకీ ఆ సవరణ ఏమిటండీ అంత బెంబేలు ఎడిపోతున్నారు అన్నాడు ఏమీ ఎరగనట్లు బ్రహ్మయ్యగారు

మీ రింకా పేపరు చూడలేదన్నమాట వామనరావుకు కోపం వచ్చింది బ్రహ్మయ్యగారు కాబట్టి సరిపోయింది!

ప్రజావసరాలనే మిషతో స్వంతపట్టా భూములనుగూడా ప్రభుత్వం కాజేయడానికి అధికారం దత్తత చేసే బిల్లు వివరించాడు

ప్రజావసరాలంటే?' అడిగాడు బ్రహ్మయ్యగారు

అక్కడే తికమకగా ఉంది ఆ మాటకు వివరణ లేదు కానీ అర్థం అర్థంలో పాపలా కనబడుతూనే ఉన్నదిలెండి సహకార సేద్యానికని ఎన్నడో తేలిపోయింది!!

బ్రహ్మయ్యగారు వెండి గిన్నెలాంటి గడ్డాన్ని నుమడుపుగా దువ్వుకొని సాలోచనగా చూచాడు ఆయన తలనెరిసిన పండితులు అర్థిక శాస్త్రకోవిదులు యూనివర్శిటీలో కొంతకాలం ప్రొఫెసర్‌గా ఉండి ఇప్పుడు పదవీ విరమణ చేసి చిత్రాంతి తీసుకుంటున్నారు వామనరావు కుటుంబ స్నేహితులు

సహకార సేద్యమంటే నీకెందుకుభయం అడిగాడు బ్రహ్మయ్యగారు క్షణం నిశ్శబ్దం తర్వాత.

మీరూ అలా అడుగుతారేమండీ!భూమ్మీద రైతుకు స్వంత హక్కు పొతున్నదా! ఉమ్మడి మీద పనులు సక్రమంగా జరుగుతాయా? ఎవరికి శ్రద్ధఉండదు పంటలు పండిపోతాయి దేశంలో కరువు కాటకాలు విలయ తాండవం చేస్తాయి ఏకుపు పెట్టాలు పేపర్లో పడినన ఒకరాజకీయ నాయకుని ఉపన్యాస భాగాన్ని

బ్రహ్మయ్య గారు మందహాసం చేశారు ఎందుకు బాబు అంత ఆవేశ పడ్తావు! బూచిని చూసి భూతం అని బెదిరిస్తావా? గోరింటలు కొండంతలు చేస్తున్నావు సహకార సేద్యమంటే ఏదో కొత్తదీనా మాట్లాడుతావేం? మన వాందూ సంఘంలోని సమిష్టి కుటుంబానికి మూల ఎద్దాంత మేమిటి? సహకార జీవనమే గదా! ఉమ్మడి భావమేగదా!"

వామనరావుకు లీలగా విజ్ఞమేనేమో నని పించింది. ఆ భావం వెంటనే మాయమైంది

అదివేరు, ఇదివేరు అద్దంగా కొట్టిపారేశాడు

వేరు ఎలా అవుతుంది? కుటుంబమంతా ఒక యూనిట్ అందులోని వారంతా కలసి కట్టుగా పనిచేసే సమష్టిగా అభివిస్తారు"

కానీ ఇష్టంలేని భాగస్థుడు తన వాటా పంచుకొని వేరుపడటానికి హక్కున్నది గదా"

అదే పొరబాటు అదిలో ఆహక్కులేదు అన్నంతా అందరిశ్రాస్తు విభజనకు చిత్రయాలకు తావులేదు కానీ క్రమంగా ఆ విధానంమారింది ఎందుకంటావ్? పాశ్చాత్యుల ప్రభావం వ్యక్తికి ప్రాముఖ్యం పెరగటం. అంటే స్

# యుద్ధనివారణ కృషిలో నేడు ప్రజల పాత్ర మరింత పెరిగింది

## ప్రపంచ బలాబల తారతమ్యంలోనూ, యుద్ధస్వభావంలోనూ వచ్చిన మార్పుల ఫలితం

"యుద్ధమంటే రాజకీయాలను ఇతర మార్గాల ద్వారా కొనసాగించడమే" అన్నాడు క్లాజ్‌విట్జ్. యుద్ధ శాస్త్రవేత్త ఐన ప్రష్యా సైన్యాధిపతి ప్రతిపాదించిన ఈ సూత్రం మార్క్సిస్టు దృష్టిలో యుద్ధానికీ రాజకీయాలకూ వున్న అంతరత గతితార్కిక సంబంధాన్ని వ్యక్తం చేస్తుంది. కానీ దీన్ని గురించి కొంతమంది తిన్నంగా వాదిస్తారు. వాళ్ళవాదం ఏమంటే సామ్రాజ్యవాదంయొక్క దురాక్రమణ స్వభావంలోనుండి ఉత్పన్నమయిన సామ్రాజ్యవాద రాజకీయ విధానంయొక్క కొనసాగింపే యుద్ధమైనపుడు, సామ్రాజ్యవాదం వున్నంతకాలం శాంతియుత సహజీవనం నిరాయుధీకరణ, ప్రమాదయుద్ధనివారణ వీటికొరకు చేసే ప్రయత్నాలన్నీ భ్రమలు మాత్రమే ఈ విధానాన్ని అనుసరించాలనేవాళ్ళు భ్రమలు వ్యాపింపజేస్తున్నారనీ యుద్ధంయొక్క వర్గస్వభావాన్నీ సామ్రాజ్యవాదంయొక్క దురాక్రమణ స్వభావాన్నీ నిర్లక్ష్యంచేసే ప్రాతిపదికమంది. ఈ విధానం ఉత్పన్నమౌతున్నదనీ వాళ్ళు వాదిస్తున్నారు

ఈ విధమైనవాదనే మార్క్సిస్టు లెనినిస్టులమీద ఆధునిక రివిజనిజం అనే అభియోగాన్ని "ప్రజల విప్లవ పోరాటానికి ద్రోహం చేసినా రనే అభియోగాన్నీ మోపుతున్నది

సామ్రాజ్యవాదం తన స్వభావాన్ని మార్చుకున్నదనీ యే మార్క్సిస్టూ సూచించలేదు సామ్రాజ్యవాదం దురాక్రమణ స్వభావాన్ని వదలలేదు ఐదే దాని రాజకీయ విధానాన్ని నిర్ణయిస్తున్నది అన్యాయయుద్ధం, దురాక్రమణయుద్ధం, పరభక్షణాయుద్ధం - ఇదె సామ్రాజ్యవాద రాజకీయ విధానపు కొనసాగింపు.

సామ్రాజ్యవాద విధానం ఒకటి కంటే యెక్కువసార్లే ప్రపంచాన్ని ప్రపంచ యుద్ధపు అంచులవరకు తీసుకపోయింది కానీ శాంతి రక్షింపబడింది 1954 ఏప్రిల్‌లో వియత్నాం సంక్షోభం 1956 అక్టూబరులకాలంలో సూయజ్ సంక్షోభం 1962 అక్టోబర్ నవంబర్ మాసాలలో కరిబియన్ సంక్షోభం, యివన్నీ మన స్మృతిలో యింకా తాజాగావున్నాయి. ప్రపంచ యుద్ధానంతర కాలంలో యివి అత్యంత క్లిష్ట సమయాలు. యీ అన్ని సందర్భాలలోనూ సామ్రాజ్యవాదులు ఒక మహాయుద్ధానికి సైనికంగానూ రాజకీయంగానూ సంపూర్ణంగా సంసిద్ధులై వుండినారు కానీ మహాయుద్ధం ప్రత్యక్షం కాలేదు

**అంతర్జాతీయ రంగంలో బలాబల తారతమ్యం శాంతికీ సోషలిజానికీ అనుకూలంగా మారడమే యిందులోని ముఖ్యాంశం** అనే మాట నిజమే కానీ దీనికి తోడు మరొక అతి ముఖ్యవిషయం వుంది. ప్రపంచ యుద్ధమనేది సాంకేతిక [illegible] కాకుండా రాజకీయ విధానపు పర్యవసానంగా రూపాలూ, వీటి ధృష్ట్యాకూడా ఆధునిక [illegible]లలో **గుణాత్మకంగా నూతన** [illegible]తున ఈనాడు ఉభయపక్షాలకూ పరస్పరం సంపూర్ణంగా నాశనంచేసుకోగల ఈఅణ్వాయుధాలూ, ఆయుధ వాహకాలూ వున్నాయి వియత్నాం సంక్షోభంలో అణ్వాయుధాలను ప్రయోగించాలనే డల్లస్ వత్తిడిని ఆంథోనీ ఈడెన్ యితర బ్రిటిష్ సామ్రాజ్యవాద ప్రముఖులూ వ్యతిరేకించడం యెందుకంటే సోవియట్‌రష్యాకుసైనికబలసంపదవున్నందువల్లనే యూయజ్ సందర్భంలో ముఖ్యమైన ఏ విషయాన్ని గమనించక పోవడం వల్లనే ఈడెన్ రాజకీయ రంగంనుండి నిష్క్రమించ వలసి వచ్చింది.

ఈ రెండు అంశాల తాకిడి వలన సామ్రాజ్యవాద శిబిరంలో స్వభావ పరివర్తన పెరుగుతూవుంది వాస్తవ వాదు లకూ పొగరుబోతు లకూ మధ్య జరుగుతున్న సంఘర్షణకు కూడా యిది వర్తిస్తుంది నేటి ప్రపంచ బలాబల తారతమ్యం వలన అణుయుద్ధం లాభిందదనే అభిప్రాయానికి వాస్తవ వాదులు మద్దతుగా వున్నారు అందువల్లనే "కొత్త సరిహద్దుల" కొరకు వాళ్ళ అన్వేషణ ఈ అన్వేషణ అప్పుడప్పుడు శాంతియుత సహజీవనంలోని కొన్ని అంశాలను అంగీకరింప వలసిన అవసరంపుట్టుందని గుర్తించే స్థితికి వాళ్ళను తెస్తున్నది ఇందులో వాళ్ళను పడిపించేది సామ్రాజ్య వాద ప్రయోజనాలే కానీ మానవ జాతి పట్ల శ్రద్ధకాదని మనం గుర్తించవలసివుందనే మాటకూడనిజమే కానీ ఒకటిమాత్రం స్పష్టం యే దేశంలో ఐనా రాజకీయ వాతావరణాన్ని సృష్టించేది వాస్తవ వాదు లా, లేక పొగరుబోతు లా, అనే ప్రశ్న ప్రపంచానికి ఉపకింప దగినదిమాత్రం కాదు భిన్నబలాల బాంధవ్యం గురించి తమకున్న పాక్షిక దోషభూయిష్ఠ భావంవల్లనూ యుద్ధ సంవిధానంలో అణుశక్తి తెచ్చిన మార్పులను గురించి ఆలోచించడానికే వాళ్ళు విరాకరిస్తున్నందువల్లనూ, ఏ దివాదు లు యీ సమస్యను క్లిష్టం చేస్తున్నారు ఈ మార్పులు పరిమాణానికి చెందినవేనా లేక యిందులో గుణానికి సంబంధించిన మార్పు యేమైనా వుందా?

### యుద్ధ స్వభావంలోని నూతన అంశాలు

మా అభిప్రాయంలో, యుద్ధ సంవిధానంలో వచ్చిన గుణాత్మకమైన మార్పుకే అణ్వాయుధం చిహ్నం. అంతేగాక రాజకీయ విధానపు ఎత్తుగడలూ రూపాలూకూడా ఒక కొత్తగుణాన్ని సంతరించు కున్నాయి.

మొదటి విషయం. భూమండలంలో అనేక భాగాలను నిర్మూలనాశనం చేయగల అగణిత విధ్వంసన శక్తిగల మారణాయుధాలను గతంలో యేనాటా శాంతికాలంలో రెండు రాజ్యాలు యింతగా సమకూర్చుకోలేదు యీ ఆయుధాలను మోసుకపోయే వాహకాలు యెటు తంటి వంటే భూమండలంమీద దాదాపు యెక్కడున్న లక్ష్యాన్నైనాసరే కొట్టవచ్చు. కాబట్టి యీ నాటికే మానవజాతినిభూమండలం నుండి తుడిచి వేయడం సాంకేతికంగా సాధ్యమే

రెండవది అణ్వాయుధాలూ ఆయుధ వాహకాలూ "యుద్ధ సంవిధానంలో పరికొత్తవి మాత్రమే కాదు. అంతకుమించిన గుణం వాటిలో వుంది అత్యాధునికమైన శాస్త్ర విజ్ఞానంనుండా సాంకేతిక విజ్ఞానంమీదా ఆధారపడి మాత్రమే అణ్వాయుధాల ఉత్పత్తి వాటి వినియోగమూ జరగగలదు అనగా, పరిశోధన కొత్తరకాల ప్రవీణుల శిక్షణ విశిష్టమైన ఉత్పత్తివిధానం వీటి పరస్పర సహకారం అభివృద్ధిచెందిన స్థాయిలో జరగవలసివుంది అపరిమితమైన పెట్టుబడి పెట్టవలసి వుంటుందని చెప్పనక్కరలేదు పీ. యితర ఆయుధాలకి యింత ని స్పృహమైన అంగబలమూ వస్తుసంపదా జనమైందీ

అమెరికాలోని ట్రాట్స్కీ వాదసంస్థ అచ్చు వేసిన ఒక ప్రకటనను కొంతకాలం కిందట యీ రచయిత చదివినాడు ప్రపంచం సర్వనాశనమయ్యే అవకాశం వుండడం ప్రకటనే కాన్నా నిరుత్సాహ పరిచి వాళ్ళ పోరాట సంకల్పాన్ని బలహీన పరచుతుందని ఆ ప్రకటన ఫిర్యాదుచేసింది, ఔను యిది నిజమే మార్గాంతరంయేదీలేకపోతేయుద్ధాలుబలంగాసామ్రాజ్యవాదాన్ని ఓడి వడానికి అవకాశం వుందనే విషయంమీద నమ్మకం లేకపోతే సాయుధ సంఘర్షణను నివారి చడానికి సామ్రాజ్యవాదులు ప్రపంచాన్ని యుద్ధపుఅంచులకు తీసుకపోయే విధానాన్ని అనుసరించకుండానూ ప్రపంచాన్ని అణుయుద్ధపు హోమగుండంలో ముంచకుండానూ అరికట్టడానికి ప్రయత్నం యేమీ చెయ్యకపోతే, యిదినిజమే.

మనం వాస్తవంవైపు తిరిగి అందులో పరస్పర వ్యతిరేకాంశాలు వుంటాయనీ తాత్కాలిక ప్రతిష్టంభనలకూ పాక్షిక అపజయాలకూ కూడా అవకాశాలు వుంటాయనీ గుర్తిస్తే మనమొక విషయాన్ని చూడగలం. అదేమిటంటే ప్రపంచ యుద్ధపు స్వభావాన్ని ఫలితాలనూ ప్రజలు బాగా గుర్తించి నందువల్ల అగ్రరాజ్యాలే యుద్ధప్రారంభానికి వ్యతిరేకంగానూ ప్రపంచ యుద్ధజ్వాలలు రగిలింపడానికి సమర్థులే సర్వవిధ కాలకూ సమస్త చర్యలకూ వ్యతిరేకంగానూ స్వతంత్ర రాజకీయ ప్రజాబలాన్ని ప్రేరేపిస్తున్నది - యింకాఖీకంగా ప్రేరేపిస్తూనే వుంటుంది కూడా అణుయుద్ధ భీభత్సాలను దాచిపెట్టి నందువల్లగాక వాటిని ప్రజలకు తెలియపరచి అదే సమయంలో ఒక క్రియాత్మక మార్గాంతరాన్ని వాళ్ళకు చూపించినందువల్లనే యుద్ధ వ్యతిరేకోద్యమ వెల్లువ సాధింపబడింది.

అణ్వాయుధ ఉత్పత్తిలో యిమిడివున్న పారిశ్రామిక, శాస్త్రీయ, విద్యావిషయకాది సమస్యలతోసహా అణ్వాయుధ స్వభావమే రష్యాలోనూ యితర సోషలిస్టు దేశాలలోనూ ప్రజలపాత్రను యెక్కువ చేసింది ఆ ప్రజలు తమ ప్రభుత్వాల ద్వారా దౌత్యపర్యటనలూ యితర చర్యలనూ తీసుకోగల స్థితిలోవున్నారు తద్వారా ప్రపంచ ఘటనా క్రమాన్ని ప్రభావితం చేసి గరిష్ట ఫలితాలను పొందగలుగు తున్నారు ఈ విధంగా ప్రపంచయుద్ధ సన్నద్ధ విధానం అనుసరించే సామ్రాజ్యవాదం అన్ని దిశల నుండీ ఒత్తిడికి గురిచేయ బడుతున్నది

శాంతియుత సహజీవన విధానం ప్రజాపోరాటాలకు అనుకూల పరిస్థితులను సృష్టిస్తుంది బక్కలను పెంపొందిస్తుంది సోషలిస్టు దేశాలలోని ప్రజు ఆర్థిక రాజకీయ సైనిక శక్తిని నిర్ణాయకమైన శాంతిశక్తిగా మారుస్తుంది - మీ శాంతిశక్తి యితర శాంతి శక్తులతో కలిసి క్రమక్రమంగా యుద్ధమూ శాంతియూ అనే సమస్యను యుద్ధం ద్వారా పరిష్కరించుకునే పద్ధతిని తుడ ముట్టిస్తుంది

ఈ వాస్తవం దృష్ట్యా రష్యాకు అణ్వాయుధ గుత్తాధిపత్యం వుందని అనడం కేవలం అర్థరహితం రష్యానూ సామ్రాజ్యవాద దేశాలనూ ఒకేగాట కట్టడం వల్లనేగదు యిది అర్థరహితం కావడం అణ్వాయుధాలను రష్యా ఉత్పత్తిచేస్తూ వుండడం రష్యా నాయకుల మానవికమైన కోరికలవల్లగాదు సోషలిస్టు దేశాలు అన్నింటిలోకీ ఆర్థికంగా అత్యంత అభివృద్ధి చెందిన దేశంగా రష్యా వుండడం అనే బాహ్య కారణంవల్లనే రష్యాదేశపు సైనిక శక్తి అదేశపు శాంతి పరిరక్షకపాత్రను ఎక్కువ చేసి ప్రపంచ విప్లవక్రమం మరింత అభివృద్ధి కావడానికి తోడ్పడుతుంది

అణ్వాయుధాలు యెక్కువగా ఉత్పత్తి చేసుకున్నందువలన శాంతికిగానీ సోషలిస్టు నిర్మాణానికిగానీ లాభిచేదిమీలేదు ఇతర సోషలిస్టు దేశాల రక్షణవల్ల రష్యా అవసరిస్తున్న విధానానికి సామ్రాజ్యవాద శిబిరంలోని దేశాలమధ్య వుండే సంబంధాలకూ భేదం వుందనే విషయం యదార్థం కాదా?

### ప్రజల గురుతర పాత్ర

నూతన యుద్ధ సాంకేతిక విజ్ఞానమూ, యుద్ధ ఫలితాలూ మరింత సమర్థమైన నూతన ప్రపోరాట రూపాల అవశ్యకతను కలిగిస్తున్నాయి సోషలిస్టు దేశాలలోని ప్రజలు ప్రపంచ రాజకీయాలలో గురుతర పాత్రను వహించవలసిన అవశ్యకతను కూడా కలిగిస్తున్నాయి అంతేగాక గతయుద్ధాలూ యుద్ధాలలో ఒక నిర్దిష్టమైన రకమూ గీటురాళ్లుగా వుండజాలవు

ఉదాహరణకు, లక్షలాది సైనికులను బాహ్య ఒత్తిడులనుండి కాపాడు కోవడం కంటే, అణ్వాయుధాల వాడకంతో సంబంధం వున్న కొద్దిమందిని ప్రజల ఒత్తిడినుండి కాపాడుకోవడం సామ్రాజ్యవాదులకు సులభతరం. సామ్రాజ్యవాద దేశాల్లోని ప్రజలు అణుయుద్ధానికి వ్యతిరేకంగా యుద్ధంప్రారంభమైన తర్వాత లాక్షణికమైన పోరాటం సడవడం అర్థంలేని పని పోరాటం యుద్ధప్రారంభానికిముందు జరిగితేనే ప్రయోజనం వుంటుంది అణుయుద్ధం ప్రారంభమైతే మొదటి బాంబు ప్రేలిన తర్వాత ఏవిధమైన పోరాటం నడవడానికి కించిత్తు వ్యవధికూడా వుండదని ఒప్పుకునే ధైర్యం ప్రజాక్షేమం కోరే వాళ్ళ కెవరికైనా వుండక తప్పదు

అణుయుద్ధానికి వ్యతిరేకంగా జరిగే పోరాటంలో ప్రజలు నిర్ణాయకపాత్ర వహించవలసింది ఇప్పుడు ఇది ఒప్పుకుంటే, ఈ మధ్య వార్సాలో జరిగిన ప్రపంచ శాంతిసంఘ సమావేశంలో శాంతి ఉద్యమ ఐక్యతమీద చేయబడిన విషపూరిత విమర్శలు - ప్రతిపక్ష సామ్రాజ్యవాద వర్గాలు వీటిని తక్షణమే వినియోగించు కున్నాయి కూడా - ఏప్రయోజనాన్ని సాధిస్తాయిని ప్రశ్నించడం న్యాయమే

అంతేకాదు నిర్ణాయక సమయంలో ప్రజలు ముందుకు వస్తారనే నమ్మకంతో వైరుధ్యాలను కృత్రిమంగా తీవ్రతరం చేయడం ద్వారానూ, వర్గ వైరుధ్యాలను కృత్రిమంగా ఎగదోయడం ద్వారానూ శాంతిని సాధించవచ్చునని ఊహించడం అత్మవంచనకూ ప్రజలను తప్పుదారిపట్టించడానికీ సమానం ప్రజలు ఈనాడే కార్యారంభులు కాకపోతే యుద్ధవ్యతిరేక పోరాటానికి ప్రజలను ప్రోత్సహించడానికి కమ్యూనిస్టులకూ శాంతియోధులకూ సమయం మించిపోవచ్చు శాంతియుత సహజీవన విధానం లేకపోతే సోవియట్‌రష్యాకూ ఇతర సోషలిస్టు దేశాలకూ యివ్వబడున్నబలం లేకపోతే సోవియట్ రష్యాను అణ్వాయుధసంపద లేకపోతే - శాంతిని పరిరక్షిస్తూ ప్రజలయుద్ధ వ్యతిరేక వర్గలకు అవకాశాలు కల్గించేలంతలో యివన్నీ అప్పటికే అణుయుద్ధ విషపు ప్రపంచాన్ని ముంచివేయవచ్చు

ప్రపంచ బలాబల తారతమ్యం సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగానూ స్పష్టంగా ప్రతికూలమౌతూ వుంటి ప్రపంచ అణుయుద్ధాన్ని హేతుబద్ధమైన రాజకీయ సాధనంగా సామ్రాజ్యవాదులలో ఒక వర్గం తలవడం లేదు అమెరికా విధానంమీద బలమైన పలుకుబడిగల కొన్ని అమెరికా సామ్రాజ్యవాద వరాల దోరణి యిదుకు నిదర్శనం అమెరికా విధానంలో ఊగిసలాట అంతర్వైరుధ్యాలూ పుస్పష్టంగా అతి దులైన 'అల్పార్థుల ఒత్తిడికి అది అనేక దపాలు లొంగిపోయి నప్పటికీ, యిదివిజం ఏ విధానమైనా సమంగా సూటిగా అభివృద్ధి కాదు ఈవిధమైన ఊగిసలాటలు అసలు అమెరికాఎదానాన్ని పూర్వపక్షం చేయలేవు సామ్రాజ్యవాద శిబిరంలో రాజకీయ ఎధానపరిణామ క్రమం యెంత జటిలంగా వుండేదీ మాత్రమే అవి రుజువు పరుస్తాయి కానీ సామ్రాజ్యవాద వైరుధ్యాలలోని యీ జటిలత్వమే సామ్రాజ్యవాదు విధానాన్ని మార్చడానికీ అతివాద ప్రతీ శక్తులకు వ్యతిరేకంగా పోరాటాన్ని ఉద్ధృతం చేయడానికీ శాంతిశక్తులకు కొత్త అవకాశాలను అందిస్తుంది

### ప్రళయానికి పలుకారణాలు

ప్రపంచ బలా బలాల నూతన తారతమ్యంగానీ, జరగడానికి అవకాశమున్న సంపూర్ణనాశనయొక్క నూతన స్వభావంగానీ వాటం రకులచే అణుయుద్ధాన్ని నివారి చగల హామీలు కావు సామ్రాజ్యవాదులు వాళ్లలోని 'వాస్తవ వాదులు' కూడా తమ బలాన్ని అతిగా అంచనా వేసుకోగలవాళ్లే కొత్తఅణ్వాయుధం యొక్క వినాశకరశక్తి పెరిగేకొద్దీ యీఆయుధాన్ని మోసుకపోయే వేగం పెరిగేకొద్దీ అణువాదిని తామే ప్రారంభించాలనే దావల్యం పెరుగుతుంది సోవియట్‌రష్యా తక్షణ ప్రతీకారం సర్వనాశనం చెయగల తక్షణప్రతీకారం చేయగల అవకాశం వుండడమే సామ్రాజ్యవాద పొగరుబోతులను అరికడుతూవుంది అయితే, యేదో ఒక సమయంలో వాళ్ల 'దావల్యం' వివేకపు శబ్దులనుదాటిపోయే అవకాశం యెప్పుడూ వుంది-ముఖ్యంగా యీ బలాబలాల తారతమ్యం తమకు ప్రతికూలంగా మారుతూ వుందని ఈ పొగరుబోతులు గమనించి ఇప్పుడు కాకపోతే మరెప్పుడూ కాదు అని వాళ్లు నిర్ణయించుకున్నప్పుడు

ఇతర అంశాలుకూడా పని చేయవచ్చు అణుయుద్ధమంటేనే అభివృద్ధి చెందిన పాంశేతిక విద్యమీదా విస్తృత సంఖ్యాక ప్రజల కృషిని సమగ్రంగా సమీకరించడ మీద నిర్మింపబడినమిలిటరీయంత్రాంగానిర్దిష్ట రూపాలు ముందే వుంటాయి పొరపాట్లూ యాదృచ్ఛిక ఘటనలూ జరగకుండా యివి జాగ్రత్తపడాలి గరిష్ట దూరం పోయే ఖండాంతర మిసైల్ వస్తున్నదని రాడార్ తెరమీద ప్రమాదసూచన కనిపించినప్పటినుండి ఆ మిసైల్‌నని అణ్వాయుధం ప్రేలే సమయానికి 15 నిమిషాలు మాత్రమే వ్యవధి వుంటుంది కాబట్టి కన్నూ మిన్నూ కనపడని కొందరు యుద్ధం కందుతి గాళ్లు క్షణిక ఆవేశాల ఒత్తిడిలో రాజకీయ శాఖతో సంప్రతించకుండా యుద్ధం ప్రారంభించడానికి ప్రళయాంతకమైన అంతిమనిర్ణయంచేసే ప్రమాదం వుంది.

రష్యా మిసైల్స్ "ప్రయాణమైనా" యని కొన్ని సంవత్సరాల క్రితం అమెరికా ఆకాశ రక్షణ దళానికి పొరపాటు సూచన అందినట్లు పత్రికలు ప్రకటించినాయి ఏ దర్యతీసుకోవలనండీ నిర్ణయించడానికి ఒక్కనిముషం వ్యవధి మాత్రమే వుండింది కోట్ల ప్రాణాలు ఆనిముషం మీద ఆధారపడినాయి అదృష్టవశాత్తు రాడార్ యంత్రంలో యేదో పొరపాటు వుందని కనుక్కున్నారు

ఆనాడు ఐక్యరాజ్య సమితికి హాజరు అవుతూ ప్రధాని కాశ్చెవ్ న్యూయార్క్‌లోనే వున్నారు!

యాదృచ్ఛిక ఘటన' ద్వారా యుద్ధం ప్రారంభమయ్యే అవకాశాన్ని కాదనలేము కూడా గత సంవత్సరాలలో, ఒకసారికంటే యెక్కువగానే అణ్వాయుధాలను మోసుకపోయే అమెరికా బాంబర్ విమానాలు కూలిపోయినాయి అందులో కొన్ని అమెరికా భూభాగంమీదనే కూలిపోయినాయి

సేఫీ విధానాలు ఒకటి తప్ప అన్నీ చెడిపోయినందువల్ల యాదృచ్ఛికంగా అణుబాంబు వేసిన ఘటన కనీసం ఒకటి రికార్డులో వుంది

సోవియట్ రష్యా రక్షణశక్తిసే యితర సోషలిస్టుదేశాల రక్షణ శక్తిసే యింకా పెంచినంత మాత్రాన ప్రపంచయుద్ధ నివారణావకాశాలు పలప్రదంకావు వైమనస్య తీవ్రతను తగ్గించి, యాదృచ్ఛిక ఘటన ద్వారా యుద్ధం వచ్చే ప్రమాదాన్ని తగించి పొగరుబోతుల స్వైరవర్తనను అరికట్టే అన్ని చర్యలనూ అన్ని పోరాటరూపాలనూ ఎమీకరించే విధానమే అంతకంటె యెంతో వాస్తవికమూ విప్లవాత్మకమూ సంపూర్ణ సార్వత్రిక నిరాయుధీకరణ సమస్యకే యిందులో ప్రధాన స్థానం వుంటుంది ఈకారణం వల్లనే రష్యాదేశమూ యితర సోషలిస్టు దేశాలూ యీ రెండు విధానాలనూ ఏకకాలంలోనే అనుసరిస్తున్నాయి ఈ రెండు విధానాలూ ఒకే విధానంయొక్క రూపాలే - అదే యుద్ధనివారణ విధానం

### యుద్ధోన్మాదుల కొత్తఎత్తులు

కానీ, మేము ముందే చెప్పినట్లు సామ్రాజ్యవాద స్వభావం మారలేదు. సామ్రాజ్యవాదులు యుద్ధసన్నాహాలు మానుకోలేదు అయుధాల పరుగు పందెం విసర్జించలేదు టాక్టికల్ అణ్వాయుధాలను అభివృద్ధి చేయడానికి వాళ్లు యెంతో కృషి చేస్తున్నారు

పరిమిత యుద్ధాలను గురించీ అణ్వాయుధాలను సాంప్రదాయక అయుధాలనూ రెంటినీ ఉపయోగించగల యుద్ధాలనుగురించీ, ప్రతీపరాలు ఎద్దాంతాలు సృష్టిస్తున్నారు ప్రాణిని మాత్రమే తుదముట్టించి తక్కినదంతా యథాతథంగా వుంచగలదని చెప్పబడే న్యూట్రాన్ బాంబునుగురించి ఊహాగానాలు సాగుతున్నాయి క్రీమి యుద్ధాన్ని సిఫారస్‌చేసే వాళ్లకూడా యింకా కొన్నిచోట్ల వున్నారు

మరొక విషయాన్ని కూడా చెప్పకపోతే యీ సమస్యను అతిసులభీకరించినట్లౌతుంది అదేమంటే అణ్వాయుధాలు వున్నంత మాత్రాన పెద్ద సాంప్రదాయక సైన్యాల అవసరం తీరిపోదు సాంప్రదాయక సైన్యాలు లేకుంటే సామ్రాజ్యవాదులకు పనిజరగదు రెండవ ప్రపంచయుద్ధం తర్వాత కొరియాలో వియత్నాంలో అల్జీరియాలో జరిగిన యుద్ధాల వంటివి ప్రపంచంలో అనేకచోట్ల తమ ఆధిపత్యాన్ని నిలుపుకోడానికి సామ్రాజ్యవాదులు చేసే యుద్ధాలకు అవి అవసరం అంతేగాక తమ దేశాలలో యుద్ధతత్వాన్ని ప్రతిష్ఠించడానికి గుత్తపెట్టుబడిదార్లకు లాభాలు తెచ్చిపెట్టే సాధనంగానూ సామ్రాజ్యవాదులకు పెద్దపెద్ద సైన్యాలు అవసరం

ప్రజాస్వామిక శక్తులనుండీ, అభ్యుదయ శక్తులనుండీ ఒత్తిడి యెక్కువౌతున్నందువలన, ప్రత్యేక సౌకర్యాలు గల వృత్తి సైన్యాలను, లేదా ప్రత్యేక నైపుణ్యంగల దళాలను నిర్మించడానికి సామ్రాజ్యవాదులు కృషి చేస్తున్నారు. ఇవి ప్రజల ఒత్తిడికి దూరంగా వుండగలవని సామ్రాజ్యవాదులు నమ్మకం అనేక లాటిన్ అమెరికా రాజ్యాలలో యిటువంటి సైన్యాలు యిప్పటికే వున్నాయి

కొత్త పరిస్థితులలోకూడా యుద్ధాన్ని ఒక రాజకీయ సాధనంగా కొనసాగనివ్వాలనే కోరిక వల్లనే యుద్ధశాస్త్రంలోనూ, యుద్ధ విధానంలోనూ యీ చర్యలన్నీ జరుగుతున్నాయి ఇది నిస్సందేహంగా శాంతికి తీవ్ర ప్రమాదకరం. ఎందుకంటే, సామ్రాజ్యవాదులు యీ విధంగా సోషలిస్టు రాజ్యాలను అర్థికంగానూ రాజకీయంగానూ బ్లాక్ మెయిల్ చేయవచ్చునని బెదిరింపుల ద్వారా నూ, ప్రత్యక్ష యుద్ధ చర్యల ద్వారా నూ జాతీయ విముక్తి ఉద్యమాలనూ కార్మికోద్యమాలనూ నిరోధించవచ్చునని ఆశిస్తున్నారు. దీని ద్వారా పెట్టుబడిదారీ దేశాల్లోని కార్మికవర్గ ఉద్యమాలను ఇబ్బందిలోపెట్టి జాతీయతా యుద్ధ తత్వమూ, విస్తరించడానికి అనుకూల వాతావరణం సృష్టించవచ్చుననికూడా వాళ్ళు భావిస్తున్నారు

### ప్రజల ప్రోత్సాహం

సామ్రాజ్యవాద విధానంలోని ఈ అంశం వట్ల ప్రజ లేవిధంగా నడుచుకోవాలి? నిస్సందేహంగా సామ్రాజ్యవాద శక్తులమీద తమ ఒత్తిడి అధికతరం చేయడం ద్వారానూ సకల విధ మార్గాలలోనూ, దౌత్యమార్గాలలోకూడా, పోరాటాన్ని కొనసాగించడం ద్వారానూ ఈ విషయంలో చేయగలదానికి అణుపరీక్షలపాక్షిక నిషేదం గురించి జరిగిన మాస్కో ఒప్పందం ఒక ఉదాహరణ. భిన్నమార్గం అవలంబిస్తే

(మిగతా 4వ పేజీలో)

## నీదీక్ష - నీరక్ష!

కార్మికా కన్ను తెరువరా!
నీ దీక్షకు వెన్ను చరవరా!
నీ లోకం నిండాశోకం
చిల్లులుపడి వర్షిస్తోంది!
బ్రతకచాలని వేతనాలకు
ఎండి పిల్చే చాకిరీలు
మండిపోయే హెచ్చు ధరలతో
బ్రతకటానికి బాట ఎది?
రోదనలో కెక్కినదొరలకు
నీరోదన వినబడుతుందా?
సుఖాల శుక్లాలువేసిన కండ్లకు
నీ దారిద్ర్యం కనపడుతుందా?
పదవుల పాలను త్రాగేవారికి
ఎండిన పెదవుల ఏడుపు తెలుసా?
స్వార్థనిషాలలో మునిగినవారికి
ఆకలి కిరుపుమంటలు తెలుసా?
వెన్నులు విరిగే పన్నులు కట్టు!
కండలుకరిగే కష్టంచెయ్యి!
పుస్తెల నమ్మి శిస్తులు కట్టు!
పస్తులతోనే కుస్తీ పట్టు!
ధరలను దించరు!
జీతం పెంచరు!
జీవచ్ఛవంలా జీవిస్తావా!
చచ్చిశవంలా పయనిస్తావా?
నీ సహనానికి సవాలురా యిది
నీ జాతికి సమాధి సమరం
నీ శక్తికి నిప్పంటించు
పరపాలన కమవిప్పించు
తిండి బట్టా, నీడా కోరు
యిచ్చేదాకా నిలబడిపోరు
ప్రాణాలను బలిపెట్టయినా
నీ జాతిని సుఖపెట్టు!—

— శ్రీ సి. హెచ్. డి. నాగేశ్వరరావు

## శ్రీ రాజీవ్ సక్సేనా

ఎగుమతి దిగుమతి వ్యాపారాన్ని అభివృద్ధి చెయడం గురించి చర్చలు జరిపాయి డబ్బు చెల్లింపులు రూపాయలలోనే జరగాలి గాబట్టి జెక్ భారతదేశానికి తన ఎగుమతులను ఎక్కువ చేయాలంటే అక్కడ నుండి తన దిగుమతులనుకూడా ఎక్కువచేసుకోవాలి ఇందుకు భారతదేశంనుండి కొనే సాంప్రదాయికమైన వస్తువులే కాకుండా కొత్త రకాల వస్తువులను దిగుమతి చేసుకోడానికి ప్రయత్నించాలి

ఈ ప్రయత్నం జరిగింది భారతదేశంనుండి అనేక కొత్తవస్తువులు జెక్ మార్కెట్‌లోకి వచ్చాయి.

1963 ఫిబ్రవరినెలలో జెక్ దిగుమతి సంస్థల ప్రతినిధులతో క్రూడిన ఒక బృందం భారతదేశానికి వచ్చి ఆహార పదార్థాలు రసాయనిక వస్తువులు బట్టలు, తోలు సామాన్లు లోహపు వస్తువులు మొదలైన వాటిని దిగుమతి చేసుకోడానికిగల అవకాశాలను పరిశీలించింది.

కాబట్టి యిటీవల ఒడంబడికి ప్రకారం ఈ రెండు దేశాల మధ్య వ్యాపారాన్ని మూడురెట్లు ఎక్కువచేయడానికి ప్రాదిపదిక వేయబడింది. ప్రస్తుతం భారతదేశంనుండివస్తువులనుదిగుమతి చేసుకునే దేశాలలో జెక్‌కు 14వ స్థానముంది కాని అది ఫ్రాంసు ఇటలీ నెదర్లండ్స్ పాకిస్తాన్ సింగపూరు సైగిరియా దేశాలకంటే యీ విషయంలో అగ్రస్థానంలోనేవుంది.

అయితే భారతీయ ఎగుమతులు జెక్ దిగుమతులలో నూటికి ఒకేవంతుకు తక్కువగా వున్నాయి 1963 నుండి జెక్ దిగుమతులు ఎది కాలానికి పైగా పెరిగాయికాబట్టి భారతదేశపు ఎగుమతులు కూడా యింకా ఎక్కువ కావచ్చును

ప్రస్తుతం భారతదేశం జెక్ నుండి ప్రధానంగా యంత్రాలు పారిశ్రామిక ప్లాంట్లు తదితర ఇంజినీరింగు వస్తువులను కొంటున్నది. జెక్ భారతదేశానికి ఎగుమతిచేసే వస్తువులో యీ ఇంజినీరింగు వస్తువులు దాదాపు 90 శాతముంటాయి

నాలుగు ముఖ్యమైన ప్రాజెక్టుల నిర్మాణానికి (అంటే రాంచీలో హెవీ ఫోర్జి కర్మాగారం భారీ యంత్ర ఎరికరాల కర్మాగారమూ హైదరాబాద్ వద్ద భారీ విద్యుత్ యంత్ర కర్మాగారం మద్రాసువద్ద హై ప్రెషర్ బాయిలర్ కర్మాగారం) జెక్ ప్రభుత్వం 1959 లో 23½ కోట్ల రూపాయలు అప్పు యివ్వడానికి ఒడంబడిక చేసుకున్నది. ఈ అప్పులో యింకా చాల భాగం వినియోగం కాలేదు కాబట్టి 1963 మే 30 న, జూలై 10 న యీ ప్రాజెక్టులకు యంత్రాల సరఫరాకై సుమారు 12½ కోట్ల రూపాయల అప్పుతో ఒడంబడికలు జరిగాయి.

(మిగతా 4వ పేజీలో

## పెండరు నోటీసు

చిట్టూర్పు పంచాయతీ ఏరియాలోని రోడ్లు మెటల్ చేయటకుగాను ది 7-3-64 న పంచాయతీ ప్రెసిడెంటుగారిచే పెండర్లు పాయంకాలం 4 గంటలవరకు తీసుకొనబడును అదేరోజు 4½ గంటలకు పెండరుదార్ల సమక్షములో పెండర్లు తెరవబడును ప్రతి పెండరుదారు రూ 100/- కి రూ 5/- వంతున ధరావత్తు సొమ్ము చెల్లించి రశీదు గల పెండరుతో దాఖలు చేయవలయును ఇతర వివరములు అఫీసు పనిచేయు వేళలో తెలుసుకొనవచ్చును.

పనుల మొత్తం ఎస్టిమేటు రూ. 20,000—
ధరావత్తు సొమ్ము మొత్తం 1,000/-

పి రత్నగిరిరావు.
ప్రెసిడెంటు, చిట్టూర్పు గ్రామ పంచాయతీ,
దివికాలూకా, (కృష్ణాజిల్లా).

## కన్నీటికలలు



—చిత్రకారుడు శ్రీ పెల్లటూరి పూర్ణానందశర్మ


## నిజాలాంధ్ర

ఒక సమీక్ష

## జెక్, భారత దేశాల ఆర్థిక సంబంధాలు

1963 వ సంవత్సరంలో జెక్ - భారత దేశాల మధ్య ఆర్థిక సంబంధాలలో ఒక కొత్త దశ ప్రారంభమైంది 1956తో పోల్చితే 1963లో ఈ రెండు దేశాల మధ్య వ్యాపారం మూడు రెట్లు పెరిగింది. కొత్తగా 1963

# కేరళలో కమ్యూనిస్టు మంత్రివర్గాన్ని పడగొట్టిన పిదప, శాంతియుతపరివర్తనకు అర్థంఉన్నదా?

ప్రశ్న 1959 మధ్య కాలంలో కమ్యూనిస్టుల నాయకత్వాన ఉన్న కేరళమంత్రివర్గాన్ని పడగొట్టిన అనుభవాన్ని చూసిన తర్వాత శాంతియుత పరివర్తన సాధ్యం అనే విషయాన్ని గురించి మాట్లాడటంలో అర్థం ఏముంది? (యం ఎ అన్సారీ-అల్లాహాబాద్)

జవాబు 1959 మధ్యకాలంలో కేరళలో 'విముక్తి ఉద్యమం' మంత్రివర్గాన్ని పడగొట్టే ఉద్యమం అనే పేరిట సాగించిన ఆందోళనను కాంగ్రెస్ నాయకత్వం ప్రధాన వైరుధ్యాలతోసహా బలపరచడం, స్వాతంత్ర్యం అనంతరం భారతదేశ చరిత్రలో మిక్కిలి విగ్రహమైన సంఘటన కాంగ్రెసూ దాని అగ్రేసర నాయకులూ ప్రజాతంత్ర వాదులనీ పార్లమెంటరీ ప్రజాతంత్ర పవిత్రత లనీ నమ్మకమున్న వారనీ అనాంసు కు కట్టుబడి యుండే వారనీ చెప్పుకునే పెద్ద పెద్ద కబుర్లన్నిటినీ అది పూర్తిగా బట్టబయలు చేసింది

భారతదేశంలో పాలక వర్గం ఇతర చోట్ల ఉన్న దోపిడిదార్లకంటె ఏ విధంగా సూక్ష్మమైనదీ కాదనీ అది మరొకసారి రుజువుచేసింది తన గుత్తాధిపత్యానికి ప్రమాదం సంభవించినపుడు ఎంతటి నీచమైనదీ మోసానికైనా ఎంతటి కపటమైన ఎత్తుగడకైనా వారు పాల్పడతారు

పార్లమెంటరీ ప్రజాతంత్ర సూత్రాలను, చట్టాన్ని కేరళ కాంగ్రెసూ, కాంగ్రెస్ అధిష్ఠాన వర్గమూ ఉల్లంఘించడమేగాక అత్యంత రోషపూరితమైన మత శక్తులపైన నాయర్ సర్వీస్ సొసైటీ, కాథలిక్ బిషప్పులు, ముస్లిమ్‌లీగ్‌లపైన - గృహదహనం, దోపిడీ స్పష్టమైన హింసాకాండలను పూనుకోవడానికి ఆధారపడ్డాయి

ఇది ఒకభాగం భారత ప్రజలు మరచిపోని ఆ దుర్దినాలో గడించిన అనుభవంలో ఇది ఒక అంశం మాత్రమే అయితే మరొకభాగం, మరో అంశం కూడా ఉంది దానిని ప్రశ్నవేసిన పాఠకుడు మరచిపోయాడు

కేరళలోను దేశంలో తదితర రాష్ట్రాలలోనూ ప్రజాతంత్ర శక్తుల బలంవల్ల కేరళలో కమ్యూనిస్టు మంత్రివర్గం 28 నెలలపాటు పని చేయు గలిగింది కేరళ మంత్రివర్గం పట్ల సంపీడనం ప్రదర్శించే మహాసైన్యం ఒకటి భారత దేశమంతటా ఎదుగుచుంది కమ్యూనిజంతో సంబంధంలేని ప్రజలు కూడాసమీక్షకులై కేరళ మంత్రివర్గాన్ని బలపరిచారు

విముక్తిపోరాటపు గడ్డరోజుల్లోకూడా కార్మికులు రైతులు మధ్యతరగతివారు ఉదార ప్రజాతంత్రవాదులు అనేకమంది కాంగ్రెస్ వాదులు వైతంసభలు ప్రదర్శనలు తదితర పద్ధతులద్వారా అసమ్మతిని తెలియచేశారు ఇలాంటి ఆందోళనలు స్వాతంత్ర్య సంగ్రామ దినాల తర్వాత మరెన్నడూ చూడలేదు వార్తా పత్రికలు, మాసపత్రికలు అందులో కొన్ని కమ్యూనిస్టు వ్యతిరేక పత్రికలు కూడా - కాంగ్రెసునుతీవ్రంగా విమర్శిస్తూ సంపాదకీయాలు వ్రాశాయి కార్టూన్లు ప్రకటించాయి

కమ్యూనిజం అంటే ప్రేమతో ఈ శక్తులన్నీ సమీకృతం కాలేదు కాని ప్రజాతంత్రంలో, పార్లమెంటరీ ప్రజాతంత్ర సూత్రాలలో నమ్మకం ఉన్నందున సమీకృతమయ్యారు భారతదేశంలోని ప్రజాతంత్ర వాదులందరికీ భారత కమ్యూనిస్టు పార్టీ విపరీతంగా విజ్ఞప్తి చేసినందున ముఖ్యంగా ప్రజాతంత్రాన్ని రక్షించవలసిందిగా విజ్ఞప్తి చేసినందువల్ల ఆ రోజులలో కమ్యూనిస్టు పార్టీ ప్రతిష్ఠ మునుపెన్నడూ లేనంతగా ఉన్నతస్థాయిలో పెరిగింది. ప్రజలను సమీకరించడంలో దాని శక్తి మునుపెన్నడూ లేనంతగాపుంది అరోజుల్లో వలె కమ్యూనిస్టు పార్టీకి మిత్రులు అంత సంఖ్యలో మునుపెన్నడూ లేరు

కాంగ్రెస్ నాయకత్వం తమ అవిటికాళ్లను ప్రదర్శించితే భారత ప్రజాసీకంలోని విస్తృత ప్రజాసీకం తమ దైర్యాన్ని, ప్రజాతంత్రంలో తమ విశ్వాసాన్ని ప్రదర్శించారు

పోషిలజానికి శాంతియుత పరివర్తనఅంటే మితవాద రివిజనిస్టులకుండే అవహనగా ఈ పాఠకుని ప్రశ్నలో ఉన్నట్లు స్పష్టమౌతున్నది అంతా సవ్యంగా జరిగిపోతుందని ఒక రాష్ట్రంలో ఎన్నికల విజయంనుండి మరో రాష్ట్రంలో ఎన్నికల విజయం పొందడమే తరువాయి అనీ ఆభరున ఒక శుభదినాన పార్లమెంటులో మెజారిటీ లభించుతుందనీ ఈ పాఠకుని అవగాహన భారత దేశంలోని పాలక వర్గం శాంతియుత పరివర్తనను అంగీకరించేటట్లు చేయగల అవకాశం మనకిస్తుంది

రాజ్యాంగపద్ధతిని పార్లమెంటరీ ప్రజాతంత్రాన్ని సంరక్షించాలని భారత కమ్యూనిస్టుపార్టీ చేసిన విజ్ఞప్తిని ప్రజాతంత్రశక్తులు ఎలా అందుకున్నాయో చూస్తే సంక్షోభ కాలంలో ప్రజలపైన అంతర్యుద్ధాన్ని రుద్దచూపే పాలకవర్గ కోర్కెను ఓడించే అవకాశం కలదని స్పష్టమయింది

అయితే కేరళలో అనాడు కమ్యూనిస్టు మంత్రివర్గం ఎందుకు రక్షింపబడలేదు? ప్రధానంగా మనదేశంలోని ప్రజాతంత్ర ఉద్యమం అసహనంగా అభివృద్ధి చెందడంవల్ల ప్రజాతంత్ర ఉద్యమంలో కొన్ని తీవ్రమైన బలహీనతలు ఉండటంవల్ల, అది పాఠ్యం కాదేదు.

భారత దేశమంతటా ప్రజా ప్రదర్శనలు జరిగాయి కాని కలకత్తా ఢిల్లీ బొంబాయి, మద్రాసువంటి చోట్ల మాత్రమే తీవ్రస్థాయిలో జరిగాయి కార్మిక, రైతు, మధ్య తరగతి ప్రజల్లో పెద్ద సంఖ్యలో ప్రజలు సమావేశాలకు గ్యాలీలకు వచ్చినప్పటికీ, ఆ కాలంలో ఇంకా ఈ రూపాలలో అసమ్మతిని ప్రదర్శించేటంతగా ఆనాడు ప్రజాతంత్ర ఉద్యమం శక్తివంతంగా లేదు. ముందుకుపోలేదు అయితే అదిసంభవంకాగల ఛేకపోలేదు ప్రజాతంత్ర ఉద్యమానికిపరికొంత దెబ్బగొట్టేశక్తి లేకుండా శాంతియుతంగానీ లేక శాంతియుతేతరంగాగానీ రోషలిజానికి పరివర్తన సాధ్యం కాదు

కమ్యూనిస్టు నాయకత్వాన ఉన్న మంత్రివర్గాన్ని కూల్చివేసిన తర్వాత, మధ్యంతర ఎన్నికలకైముందుకుపొందలని నినాదం ఇవ్వడమే తర్వాత అదరణీయమైన నినాదం పైప్రశ్న అడిగిన పాఠకుడు ఈ విషయం జ్ఞాపకం ఉంచుకోవాలి ఈ నాడు కూడ 1965 లో ఎన్నికల్లో విజయం సంపాదించడానికి మార్గం ప్రజాతంత్ర బద్ధతే అదరణయోగ్య నినాదమని కేరళకమ్యూనిస్టు సమితి నీళ్ళగ్రేవంగా అంగీకరించింది

భారతదేశంలో పార్లమెంటరీ ప్రజాతంత్రపు బూటకత్వాన్ని బయట పెట్టడానికి మాత్రమే కాదు ఈ విజ్ఞప్తి ఈ లక్ష్యం పొందడానికైతె ప్రజా బహుళత ఏదాపోరాటమూ అవసరమనిచెప్పి నినాదమిది

అంతర్గత తీవ్ర మైన అతివాద మైన నినాదం ఏదీ తటస్థ పడలేదు 1959 విముక్తి పోరాటం' తర్వాత భారత కమ్యూనిస్టు పార్టీ ఆ యుధాలు ధరించాలనీ పార్లమెంటరీ ప్రజాతంత్రాన్ని కూల్చివేయాలనీ ఎవరూ అనాడు కోరలేదు.

శాంతియుత పరివర్తన గురించి కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం రివిజనిజం అవలంబించిందనీ వారెంతగా నిందించినా అవరణ యోగ్యమైన కార్యావరణ విషయం వచ్చేసరికి - నేకమంది అతివాదీ విమర్శకులు భారత కమ్యూనిస్టుపార్టీ నాయకత్వం చేసే సూచనకన్న మరొకటి ఏదీ సూచించడం లేదు.

## శ్రీ మొహిత్ సేన్

అడుకన్న ఉన్నతమైన ప్రజా పోరాటాలు అవలంబించడం సాధ్యంకాలేదు ప్రాథమిక స్థాయిలో ప్రజాతంత్ర శక్తులు చూసిన అనుభవాలు కూడా అనాడు, ప్రజాతంత్రాన్ని భారీ చేసేవారు రెండు నెలలపాటు తమ శేషుల్ని కదలలేకపోయారు

సార్వత్రికసమ్మె దేశవ్యాపకహర్తాళ్, దేశమంతటా రైతుయాత్రలు కొనసాగించగల్గియున్నట్లయితే కమ్యూనిస్టు మంత్రివర్గం రక్షింపబడియుండేది

## జంతువుల పెంపకంలో ప్రమాదాలు

ప్రపంచ ఆరోగ్య సంస్థవారు ఇంతవరకు జంతువుల 80 రకాల ద్వారా రోగాలు రాగలవని నిర్ధారణ చేశారు వీటి నివారణకు గత ఎడతెగ్గా ఆరోగ్య నిపుణులు పనిచేస్తూ వరిపాలు సాధించారు.

జంతువుల ద్వారా మానవులకు 80 రకాల వ్యాధులు రాగలవని ప్రపంచ ఆరోగ్య సమితి వారు ఇప్పటికి రికార్డు చేశారు వీటిలో మొదటి వ్యాధి ప్లేగు దీనిని అదికాలంలోనే కనుగొన్నారు దీని ప్రధాన లక్షణం - అతివేగంగా మనిషినుంచి మనిషికి వ్యాపించడం. భయంకరమైన ఈ వ్యాధి ముందుగా జంతువులలో ఆరంభం కాగలదని ఈ మధ్య కనుగొన్నారు

ప్లేగు వ్యాధి క్రిములు ముందుగా ఎలుకలలో పుట్టి ఈగల ద్వారా అవి కుట్టడంద్వారా వ్యాప్తితోకి వస్తాయి ప్రజలలో ప్లేగు వ్యాధి ప్రబలడానికి ముందు ఎలుకలు విపరీతంగా చనిపోతాయి అనేమా ఇటువంటి ఈ వ్యాధి ఇప్పటికీ అప్పుడప్పుడూ ప్రబలుతున్నది కవి 1720 - 1721 లలో ఫ్రాంసులోని మార్సెల్లెస్ ప్రళయంగా విజృంభించిన తర్వాత ఈ వ్యాధి బరోపా మొత్తంమీద తిరిగి కొనలేదు

కుక్క వెర్రి అనేది కూడా ప్రసిద్ధమైన వ్యాధి ఇది జంతువులకు, మానవులు కూడా వస్తుంది ఈ వ్యాధికి గురి అయిన వారికి ముందుగా శరీరం యావత్తు తిమ్మిర్లు బిగుతువల్ల దారుణమైన నొప్పులు క్రమక్రమంగా ఎక్కువ తగ్గి చివరకు మరణిస్తారు ఈ వ్యాధికి గురియైన వెంటనే పాశ్చర్ వాక్సినేషన్ తీసుకుంటే నూటికి 99 మంది రోగుల ప్రాణం కాపాడవచ్చు అయితే దీనికి చికిత్స కాని, ఆరంభదశ తర్వాత నివారణోపాయం - ని అసాధ్యం తీవ్ర వ్యాధి కుక్కలకు పక్కలకు, పిల్లికుక్కలకు మాత్రమే కాకుండా గుర్రాలకు కూడా రాకుండా కాపాడ వలసిన అవసరం వుంది

పూర్వకాలం నుంచి అందరికీ తెలిసిన మరొక వ్యాధి బాడ్ డిసీజ్ దీనివిగుర్రాలు వగైరాలకు వచ్చే సెలవు రోగం అంటారు జంతువుల గిట్టలలో ఇది పుడుతుంది పిల్లలకు మాత్రమే కాక, మనుష్యులకు కూడా ఇది వస్తుంది కంటి పొరలకు శ్వాస నాళాలకు ఈ వ్యాధి క్రిములు సోకినవారు దీనికి గురి అవుతారు ఈ వ్యాధికి సంబంధించిన పదార్థాలు వున్న ఒక పీపా పగిలినప్పుడు, ఆ లాబొరేటరీలో వున్నవారందరూ మరణించడాన్ని బట్టి ఇదెంత దారుణమైన అంటువ్యాధిగమో గుర్తించవచ్చు ఒక విద్యార్థి వ్యాధిగ్రస్తమైన గుర్రానికి చికిత్సచేస్తూ ఈ వ్యాధి సోకి మరణించాడు ఈ వ్యాధిలో మరణించిన ఒకరి శవాన్ని ఎంతో భద్రమైన ఏర్పాట్లతో కొని పరిశీలిస్తున్న ఒక డాక్టరుకు కూడా ఈ వ్యాధి సోకింది చివరకు ఆయన మరణించాడు. ఈనాడు గిట్టలు గల జంతువుల నన్నింటిని పరిశుద్ధులో జాగ్రత్తగా పరీక్షిస్తున్నారు నెంబా వ్యాధి కలదన్న సూచన ఏమాత్రం కనిపించినా వెంటనే హతమారుస్తున్నారు

రాకాపరిశోధనలవల్ల రోగాణువులవల్ల క్షయ వ్యాధివ్యాప్తి. పూర్వంనుంచి భావిస్తున్నట్లుగా కాక, కొత్త మార్గంలో జరుగుతున్నట్లు తెలియ వచ్చింది. క్షయవ్యాధికి గురి అయిన ఆవుల పాల ద్వారా కాక ఆ గోవుల వాసన తగిలి నందున మానవులలో ఇది వ్యాపిస్తున్నది. పాల ద్వారా జీర్ణకోశంలో ప్రవేశించిన ఈ క్రిములు పిల్లలకు మాత్రమే అపాయం కలిగిస్తున్నవి మెదడు జ్వరం, మెదడు వాపువంటి వ్యాధులు వస్తున్నవి అంటే రోగాణువులకు వచ్చే క్షయ వ్యాధివల్ల మానవులకంటె కుక్కలకు, పిల్లలకు ప్రమాదం హెచ్చుగావుంటున్నది.

విస్కాన్సిన్ క్వీన్‌లాండ్ ఫీవర్ కాపాక్స్ లెప్టాన్ స్పిరోసిస్ వగైరా వ్యాధులు మాత్రమే కాక, స్మాలో పీరోసిస్, మాల్టాఫీవర్ వగైరాలు కూడా జంతువుల ద్వారా వ్యాప్తిచెందే ప్రమాదకరమైన అంటువ్యాధులుగా వున్నాయి మాల్టా ఫీవర్ అనేవి మేకలు, పశువులు, పందులకు ముందుగా వచ్చి వాని వచ్చి పాలద్వారా మానవులలో ప్రవేశించి కాలేయంలోను గర్భకోశంలోను హెచ్చు తెచ్చి రోగ గ్రస్తులను చేస్తున్నవి ఈ వ్యాధి ఆఫ్రికా ఉత్తర అమెరికా దక్షిణ అమెరికాలలో హెచ్చుగా కనిపిస్తున్నది అయితే ఆశ్చర్యమేమంటే 48 వ అమెరికా రేఖను దాటి రావడంలేదు (యు పి ఎస్)

## యుద్ధనివారణ కృషిలో

(3 వ పేజీ తరువాయి)

ప్రజలు లాభపడతారా? లాభపడరు ఎందుకంటే అందువలన మానవునికి మహా ప్రమాదకర పర్యవసానాలుగల అణుపరీక్షలు కొనసాగడమేగాక మొత్తం శాంతిసంఘటనఅంతా చిన్నాభిన్నమై పోయింది అంతేగాదు ప్రపంచంలోని అత్యధిక సంఖ్యాక దేశాలు సంతకంచేసిన ఎత్రంలో ప్రజాభిప్రాయం ఒకసారి భౌతికంగా రూపుదాల్చిన తర్వాత అన్నిరకాల పరీక్షలనూ నిషేధించడమూ అ తర్వాత అంతిమంగా అణ్వాయుధ ప్రయోగాన్నే నిషేధించడమూ 'పరిపరంకాదూ? ఏది ఎక్కువ ఫలవంతం? కోటకు వెయ్యిల నిలబడి దాన్ని వెంటనే సంఘర్షణగా ధ్వంసంచెయమని పిలుపునివ్వడమా లేక కోటలోపలపొచ్చి లోపల చొచ్చిన విజయోత్సాహంతో ఉత్తేజితులైన లక్షలాది ప్రజల తోడ్పాటుతో పాండ్రి అణ్వాయుధాలను అంతమొందించాలని కృతనిశ్చయులైన లక్షలాది ప్రజల తోడ్పాటుతో కోటలోపల పోరాటం సాగించడమా ఏది ఎక్కువ ఫలవంతం? శాంతి పోరాటానికి సంబంధించిన అనేక మౌలిక సమస్యలకు కూడా యిది వర్తిస్తుంది పాక్షిక విజయాలద్వారా సంపూర్ణ లక్ష్యసాధనకు జరిగే పోరాటానికి బలమైన ప్రోత్సాహం లభిస్తుంది

శేషలంభావనాత్మకమైన విషవ కూతల కొరకు యుద్ధ వ్యతిరేక ప్రజా పోరాట తక్షణ సమస్యలనుండి విడిపోవడం వాస్తవ పరిస్థితి నుంచి విడిపోవడం, ప్రమాదకరం అటువంటి పొరపాటు అభిప్రాయాలను అధిగమించడం ద్వారానే, ప్రజలు తమ నిర్ణయాత్మక పాత్రను మరింత కృతనిశ్చయంతో పరిత ఉపయోగకరంగా నిర్వహించగలరు ప్రజలు సామ్రాజ్యవాదంతోనూ సామ్రాజ్యవాదుల ప్రపంచ అణుయుద్ధ ప్రయత్నాలతోనూ మరింత ఉత్సాహంతో పోరాడగలరు

ఇక్కడొక ప్రశ్న ఉత్పన్నమౌతుంది మొదట చెప్పిన క్లాస్‌విట్జుసూత్రం ఇ హ వర్తిస్తుందా? ఈ యుద్ధానికి సికరం అర్థమేమిటి అదినొక్కచోట్ల దేనిమీదుంటుంది యుద్ధం మొదలైతే ఒకనిర్దిష్టరాజకీయవిధానంయొక్క కొనసాగింపే అదిఅనీ కానీ అనిధానాన్ని యుద్ధరంగంలోనే కొనసాగించాలనే అర్థంలేదు

మనం గుర్తించినట్లు ఇప్పటికే సామ్రాజ్యవాదులలో కొన్నివర్గాలు వాళ్ళవిధానాన్ని కొనసాగించ డానికి హేతుబద్ధమైన మార్గంగా అణుయుద్ధాన్ని భావించడంలేదు, కానీ శాంతి శక్తులు సమస్త ప్రయత్నాలనూ కాదని పొగరుబోతులు దే పైచేయిఅయి అణుయుద్ధం ప్రారంభమైతే అప్పుడు సామ్రాజ్యవాద విధానపు కొనసాగింపే అది అనేమాట నిజమే ఐతే క్యూబా సంక్షోభసమయంలో అమెరికాలో అధికారంలో వుండింది కెన్నెడీ యా పొగరుబోతులూ అనే ప్రశ్న మానవజాతి భౌతికే రిండవలసిందే కాదు

ఇనప్పటికీ, ప్రపంచ యుద్ధమేకాక యితర యుద్ధాల సమస్యకూడా వుంది ఉదాహరణకు యిరాను అంగోలా ఎజబ్రా, దక్షిణ వియత్నామ్ ప్రజలూ జాతీయ ఎముక్తి కొరకు సాయుధ పోరాటం సాగిస్తున్నారు పోర్చుగీసు బలసమేతులూ ఆ మెరికా బలసమేతులూ సాగించే మిలిటరీ చర్యలు, వారి దోపిడీ దౌర్జన్య విధానాల కొనసాగింపే ఆఫ్రికాలో ప్రజల విముక్తి పోరాటం వాళ్ళ ప్రగతి ఎంతసేపు కొనసాగింపే గనుక ఆ పోరాటం ధర్మయుద్ధమే దళిత ప్రజల విమోచనోద్యమాలు, చీనా, గినీ దేశాలలోమాదిరీ యుద్ధరహితంగా రాజకీయ స్వాతంత్ర్యం లభించేవరకూ "కొనసాగిన ఉదాహరణలు కూడా వున్నాయి క్యూబా మీద అమెరికా దురాక్రమణను గత సంవత్సరం నివారించడం యీ సమస్యయొక్క మరొక ముఖం

యుద్ధాలకు యింకా అవకాశం వున్న సమాజానికి కొన్ని, సందర్భాలలో యుద్ధాలు అనివార్యమైన సమాజానికి క్లాస్‌విట్జ్ సూత్రంలో యుద్ధానికీ రాజకీయ ఎదానానికీ వున్న గతి తార్కిక సంబంధం వర్తిస్తుంది కానీ తద్భిన్నమైన సోషలిస్టు సమాజంలో ఆ సమాజ లక్ష్యాలను సాధించడానికి యుద్ధంతో అవసరం లేదు

నిజమే- భిన్నసమాజ వ్యవస్థలు వున్నంత కాలం సామ్రాజ్యవాదం తన ప్రత్యేక రాజకీయ పోరాటరూపాన్నే విధించగలుగుతుంది అనేక సందర్భాలలో విధించిందికూడా కాబట్టి సోషలిస్టు దేశాలు తమకు లభ్యమైన వాటిని రక్షించుకోడానికి ఎల్లప్పుడూ సిద్ధంగావున్నాయి విముక్తికొరకు పోరాడేప్రజలుఅనేకసందర్భాల్లో ఆయుధ ధారణద్వారానే తమలక్ష్యం సాధించుకుంటారు.

కానీ, సోషలిజానికి అంతిమ విజయం లభించకముందే ప్రపంచమంతా గమనాన్ని సోషలిస్టు నియమాలు నిర్ణయించడం వృద్ధి పొందుతున్నపరిస్థితిలో, సోషలిస్టుసమాజం తనరాజకీయ పోరాటరూపాలను సామ్రాజ్యవాదం మీద విధించడా గలదు సోషలిస్టుల మాటం వినాస్పద విషయాలకు శాంతియుత పరిష్కారాన్ని గ్యారంటీ చేయగలదు సామ్రాజ్యవాద దోపిడీకోస్కాన్ని ప్రతిప్లవపఎగుమతిని అరికట్టగలదు కృత్రిమంగా కల్పింపబడిన విషమపరిస్థితులను ప్రశాంత పరచగలదు ఇటువంటి ఎనులను యింకా కొన్నిటిని చేయగలదు

సోషలిజం సర్వత్రా జయించిననాడు యుద్ధంమీద శాంతికి అంతిమ విజయం లభిస్తుంది. ఎందుకంటే వైరుధ్యపూరితమైన వర సమాజంలోనే యుద్ధ మూలాలు వున్నాయి సోషలిస్టు కర్తవ్యాలకు నిష్క్రియాత్మకమైన వ్యాఖ్య యిస్తే, ఆ వ్యాఖ్య యెంత అతివిప్లవవాదంతో నిండివున్నా దానివల్ల యే రాజకీయ విధానం ఉత్పన్నమౌకుండంటే ఆ విధానం సామ్రాజ్యవాదం యింకా జీవించివున్న కాలంలో మానవుని ప్రపంచ యుద్ధంనుండి రక్షింపడానికి జరుగుతున్న పోరాటంమీద ఆధునిక ఆయుధాల నూతన స్వభావానికీ, నూతన బలాబల తారతమ్యానికీ పుడే ప్రభావాన్ని గమనించలేదు ఇందుకు విరుద్ధంగా, నూతన ఎరిష్టులను గమనించి వినియోగించుకునే విధానమే సరియైనదీ అత్యంత విప్లవాత్మకమైనదీ

(పీస్ ఫ్రీడం అండ్ సోషలిజం జనవరి 64)

బీహార్ శాసనసభ ఎదుట నిరాహార వ్రతం సాగిస్తున్న కర్పూ రాధాకృష్ణ అను శాసన సభ్యుడు జయప్రకాశ్ నారాయణ కోర్కెమేరకు తనదీక్షను విరమించారు.

# విజ్ఞానశాస్త్రమువల్ల విచారములో వచ్చిన మార్పు

## డాక్టర్ శ్రీపాద గోపాలకృష్ణమూర్తి

విజ్ఞాన శాస్త్రమంటే మానవులు అనుభవము వల్ల సేకరించి ఎదిగిన వ్రాసి పెట్టుటన్న జ్ఞానము ఈ పద్ధతిలోని విశేషము అతి చిత్రమనది ఆ వ్రాసి పెట్టిన ఎద్దతే కొత్త విజ్ఞానానికి దారి చేసేటట్టుంటుంది కనుక విజ్ఞాన శాస్త్రము వల్ల విచారములో వచ్చిన మొదటి మార్పు ఏదీ అంటే 'కొత్త విజ్ఞానము సాధించడానికి మనము అనుభవము వల్ల సేకరించిన వస్తువును క్రమఎద్దతిలో వ్రాసి ఎరిక్లిం చుకోడమె' అన్న నమ్మకము అని చెప్పుకోవాలి తొలి యుగాలలో కొత్త విజ్ఞానం సాధి ఎరము ఎలాగ? అని ప్రశ్నవేస్తే 'పెద్దలు వ్రాసి పెట్టిన పుస్తకాలు చదవడము వల్ల' అని జవాబు చెప్పుకునేవారు మన పూర్వులు ఆ నమ్మకముతో వారి పూర్వులు వ్రాసిన గ్రంథాలు ఉద్ధరించగదనివేవారు. అనుసరించేవారు వారి విచారము ఏ గ్రంథములో ఏమిప్రాసి ఎట్టిపున్నదీ అని మాత్రమే గ్రీసులో ఒకమాట 'గురుత్రానికి పట్టువిన్ని?' అన్న సమస్య తేల్చేయన్నంతో, ఎందేయు శాస్త్రాలన్నీ తిరగవేశారట ఒక యువకు డిన్నాడు 'గురుత్రము నోరు తెరచి లెక్కచెయ్యండి' అని 'నీకు శాస్త్రకారులకు తెలిసిన దానికన్నా ఎక్కువ తెలుసునా భగవా?' అని వాణ్ణి గెంటిపారవేసి పుస్తకాలన్నీ వెతికి ఎండిటులు చివరకు 'గురుత్రము నోటిలో పళ్ళు ఎడివాడంతో యీ వాక్యము వినబడుతుంటుంది అయిన్‌స్టీను 'ఊహాంచను వీలులేనిది ఉండనూ వీలులేదు' అని ఉద్ఘాటించి విచారమునకు వరిధి నిర్ణయించారు జోరుగా మీ వక్కనించి దాటుకుపోయే రాకెట్టులో ఒక గజము బద్ద ఉందనుకోండి రాకెట్టు జోరుగా పోతున్న కొద్దీ ఆ గజముబద్ద కుంచించుకుంటుందట మీ దృష్టిలో రాకెట్టు వేగము సెకనుకు 186 వేల మైళ్ళు అందుకున్నప్పుడు ఆ బద్ద పొడవు నున్న అవుతుంది ఒక వస్తువు పొడవు నున్న అవడమంటే ఏమిటి? రాకెట్టు వేగము సెకనుకు 186 వేల మైళ్ళు దాటిన దనుకోండి అప్పుడా రాకెట్టు ధరము కాదు బ్రూనము - నెగటివ్ అంటారు ఇంగ్లీషులో నెగటివ్ పొడవు ఊహించలేము అయిన్‌స్టీను ఇది ఉండనే వీలులేదు అన్నారు అంటే ఏమన్నమాటా? ఒక వస్తువు వేగము సెకనుకు 186 వేల మైళ్ళు అందుకోడము కాని దాటడము కాని జరగడానికి వీల్లేని పనున లన్నమాట తరంగ యాంత్రికవాదము ఈ ఉదాహరణలను ఇంకా పెంచింది తరంగ వాదము ప్రకారము ఊహించ వీలులేనిది యాంత్రికంగా ఉండడానికే వీలులేదట ప్రయోగసాక్ష్యము దీనికి బొనంబోంది

ప్రయోగ సాక్ష్యమంటేజ్ఞానపరము వచ్చింది. గెలీలియో నుంచి నిన్నటివరకూ సత్యము తెలుసుకోవలంటే ప్రయోగము — అంటే ఎక్స్‌పెరిమెంటు చేసి చూడమన్న దే ఉత్తమ పద్ధతి ఎలక్ట్రానుకణమా? తరంగమా? అన్న ప్రశ్నకి జవాబు తెలుసుకునే ప్రయోగము చెయ్యడానికి వీలులేదు, కనుక అది అనిర్దేశ్యము, విజ్ఞాన శాస్త్రము సూక్ష్మాతి సూక్ష్మ ప్రపంచంలో ప్రవేశించడాలు ఒక గీటు దగ్గర ఆగిపోతోంది. జీవనంటే ఏమిటి? అని జరిగే జిజ్ఞాస కూడా ఇలాగే ఒక గీటు దగ్గర ఆగిపోతుంది కాబోలనిపిస్తోంది నాకు

విజ్ఞానికి పరిధులున్నాయా అన్న బృహత్ప్రశ్నకి జవాబుగా విజ్ఞాన శాస్త్రము ఇదే జవాబు రెండు విధాలుగా ఉన్నది జ్యోతిర్మేఘాలుగా కనిపించే 'నెబ్యులాలు' మహావేగంతో మనకి దూరంగా పోతున్నాయి వాటి వేగము వెల్తురు వేగాన్ని అందుకున్నదంటే వాటి వార్త మనకు చేరే అవకాశమే లేదు కనక విజ్ఞానికి పరిధి ఏదీ అంటే 'జ్యోతిర్మేఘాల వేగము వెల్తురు వేగాన్ని అందుకునేదేం' అని ఒక జవాబు, విజ్ఞానికైతే పరిధులూలేవు పరిమితీలేదు గాని మనకు పరిదయముకాగల విజ్ఞానికి మాత్రమే పరిధులూ పరిమితీ ఉన్నాయంటుంది ఈ వాదము ఇది 'గేమే' వంటిది రెండో వాదము అయిన్‌స్టీనుది విజ్ఞానికి - అనగా మన విజ్ఞానికి - అడ్డే పరిధులు లేవుగాని భూమి ఉపరితలానికి లాగ పరిమితి మాత్రము ఉంది' అంటుంది దీనికి వైజ్ఞానిక సాక్ష్యమూ బలమూ ఉంది నా బుద్ధికి 'గేమే' వాదము కేవలం ఊహ అనిపిస్తోంది అయితే కారణము అదయినా ఇదయినా మన విచారము అందుకొగలిగిన విశ్వము మాత్రము పరిమితమే మన విచారము ఇటు ఎలక్ట్రాను దగ్గరనుంచి అటు జ్యోతిర్మేఘ వేగమువరకూ వ్యాప్తము ఎలక్ట్రాను అంతరంగములోనికి గానీ వెల్తురు వేగము అవతలికిగానీ సాగదేదు మన విచారానికి పరిమితులున్నాయన్నది విజ్ఞానశాస్త్రము తెచ్చిన తాజా మార్పు

(ఆలిండియారేడియో[విజయవాడ]సౌజన్యంతో)

## జెక్ - భారత్ ఆర్థిక సంబంధాలు

(3 వ పేజీ తరువాయి)

పైన తెచ్చిన కర్మాగారాలే కాకుండా ప్రయివేటు రంగానికి కూడా యంత్రాలను సప్లయి చేయడానికి జెక్ ఒప్పందం చేసుకుంది. ఉదాహరణకు ఇటుకల తయారీ కర్మాగారం నిమిషానికి నిర్మిస్తుంది, మోటారు సైకిళ్లు మొదలయినవి అనేక కర్మాగారాలనూ కర్మాగార విభాగాలనూ నిర్మిస్తోంది 1963 జూన్ 26న బొంబాయిలో ఒక కోటిరూపాయల ఖర్చుతో నెలకొల్పబడిన ఆటోమొబైల్ గేర్, యాక్సిల్ కర్మాగారాన్ని కేంద్ర మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ఆవిష్కరించారు

1963 మే 30 వ తేదీన మదురలో యాంత్రిక ఇటుకల కర్మాగారానికి శ్రీ కామరాజ్ నాడార్ శంకుస్థాపన చేశారు.

1909 వ సంవత్సరపు ఒడంబడికలో ఒక భాగంగా 1963 లో సహాయంతో జెక్ బెంగుళూరులో కేంద్ర యంత్ర పరికరాల సంస్థ నిర్మాణం ప్రారంభమైంది. 80 లక్షల ధనసాయంతో జెక్ ప్రభుత్వం భారత దేశానికి బహుమతిగా ఈ సంస్థను నిర్మిస్తూంది. 1963 జూలై 5 న కేంద్రమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం దీనికి శంకుస్థాపన చేశారు

భారతదేశం అత్యధికంగా యంత్ర పరికరాలను కొంటున్నప్పటికీ యీ నిపుణుల శిక్షణ సంస్థను నిర్మించడంలో సహకరిస్తున్నందుకు జెక్ కు భారత దేశం కృతజ్ఞత తెలుపకుండా వుండజాలదు అని బొంబాయి పత్రిక పైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్" వ్రాసింది.

జూలై నెల మొదటివారంలో తిరుచ్చి హైదరాబాద్‌లలో హైస్పెషల్ బాయిలర్ కర్మాగారానికి భారీ విద్యుత్ కర్మాగారానికి నిపుణుల శిక్షణకు యిలాంటి విద్యాసంస్థలే ప్రారంభింపబడ్డాయి ఈ సంస్థలు యీ ఏడాది 800 మంది నిపుణులను తర్ఫీదు చేస్తాయి. మరొక 550 మందిభారతీయనిపుణులు జెక్‌లో ఉన్నత శిక్షణ పొందుతారు.

చెకోస్లొవాక్ ప్రభుత్వం నుండి మరికొన్ని బుణాలు సేకరించడానికి సంప్రదింపులు జరుగుతున్నాయి ఇటీవల ఇందుకై శ్రీ భూతలింగం ప్రభృతులు ప్రాగ్‌కు వెళ్ళారు

1963 లో జెక్ భారత దేశాల మధ్య ఆర్థిక సంబంధాల అభివృద్ధికి చాలాకృషి జరిగింది చాల ప్రగతి సాధించబడింది కూడాను. దీనికి కారణం జెక్ తన సహకారానికి ఎలాంటి రాజకీయ షరతులనూ విధించడంలేదు జెక్ భారతదేశపు ఆర్థికవిధానాన్నిగౌరవిస్తూంది. కాబట్టి ఈ రెండు దేశాల ప్రయోజనాల మధ్య ఎలాంటి వైరుధ్యమూలేదు అందుమూలంగా యీ రెండు దేశాలమధ్య సంబంధాలు శాంతియుత సహజీవనానికీ అంతర్జాతీయ సహకారానికీ చక్కటి దృష్టాంతంగా వున్నాయి.

## పత్రికాలోకం

### సంపాదకున్ని

అన్ని పత్రికలలోనూ [illegible] వ్రాసి ప్రజలు తమకుగల [illegible] గింపుకోడానికి ప్రయత్నించడంఎంతో [illegible] పారిశుద్ధతకోసమో అన్యాయపు పాలన గురించో, యిటువంటి లేఖలు వ్రాస్తారు. వాటిని అధికారులు గమనించి తగుసాయం చేస్తారని ఆశిస్తారు. కాని మనజీవితంలోఅలేఖలని అధికార వర్గం చాలా తక్కువగా దెబ్బ పెడతారు నిజంచెప్పాలంటే వాటి ప్రయోజనముందా? అనిపిస్తుంది. కాని చాలా దేశాలల



ఇటీవల అనంతపురంజిల్లా ఉరవకొండలో సత్యాగ్రహం చేసిన రైతాంగమూ తదితరులు ఇందులో కూర్చున్నవారిలో బ్లాక్ కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ టి రంగన్న, సబ్బులు శ్రీ వి నారాయణరెడ్డి, ఎట్టణ కమ్యూనిస్టునాయకులు శ్రీ జి నెట్టుకిల్లప్ప శ్రీ శిరివారం హనుమంతప్పగారున్నారు

# "సత్యాగ్రహం పార్టీపరిధులను అధిగమించిన ప్రజా వెల్లువ"

## ఉద్యమం విస్తృతే ఇందుకుతార్కాణమని నందిగామసభలో శ్రీ రాజశేఖరరెడ్డిఉద్ఘాటన

నందిగామ ఫిబ్రవరి 28

అదనపు భూమి శిస్తు రద్దుకు, బంజర్ల సత్వర పంపిణీకి సాగుతున్న సత్యాగ్రహం పార్టీ పరిధులను అధిగమించి బ్రహ్మాండమైన ప్రజా వెల్లువగా రూపొందిందనీ ఆ ఉద్యమ విస్తృతీ, ఉధృతీ రుజువు చేస్తున్నాయని ప్రదేశ్ కమ్యూనిస్టు పార్టీ సమితి కార్యదర్శి శ్రీ నీలం రాజశేఖరరెడ్డి నేడిక్కడ జరిగిన బహిరంగ సభలో చెప్పారు

ఈరోజు సాయంత్రం 6 గంటలకు నందిగామలో జరిగింది. స్థానిక శాసన సభ్యులు శ్రీ పిల్లలగాడులో బ్లాక్‌కమ్యూనిస్టు సమితి కార్యదర్శి మర్రి వెంకటేశ్వర్లుగారు ప్రారంభోపన్యాసం చేశారు. ఆచారిగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. స్థానిక సభలో 20 తేదీనుంచి నందిగామలో దనవుల భూమిశిస్తు చట్టం రద్దుకొరకు బంజర్ల పంపకం కొరకు సత్యాగ్రహం జరుగుతోందనీ గ్రామాలనుంచి రైతులు వ్యవసాయకూలీలు దళాలుగా వచ్చి ఎలా పాల్గొంటున్నారని వివరించారు

ఇరవై సంవత్సరాలుగా బంజర్లను సాగు చేస్తున్న వీరిలకు సైతం ప్రభుత్వం పట్టాలు యివ్వకపోగా శిస్తుకు వదిరెట్లు పెనాల్టీలు వేసి ఎలా పీడించుతుందో వెంకటేశ్వర్లుగారు తెలియజేశారు. అలాంటివారికి వెంటనే పట్టాలివ్వాలనీ ఇతర బంజర్లను వ్యవసాయ కూలీలకు పంచాలనీ కోరారు. భూమిశిస్తు 1954 నాటికి 8 కోట్లు వుండగా కాంగ్రెసు ప్రభుత్వం నేటికి 19 కోట్లకు పెంచిందనీ ఇంత దారుణం ఏ రాష్ట్రంలోనూ లేదని వివరించారు. ఈ అక్రమాలను తొలగించడానికే సత్యాగ్రహం జరుగుతోందనీ రైతాంగం అండతో జయప్రదమయ్యేదాకా జరుగుతుందనీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు

తరువాత శ్రీ మద్దుకూరి చంద్రశేఖరరావుగారు మాట్లాడుతూ సత్యాగ్రహోద్యమం మంత్రులు ఆరోపించుతున్నట్లుగా ఎన్నికల దృష్టితో కేవలం ప్రతిపక్షాలు తలపెట్టిన పాక్షిక ఉద్యమం కాదన్నారు

1930 గాంధీజీలో ఉప్పుసత్యాగ్రహయాత్ర ప్రారంభించినపుడు అప్పటి బ్రిటిష్ పాలకులు ఇలాగే విరసంచారనీ కాని 80 రోజుల్లో యావద్భారత ఉద్యమంగా, ప్రజా వెల్లువగా రూపొందిన సంగతి గుర్తుచేశారు. అదే విధంగా ప్రస్తుత సత్యాగ్రహోద్యమం లో గ్రామాలకు గ్రామాలే తరలి రావడం, అన్ని పార్టీలకు చెందినవారు కాంగ్రెసు వారితో సహా పాలొనడం గమనించైనా మంత్రివర్గం రైతాంగయొక్క న్యాయమైన కోర్కెలకు అమోదించాలన్నారు

తరువాత ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ నీలం రాజశేఖరరెడ్డిగారుఉపన్యసిస్తూ సత్యాగ్రహంలో కమ్యూనిస్టులే పాల్గొంటున్నారనీ ఎజెలుపాలొనడంలేదనీకొన్నిపత్రికలు, అధికారులు చేస్తున్న విందాప్రచారాన్ని ఖండించారు. 20 జిల్లాలలో 150 కేంద్రాలలో రోజుకు 6 వేలమందిని పంపగల శక్తి మా పార్టీకి లేదు అన్ని పార్టీలవారు రైతాంగ మంతా కదలడంవల్లనే పుద్యమం ఇంత ఉధృతంగా సాగుతూందనీ' నిరూపించారు కూలీయిచ్చి మందిని సత్యాగ్రహానికిపంపుతున్నారనే అబద్ధపుప్రచారానికి సమాధానమిస్తూ'మాపార్టీకి అంత ఆర్థిక స్తోమతు లేదనీ మీ కందరికి తెలుసు ఉంటే మేము హైద్రాబాద్‌లోనూ ప్రస్తుత మంత్రులు క్రిందినూ వుండేవారు

ఇది అఖిలపక్ష ఉద్యమం న్యాయమైన కోర్కెలకొరకు ప్రజాహృదయాన్ని కదిలించిన దర్శబద్ధమైన హక్కుల కొరకు ఉద్యమం సాగుతున్నందుననే గ్రామాల నుంచి రైతులు కూలీలు చద్దిమూటలు కట్టుకుని మైళ్ళకొలదీ నడవలే లేకబళ్ళపైనవచ్చి సత్యాగ్రహంలో పాలొంటున్నారు మా ఉన్యాసాల

(మిగత 8 వ కాలంలో)

# జమ్మూ-కాశ్మీరు ప్రధానిగా సాదిక్

జమ్మూ, ఫిబ్రవరి 28

కాశ్మీరు జాతీయ మహాసభ ఉపాధ్యక్షుడు శ్రీ జి యమ్ సాదిక్ నేడు జమ్మూ-కాశ్మీరుప్రధానిగా ప్రమాణస్వీకారం చేశారు ఆయనతో పాటు నూతన మంత్రిపర్గ సభ్యులుగా శ్రీ డి పి ధార్ శ్రీ తర్లోక్ ఛండ్‌దత్ మీర్‌ఖాసింలు కూడ ప్రమాణస్వీకారం చేశారు

సదర్-ఇరియాసత్ కరణ్‌సింగ్ ప్రమాణస్వీకారం జరిపారు

ఈ ప్రమాణ స్వీకార ఉత్సవానికి హాజరయ్యేందుకుగాను కేంద్రమంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి ప్రత్యేకంగా ఢిల్లీనుండి ఇక్కడకు వచ్చారు

అధ్యక్షతనధానిలో ఇంకా మరి కొద్ది మందిని మంత్రిపర్గంలో చేర్చుకొనేందుకు ప్రతిపాదించానని పత్రికా విలేకరులతో మాట్లాడుతూ శ్రీ సాదిక్ అన్నారు.

మంత్రివర సంఖ్య 7 గురు కంటే ఎక్కువ ఉండదని ఆయన అన్నారు రేపటి సమావేశంలో మంత్రివర్గ శాఖల విభజన జరుగుతుందని ఆయన అన్నారు

మం డ్లీన్ మంత్రివర్గంలోని సభ్యుల నెవరినైనా చేర్చుకుంటున్నారా అన్న ప్రశ్నకు తాను ప్రయత్నం చేస్తున్నానని ఆయన అన్నారు

మంత్రివర్గంలోని సభ్యులు నెవరినైనా తొలగించుతున్నారా అన్న ప్రశ్నకు తాను ప్రయత్నం చేస్తున్నానని ఆయన అన్నారు

సూతన మంత్రివర్గంలో నలుదురోను ముగ్గురు బక్షి మంత్రివర్గంలో ఉన్నవారే

బక్షి నివాసగృహంలో జరిగిన శాసన సభ్యుల సహపేశంలో సదర్-రియాసత్ డాక్టర్ కరణ్‌సింగ్ లాల్‌బహదూర్‌శాస్త్రి బక్షి గులాంమహమ్మద్‌లు ప్రసంగించారు

బక్షి పరస్పర సహకారంకోసం పిలుపునిచ్చారు

శ్రీ శాస్త్రి మాట్లాడుతూ యావత్తు దేశ రాజకీయాలు, జమ్మూ-కాశ్మీర్ రాజకీయాలు ఒకటే పనే జాతియ మహాసభను అదేవిధంగా కాంగ్రెస్ సంస్థను బలపరచుకోకపోతే మనం కాళ్ళమీద పడతామనీ అన్నారు

శ్రీ సాదిక్ కాశ్మీర్ నాల్గవప్రధాని మార్చి 4వ తేదీన ఈమంత్రివర్గం శాసనసభసమావేశానికి సారథ్యం వహించవలసి ఉంది అప్పటికి మంత్రివరం ఏకతరణకూడా పూర్తవుతాయి ఇంకా ముగ్గురుగానీ నలుదురినిగానీ ఈ మంత్రి పరంలో చేర్చుకోవచ్చు ఎదనీవిరమణ చేస్తున్న షంషుద్దీన్‌నుకూడా మంత్రిపరంలో చేర్చుకోవడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి

పార్టీ సమావేశం నుండి శ్రీ శాస్త్రి సాదిక్‌లు నేటి సాయంత్రం జయపురికి రావటంతోనే అక్కడికి వచ్చిన వందలాది ఎజలు ఆజాద్ చౌక్‌స్థాన్ జిందాబాద్ జవహర్‌లాల్ నెహ్రూ జిందాబాద్ అంటూ పెద్దఎత్తున నినాదాలు యిచ్చారు

కాశ్మీర్‌రాష్ట్రం ప్రజలు అభివృద్ధి పథాన పురోగమించాలనేదే తన ప్రభుత్వ ప్రధాన ధ్యేయం అని శ్రీ సాదిక్ నేడు చేసిన రేడియో ప్రసంగంలో అన్నారు.

ప్రజల న్యాయమైన కోర్కెలను, వాంఛలను ప్రభుత్వం తప్పక నెరవేరుస్తుందని అన్నారు

చైనా, పాకిస్తాన్ దేశాల ప్రమాదాన్ని గురించి ప్రస్తావించి, దేశ భద్రతకు అందరూ ఐక్యంగా నిలవాలన్నారు

కష్టదశలో రాష్ట్రంలోని వివిధ మతాలకు చెందిన ప్రజలు ప్రదర్శించిన ఐక్యతకు ఆయన తన అభినందనల నందజేశారు.

## శాస్త్రి ప్రసంగం

కేంద్ర మంత్రి శ్రీ శాస్త్రి శాసనసభాపార్టీ సమావేశంలో ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రమోజనాలు దేశ ప్రమోజనాల దృష్ట్యా శ్రీ బక్షి కుటీపరిపాలన చేశారన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు,

ఇంకా రాష్ట్రం అనేక చిక్కు సమస్యలను ఎదుర్కొంటున్నది. వాటినన్నింటిని ఐక్యతతో పరిష్కరించుకోవాలి

ప్రభుత్వాలు తప్పకుండాలి. పోతూవుంటాయి. అయితే మూఅభిప్రాయాలలో మార్పుండదు మన కెదురైన చిక్కులన్నింటిని అధిగమిస్తూ ప్రగతి పథాన పురోగమించవలసిందే

శ్రీ బక్షి మాట్లాడుతూ తాను ప్రధాని నెహ్రూ సూచనలకు అనుగుణంగా వ్యవహరించానన్నారు

శ్రీ శాస్త్రి మాట్లాడుతూ యింకా ఇలాఅన్నారు

శ్రీ సాదిక్‌ను శాసనసభాపార్టీ నాయకునిగా ఎన్నుకున్నందుకు చాలా సంతోషిస్తున్నాను నిగ్రహం అనేది ప్రజాస్వామ్యానికి గీటురాయి మనం మన సంస్థను బలపరచుకోక పోయినట్లయితే ఫలితాలు చెడ్డగా వుంటాయి మైనారిటీల మనోగత భావాలను మనం అర్థం చేసుకోవాలి ఈ విషయంలో మనం బ్రిటిష్ ప్రజాస్వామ్యంనుండి కొన్నిగుణపాఠాలునేర్చుకోవాలి

పార్టీ రాజకీయాలలో వ్యక్తిగత విభేదాలు తలెత్తుతాయి అయితే ఆ ఇబ్బందులన్నింటినీ ఎదుర్కొంటూనే ముందుకు పోవాల్సివుంటుంది

ఇప్పుడు మన తనమంత్రివర్గం ఏర్పడుతున్నది. ఆ మంత్రివర్గం ఎదుర్కొనే చిక్కులు దానికుంటాయి కాని ప్రభుత్వం ఒడుదుడుకులు లేకుండా పనిచేయడానికి అందరూ సహకరించాలి

పార్టీ రాజకీయాల నుండి మనతత్వాన్ని రూపుమాపాలి అది ఒక ప్రధాన ధ్యేయంగా వుండాలి

పార్లమెంటు సీట్లకోసం పార్టీలో డిమాండ్ పెరుగుతున్నాయి సీట్లకోసం నా యింటిచుట్టూ అనేక మంది మూగుతుంటారు ఇటువంటి ధోరణిని అరికట్టకపోతే ప్రమాదం తప్పదు

## సాదిక్ జీవిత సంగ్రహం

1912 లో సాదిక్ జన్మించారు అలీగఢ్ విశ్వవిద్యాలయంలో ఆయన న్యాయశాస్త్రాన్ని అభ్యసించారు జమ్మూ కాశ్మీరు రాష్ట్రంలో యువజనోద్యమ ప్రారంభకులలో ఆయన ఒకరు 1930లో మొట్టమొదటిసారిగా జరిగిన విద్యార్థి ప్రదర్శనలకు ఆయన నాయకత్వం వహించారు

అప్పటినుండి జాతీయోద్యమంలో ప్రముఖంగా పాల్గొంటూ వచ్చారు నేషనల్ కాన్ఫరెన్సు ప్రథమ అధ్యక్షుడుగా 1939 లో శ్రీ సాదిక్ ఎన్నికయ్యారు 1934 లో రాష్ట్ర శాసనసభకు ఆయన ఎన్నికయ్యారు షేక్ అబ్దుల్లా మంత్రివర్గంలో శ్రీ సాదిక్‌ను అభివృద్ధి పశుపాల మంత్రిగా నియమించారు 1947 వరకు బక్షి మంత్రివర్గంలో ఆరోగ్య మంత్రిగా ఎనిచేశారు ఆ తరువాత కొన్ని విభేదాలవల్ల ఆయన తన పదవికి రాజీనామా ఇచ్చారు.

# బొంబాయిలో 10 వేలమంది ఔషధ పరిశ్రమ కార్మికుల సమ్మె

బొంబాయి ఫిబ్రవరి 27

బొంబాయిలోని 24 పెద్ద ఔషధ పరిశ్రమలకు చెందిన 10వేల మంది కార్మికులు మొన్న బుధవారంనాడు ఒకరోజు లాంఛన సమ్మె చేశారు మే అండ్ బేకర్ కంపెనీ కార్మికుల కోర్కెలను బలపరుస్తూ వీరు ఈ సమ్మె చేశారు

ఆ సందర్భంలో కార్మికుల కోర్కెలు కక్షతో తొలగించిన కార్మికులను తిరిగి చేర్చుకోవాలనే డిమాండ్‌ను పొందుపరచిన మెమోరాండంను ముఖ్యమంత్రికి కార్మిక మంత్రికి సమర్పించేందుకై కి వేల మందితో బ్రహ్మాండమైన ఊరేగింపు జరిగింది.

అత్యంత క్రమశిక్షణతో కూడిన ఇతర కార్మికుల ప్రదర్శన తమధ్య సంవత్సరాలలోనే ఎన్నడూ జరగలేదని ప్రెస్ ఆఫ్ ఇండియా విలేకరి తెలియచేస్తున్నారు

ఆ తరువాత ఓవల్ మైదానంలో జరిగిన పెద్ద బహిరంగసభలో కమ్యూనిస్టు కార్మిక ప్రదర్శనలో పాల్గొన్నారు.

సభ్యులు క్రేడ్ యూనియన్ నాయకులు శ్రీ ఎస్ జి ఎడ్కర్ శ్రీమతి రోజా దేశపాండే మహారాష్ట్ర ఔషధపరిశ్రమల ఉద్యోగుల అధ్యక్షుడు శ్రీ వి యం వర్గిస్ ప్రసంగించారు

మే అండ్ బేకర్ కంపెనీ ఉద్యోగులు 460 మందిలోను 430 మంది సమ్మెలో పాల్గొన్నారు

మొత్తం సమ్మె చేసిన వారిలో 3 వేలకు పైగా మహిళలు ఉన్నారు దాదాపు వీరంతా

# పలుచోట్ల సత్యాగ్రహం

(1 వ పేజీ తరువాయి)

సత్యనారాయణ ప్రదర్శకుల నుద్దేశించి మాట్లాడారు ఏకెటింగ్ శాంతియుతంగా సాగుతోంది

22 వ తేదీన సర్వోదయ నాయకులు శ్రీ ఎడుమూరి వెంకటరత్నం షరి ముగురు సత్యులు సత్యాగ్రహంచేశారు వీరందరినీ పోలీసులు అరెస్టు చేశారు శ్రీ వెంకటరత్నం లోగడనే అదనపుశిస్తు చట్టాన్ని వ్యతిరేకిస్తూ సత్యాగ్రహంచేసి ఆరునెలలు జైలుశిక్ష అనుభవించారు వీరు హైద్రాబాద్‌లో శ్రీ గోరాతో సత్యాగ్రహం చేశారు

## అనంతపురం

కాంగ్రెసు కార్యకర్త కానూపువల్ల పంచాయతీ అధ్యక్షులు అయిన శ్రీ చాగం పుల్లారెడ్డి నాయకత్వాన 66 మంది నేడు అనంతపురం తాలూకా ఆఫీసుముందు సత్యాగ్రహం చేశారు. వీరిలో 6 గురు ముస్లిం మహిళలతో సహా 19 మంది మహిళలుకూడా పాల్గొన్నారు వీరందరినీ శిక్షాస్మృతి 151 వ సెక్షన్ క్రింద అరెస్టుచేసి పట్టణానికి వెలుపల దూరంగా వదలిపేసి రావడానికి వ్యానులో తీసుకెళ్ళారు

సర్వోదయ కార్యకర్త శ్రీ బెల్లంకొండ నారాయణశెట్టి నాయకత్వాన మార్చి 2వ తేదీన ధర్మవరంలో సత్యాగ్రహం జరుగుతుంది

## కర్నూలు

గార్లేయపురానికి చెందిన 14 మంది శ్రీ ఆర్. కృష్ణమూర్తి నాయకత్వాన కర్నూలు కలెక్టరు కార్యాలయముందు సత్యాగ్రహం చేశారు సత్యాగ్రహంలో పికెటింగ్ చేస్తూ డగా పోలీసులు వారి నందరినీ అక్కడనుండి తొలగించి స్టేషనుకు తీసుకెళ్ళారు

## కొత్తగూడెం

కొత్తగూడెంతాలూకా బెతలంపాడు గ్రామానికి చెందిన 8 మంది శ్రీ టి జోగయ్య నాయకత్వాన 15 మైళ్ళనుండి నడవలిచ్చి నేడుకొత్తగూడెం ఆర్ డి ఓ కార్యాలయం ముందు సత్యాగ్రహం చేశారు వీరిని పోలీసులు అరెస్టు చేశారు

## గన్నవరం

శ్రీయుతులు ఊలాది బాస్కరరావు ఊలాది రామలింగయ్య సూరపనేని సుబ్రహ్మణ్యం శ్రీరాములుగార్ల నాయకత్వాన 77 మంది నేడు గన్నవరం తహశీలు కార్యాలయం ముందు సత్యాగ్రహం జరిపారు సత్యాగ్రహులందరినీ అరెస్టుచేశారు

అంతకుముందు వెల్లిపాడు ఉంగుటూరు వెల్నాతల, నాగవరప్పాడు గ్రామాలనుండి కాలినడకన దప్పులతో నినాదాలతో ఊరేగింపు జరుపుకుంటూ 12 గంటలకు గన్నవరం, తాలూకా ఆఫీసువద్దకు చేరారు వీరికి శాస్త్రి చరణ కమిటీ తరపున శ్రీ మానికొండ మల్లారావు, పట్టణ కమిటీతరపున యలమంచిలి నాగేశ్వరరావుగారలు స్వాగతమిచ్చారు

## తాడేపల్లిగూడెం

తాడేపల్లిగూడెం తాలూకా రైతువ్యవసాయ కూలీ ఉద్యమంకు జమ్మస్థానమైన ఎండగుర్ర గ్రామ రైతులు మహిళలతోసహా మొత్తం 120 మంది 5 దళాలుగా నేడు తాలూకా కార్యాలయం ముందు సత్యాగ్రహం చేశారు దండగర్ర పంచాయతీబోర్డు అధ్యక్షులు శ్రీ మద్ది శేషయ్య శ్రీయుతులు అన్నపరెడ్డి గోపాలం గిత్తాపాండు రంగారావు, గిత్తా రఘునాథరావుగార్లు 102 మంది గల పురుషుల దళానికి నాయకత్వం వహించారు

శ్రీమతి మద్ది సీతమ్మగారి నాయకత్వాన 23 మంది మహిళలుకూడ సత్యాగ్రహం చేశారు

వీరు తాలూకా కేంద్రానికి 8 మైళ్ళ దూరం మంది 20 రెండెడ్ల బండ్లపై, కమ్యూనిస్టు, కాంగ్రెసు జండాలతోను నినాదాలగల బోర్డులతోను అలంకరించుకొని ఊరేగింపుగావచ్చారు. వీరితో 70 సంవత్సరాలకు పైబడిన వృద్ధులు వృద్ధ మహిళలుకూడా ఉన్నారు వీరందరినీ పోలీసులు అరెస్టుచేసి నాయంత్రానికి వదలి వేశారు

## ఉరవకొండ

వెలిగొండ గ్రామానికి చెందిన 41 మంది శ్రీయుతులు లక్ష్మన్న శేషన్న తంబన్న గోవిందప్ప శెట్టి కలప్పగారల నాయకత్వాన నేడు ఉరవకొండతాలూకా కార్యాలయంముందు సత్యాగ్రహం చేశారు వీరిలో ఒక కాంగ్రెసు కార్యకర్త ఒక ఎంచాయతీ అధ్యక్షులు తాలూకా కమ్యూనిస్టు నాయకులు ఉన్నారు

దీనికిముందు జరిగిన ఊరేగింపులో జిల్లా యువజనసంఘ అధ్యక్షులు శ్రీ నారాయణరెడ్డి పాల్గొన్నారు

## సూజీపీడు

పోతురెడ్డిపల్లి గ్రామంనుండి 120 మంది ప్రముఖ కాంగ్రెసు నాయకులు శ్రీ అక్కినేని ఆంజనేయులుగారి నాయకత్వాన నేడు తాసిల్దార్ కార్యాలయంవద్ద పికెటింగ్ జరిపారు పట్టణ కాంగ్రెసు నాయకులు శ్రీ మేకల రాములుగారు ఆంజనేయులుగారిని పూలమాలాంకృతులనుచేసి ఊరేగింపుపెంట పాగారు వయోవృద్ధులు అక్కినేని హూరయ్యగారు కాంగ్రెసు ప్రముఖులు శ్రీ గారపాటి జయరామయ్యగారు, వ్యవసాయ కార్మిక ప్రముఖులు దారా సామ్యుల్ దానం రామయ్యార్లు యీ దళంలో వున్నారు షేక్ బుడేసాహెబ్‌గారి నాయకత్వాన మరో 43 మంది డిప్యూటీ కలెక్టరు కార్యాలయంవద్ద ఎకెటింగ్ జరిపారు ముప్పనూరు రత్తయ్య ముప్పనూరు బ్రహ్మారావు జంగా యిహూన్యుల్ వగైరా ప్రముఖులున్నారు

## పిఠాపురం

శ్రీ వి అనిపిల్లానాయకత్వానపరోఎదిమంది ఎతాపురం డిప్యూటీ తహసీల్దారు కార్యాలయం ముందు సత్యాగ్రహం చేశారు

## రాజోలు

శ్రీ దంతులూరి జగన్నాధరాజు నాయకత్వాన గొంది అంతర్వేది గ్రామాలకు చెందిన 30 మంది, రాజోలుతాలూకా కార్యాలయంముందు సత్యాగ్రహం చేశారు

నిన్న జరిగిన సత్యాగ్రహానికి శ్రీ పిల్లి యిక్కడ ప్రదర్శనలు బహిరంగసభ జరిగాయి,

# 'అక్రమంగా తీసివేసిన ఉద్యోగులను చేర్చుకోవాలి'

## గుంటూరులో 50 వేలమంది కార్మికుల ప్రదర్శన

గుంటూరు ఫిబ్రవరి 23

గుంటూరు పట్టణంలోని గోగినేని అండ్ మిడ్డపల్లి పొగాకు కంపెనీ పనినుండి తొలగించిన 12 మంది ఉద్యోగులను తిరిగి పనిలో పెట్టుకోనందుకు నిరసనగా తీసివేయబడిన మగురుగు ఉద్యోగులు శ్రీయుతులు బోరుగడ్డ రామస్వామి బోరుగడ్డ దేవసహాయం, బొమ్మినేని వెంకటేశ్వరరావు ఈనెల 20 వ తేదీనుండి నిరాహారదీక్ష పాగిస్తున్నారు

ఈ నిరాహారదీక్షను బలపరుస్తూ మంగళగిరి రోడ్డునుండి చిలకలూరిపేట రోడ్డునుండి నగరంపాలెం ప్రాంతంనుండి సంగడిగుంటనుండి 20 వేలమంది కార్మికులు తొలగింపబడిన ఉద్యోగులను వెంటనే పనిలో పెట్టుకోవాలని నినాదాలు యిస్తూ గోగినేనిఅండ్ మిడ్డపల్లి (జి టి యల్) కంపెనీ వద్దకు ఊరేగింపుగా వచ్చారు.

ఈ సందర్భంలో జరిగిన మీటింగులో వీరాస్వామి నాయకత్వం వహించారు మహిళా దళం శ్రీమతి బి కమల నాయకత్వంక్రింద సత్యాగ్రహం చేసింది

## పాలకొల్లు

శ్రీ పెనుమత్స కృష్ణరాజు నాయకత్వాన వెంపగ్రామంనుండి 33 మంది మొగలితుర్రు గ్రామంనుండి ఇద్దరు మొత్తం 35 మంది పాలకొల్లు కలెక్టరు కార్యాలయంముందు, తాలూకా తహసీల్దారు కార్యాలయంముందు నేడు పికెటింగ్ చేశారు, అరెస్టులు జరగలేదు దీనికిముందు పట్టణంలో గొప్ప ఊరేగింపు జరిగింది

## మార్కాపురం

ఈ రోజు మార్కాపురం తిరుపతి వెంకటేశ్వర ఎక్కలి రామయ్య వరకల ఫ్యాక్టరీ కార్మికులు కలసి 50 మందితో శ్రీ యస్ శ్రీ పొత్తం మహబూబ్ పెట్టి చెంచయ్యగార్ల నాయకత్వాన మార్కాపురం ఆర్. డి. ఓ ఆఫీసువద్ద శాంతియుతంగాసత్యాగ్రహంచేశారు

27వ తేదీ మార్కాపురం హరిజనపురం చిన్నపాలుపుల గ్రామాలనుండి 42 మందితో శ్రీ అంబదిపూడి కనకయ్యగారి నాయకత్వాన మార్కాపురం ఆర్ డి ఓ, ఆఫీసువద్ద సత్యాగ్రహం చేశారు

## సూర్యాపేట

గోరింట్ల గ్రామంనుండి 20మంది మద్దిరాల గ్రామంనుండి 28 మంది మొత్తం 48 మంది శ్రీ యు లు దివికొండ వెంకన్న కంగని రాజయ్య నాయకత్వాన సూర్యాపేట తహసీల్ కార్యాలయంముందు సత్యాగ్రహం చేశారు కంగని మల్లయ్య అనే 85 సంవత్సరాల వృద్ధులు ఒక మూగ వల్లపు నరసమ్మ ఈ దళంలో పాల్గొన్నారు

## హుజూర్‌నగర్

మహమ్మద్ జలీం నాయకత్వాన 25 మంది గలదళం హుజూర్‌నగర్ తహసీల్‌కార్యాలయం ముందు సత్యాగ్రహం చేసింది

## అమలాపురం

అమలాపురం ఆర్ డి వో కార్యాలయం ముందు నేడు సామూహిక సత్యాగ్రహం జరిగింది సత్యాగ్రహులు నీరిపల్లి గ్రామంనుండి రెండెడ్ల బండ్లతోను, ఎర్ర బెందాలతోను, నినాదాలు రాసిన బ్యానర్లతోను శ్రీ యస్ రామారావు నాయకత్వాన ఊరేగింపుగా తరలి వచ్చారు శ్రీయుతులు బి జనార్దనరావు జి నారాయణ రివల్లికన్‌పార్టీ కార్యదర్శి శ్రీ వల్లపాటి రామస్వామిగార్లు దళాలకు నాయకత్వం వహించారు

శ్రీయుతులు చింతపల్లి కృష్ణమూర్తి, దంగేటి తులసిరావు శ్రీ రామచంద్రరావుగార్ల నాయకత్వాన మరో మూడుదళాలుసత్యాగ్రహం కొనసాగిస్తున్నాయి

## పాలకొండలో లాఠీచార్జి కాల్పులు జరుపుతామని పోలీసుల బెదిరింపు

శ్రీ కాకుళంజిల్లా పాలకొండలో నేడు 18వ రోజు శాంతియుతంగా సత్యాగ్రహం సాగిస్తున్న దళాలపై పోలీసులు దారుణంగా లాఠీచార్జి చేశారు

దీని ఫలితంగా 28 మందిగల గిరిజన దళానికి నాయకత్వం వహించిన పుప్పాడ గ్రామపంచాయతీ అధ్యక్షుడు శ్రీ వల్లరక లక్ష్మి నాయుడు, చింతాడ గ్రామానికి చెందిన 22 మంది దళానికి నాయకత్వం వహించిన శ్రీ దుప్పాడ పప్పి నాయుడు గాయపడిన వారిలో ఉన్నారు

శ్రీయుతులు సవర అప్రహాం గేదెల హూరయ్య శివ్వం అనాహారావు ఆర్ సెర్రా నాయుడు యెల్లా రామినాయుడు, నేతి రాములు (60) అతిక పరంగు (70) గార్లకు గాయాలు తగిలి రక్తం కారింది. పరంగు పరిస్థితి ప్రమాదంగా వుంది.

ఈ రెండు దళాల సత్యాగ్రహులు తహసీల్ ఆఫీసు వైపుకు వెళుతూ వుండగా ఆఫీసుకు 10 గజాల దూరంలో వీరిని అటకాయించి సర్కిల్ ఇన్‌స్పెక్టరు వర్యవేక్షణక్రింద అసిస్టెంట్ సబ్‌ఇన్‌స్పెక్టరు పోలీసులు సత్యాగ్రహులను బాణాకర్రలతో విపరీతంగా మోదారు సత్యాగ్రహులు తిరిగి తాలూకా కార్యాలయం వరండాలో బైఠాయింపు చేస్తూ వుండగా పోలీసులు వారిని రోడ్డుమీదకు గెంటివేశారు

పోలీసులు కాల్పులు జరుపుతామంటూ సత్యాగ్రహులనుబెదరిస్తూ వుండగా శ్రీయుతులు బి హనుమగ్రీవరావు బంగా అప్పలనాయుడు అప్పటికిపెళ్ళి సత్యాగ్రహులను పైద్య సహాయానికి తీసుకెళ్ళగా వృద్ధాలయింది పోలీసులు లాఠీలను బదులు బాణాకర్రలతో సత్యాగ్రహులను మోదడం గమనార్హం

పోలీసుల దమననీతిని నిరసిస్తూసాయంత్రం కొనసాగిన ప్రదర్శనలు బహిరంగసభ జరిగాయి,

# సరిహద్దులో పాక్ సైనికుల కేంద్రీకరణ

జమ్మూ ఫిబ్రవరి 28

కాశ్మీరులోని యుద్ధ విరమణరేఖ దగ్గరలో పాక్ సైనికుల కేంద్రీకరణ జరుగుతున్నట్లు ఇక్కడకు వార్తలు వచ్చాయి

యుద్ధ విరమణరేఖ పొడవున పాకిస్తాన్ సైనికులు కందకాలు త్రవ్వుతున్నారు టాంకులు శకటాలు సరిహద్దు పొడవునా సన్నాహ కార్యక్రమంలో ఉన్నట్టు పరిశీలకులు తెలియ చేస్తున్నారు

# విద్యుత్ కార్మికులపట్ల ప్రభుత్వ నిరాదరణ వైఖరి

## శ్రీ కె యల్ నరసింహం ఖండన

విజయవాడ ఫిబ్రవరి 27

జీవన వ్యయం నానాటికీ పెరిగిపోతున్న ప్పటికీ జీతాల పెంపుకు గాని కరువు భత్యాన్నిగాని పెంచకపోవడం వల్ల నిరసన తెలుపుతూ ఆంధ్రప్రదేశ్ విద్యుత్‌శాఖ ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు పార్లమెంటుసభ్యుడూ అయిన శ్రీ కె యల్ నరసింహం ఒక ప్రకటన చేశారు

ఆ ప్రకటనలో ఈ క్రింది అంశాలున్నాయి

ప్రభుత్వ డిపార్టుమెంటులలోనే కొంతమంది ఉద్యోగుల కార్మికుల పట్ల ఆంధ్రప్రభుత్వం ఎక్షపాత వైఖరిని నిరాదరణ వైఖరినిఅనుసరిస్తుందుకు ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఉద్యోగుల సంఘం తన తీవ్రమైన అసమ్మతిని తెలియజేస్తోంది

మంత్రి వర స్టాఫుకు చెందిన వారికి కొంతకాలం క్రిందట మూడేళ్ళనంతో కరువు భత్యాన్ని కలిపివేశారు విద్యుత్ శాఖకు చెందిన కార్మికులకు అలా చేయ నిరాకరించారు

రాష్ట్ర కార్మిక సలహాసంఘంవారు కరువు భత్యాన్ని హెచ్చించాలనీ దానిని జీవన వ్యయంతోపాటు పెంచాలనీ, సిఫార్సు చేయగా దానిని కూడా ప్రభుత్వం తిరస్కరించింది

నిత్యావసర వస్తువుల ధరలు నానాటికి పెరిగి పోతున్నందున కార్మికుల నిజవేతనాలు తగ్గి పోతున్నాయి అయినప్పటికి ప్రభుత్వ ఉద్యోగులకు బహుకొద్దిగా మాత్రమే కరువు భత్యాన్ని ప్రభుత్వం పెంచడం శోచనీయం అయినా రాష్ట్రంలో అత్యవసర సర్వీసులలో ఒకటైన విద్యుత్‌శాఖ కార్మికులకు దీనిని వర్తింప జేయలేదు

ఈ పరిస్థితులో కొన్ని మాసాల క్రిందటే ప్రభుత్వానికి తాను సమర్పించిన కోర్కెల సాధనం కోసం విద్యుత్ కార్మికుల సంఘం సమ్మె బ్యాలెట్‌ను తప్పని సరిగా తీసుకో వలసిన పరిస్థితి ఏర్పడింది

అందువలన ఇప్పటికైన ప్రభుత్వం తన విధానాన్ని మార్చుకొని విద్యుత్ కార్మికుల వేతనాలను కరువు భత్యాన్ని హెచ్చించాలని ఆశించుతున్నాను

# ఆత్మకూరులో సామూహిక నిరశన దీక్షకు నిర్ణయం

ఆత్మకూరు ఫిబ్రవరి 28

అధిక శిస్తు చట్టానికి వ్యతిరేకంగా బంజరు భూములు పేదలకు పంచాలని కోరుతూ నిన్న సాయంత్రం యిక్కడ సభ జరిగింది ఈ సభకు శ్రీ కొల్లి చంద్రయ్య అధ్యక్షత వహించారు నెల్లూరు జిల్లా అఖిలపక్ష కార్యాచరణ సమితి కన్వీనరు శ్రీ యు శంకరయ్యగారు సభలో ప్రసంగిస్తూ, ఆంధ్ర దేశంలో జరుగుతున్న సత్యాగ్రహ మహోద్యమంగురించి వివరించారు. ఈసభకు 7పందలమందిహాజరైనారు సత్యాగ్రహ ఉద్యమాన్ని బలపరచాలనీ ఈ సందర్భంలో ప్రభుత్వ వైఖరికి నిరసనగా మారుమందికి శగ్గకలజాతా ఈనెల 29 వ తేదీన తాలూకా ఆఫీసుముందు సామూహిక నిరాహార దీక్ష సాగించాలని ఈ సమావేశంలో నిర్ణయించారు

## కోవూరులో కార్యాచరణ సమితి ఎన్నిక

కోవూరు తాలూకా తురిపెల్ల గ్రామంలో ఫిబ్రవరి 22 న శ్రీ గటాల నాగయ్యగారి అధ్యక్షతన రైత

## బొంబాయి యూత కొలనులో వర్ణ వివక్ష

### పౌరుల నిరసన ప్రదర్శన

బొంబాయి ఫిబ్రవరి 29

యూరపియన్‌ల కోసం మాత్రమే ప్రత్యేకించిన ఒక స్థానిక యూతకొలనులో వర్ణవివక్ష రూపుమాపాలని డిమాండ్ చేస్తూ 200 గురు పౌరులు నిన్న రోజంతా యిక్కడ ప్రదర్శన జరిపారు


నర్సింగ్ స్కూల్

నరమల బలహీనతకున్నూ రక్తబోటు నకున్నూ రాయిబాణము అనుభవయుక్తముగా చేయబడినది

8బి సిసా రు.5-75 పోస్టేజిరు 1 75

ఇండియన్ మెడిసన్‌హౌస్,

విజయవాడ-2

నారసింహరేహ్యాం

బంగారు చేరినది మేహము నిర్కాక నిస్సత్తువను హరించి వీర్యవృద్ధిని బలమును కర్తృవృద్ధినికలిగించును 20తు డబ్బీ రు 8-0-0

రోజాపుష్ప లేహ్యాము

ఆమ్లం గర్భవాతం మందబద్ధకం వారించి తక్కువా విరేచనమును జీర్ణశక్తిని కలిగించు 1రు డబ్బీ రు 1-4-0 పోస్టేజి రు 1-1-0 మా కాపాలలాగు క్యాలండరు ఉచితం ఎ సి ఏ అండ్‌కో ఆయుర్వేద సమాజం పెరిదెవ నెల్లూరుజిల్లా


## బోనస్ కమిషన్ రిపోర్టు ఆమోదానికి మరో అడ్డంకి

### ఆసిఫార్సులు ప్రభుత్వ పరిశ్రమలకు నష్టదాయకమని సరికొత్త వాదన

న్యూఢిల్లీ ఫిబ్రవరి 29

బోనస్‌కమిషన్‌సిఫార్సులుఅమలు పర్చకుండా ఉండడానికి ప్రభుత్వంలోని కొన్ని బలమైనవర్గాలు ఒక కొత్త యోచన ప్రారంభించినట్లు ఈవారం రాజధానిలో కొన్నివార్తలు వ్యాపించాయి ప్రభుత్వరంగంలోని పరిశ్రమలకు లాభాలురావడంలేదని కాగా కమిషన్ సిఫార్సులను అమలు జరప బూనుకుంటే ప్రభుత్వ రంగంలోని పరిశ్రమలకు తీరనిహానిజరుగుతుందని వీరు వాదన ప్రారంభించారు

గతంలో బ్యాంక్ అవార్డును మార్చిన విధంగానే యీ సందర్భంలో గూడా ప్రభుత్వం యేదైనా ఒకటి చేయాలనీ వీరు వాదిస్తున్నారు ఇందుకుకమిషన్‌లోని యజమానుల ప్రతినిధి ఒకరు లేవదీసిన అభ్యంతరం విని యోగించవచ్చని వారు సూచిస్తున్నారు

కమిషన్‌లోని తమ ప్రతినిధి లేవనెత్తిన అభ్యంతరాన్ని సాకుగాతీసుకొని దేశమంతటా యజమానులు ఇప్పటికే గగ్గోలు ప్రారంభించారు

ఈ అభ్యంతరం దృష్ట్యా కమిషన్ నివేదికను యేకగ్రీవముని భావించడానికి వీల్లేదని కార్మిక శాఖ ఉపమంత్రి యింతకు ముందే పార్లమెంటులో ప్రకటించారు

ఈ పరిణామాలన్నింటికీ నిన్న జరిగిన కేంద్ర మంత్రి వర్గ సమావేశంలో చర్చించారు కమిషన్ నివేదికను యథాతథంగా ప్రచురించి దానిపై పార్లమెంటు నిర్ణయాన్ని తీసుకొనే బదులు ఎత్తుత్వమే దానిని సవరించ బూనుకుంటున్నట్లు తెలుస్తున్నది

## జప్తు చేసిన పశువుల మరణం

హైద్రాబాద్ ఫిబ్రవరి 28

మెదక్‌జిల్లా నర్సాపురం తాలూకా తహశీల్‌దారు తక్కావీ బకాయిలక్రింద అర్మాపూరంలో 3 పశువులను శాఖవల్లో 1 పశువును జప్తు చేసి నర్సాపురం తీసుకువెళ్ళారు వాటికి మేత పెట్టక మాధ్యమంతో చనిపోయాయి

## రేడియో

సోమవారం, మార్చి 2

ఈక 1885 ఫాల్గుణ 12

### విజయవాడ

357 1 మీ (840 కిలోసై)

ఉదయం 6-30 సుప్రభాతం: 6-35 ప్రసార విశేషాలు 6-40 అం వా 6-45 హైదరి 6-55 సూక్తిముక్తావళి 7-00 తెలు వా 7-15 చతురంగం 7-30 వీణ: 8-00 ఆం వా 8-15 హైదరిలే 8-30 హైదరిలే 9-00 సమాప్తి

మధ్యాహ్నం: 11-30 రాష్ట్రగానం 11-40 మిడిల్ స్కూళ్ళకు 12-10 వార్తలు-వ్యాఖ్యలు 12-20 లలితసంగీతం 12-30 కార్మికులకు 1-00 వీణ 1-30 ఎల్‌ఎం సంగీతం 1-40 ఆం వా: 1-50 తెలు వా 2 00 సమాప్తి

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం వా 6-15 నేటి విశేషం 6-20 గ్రామస్థులకు 7-00 తెలు వా 7-15 గ్రామస్థులకు 7-30 విజయవాడలో జరిగిన కర్ణాటక సంగీత కచేరీలనుండి కొన్ని ముక్కలు 8-30 ఢిల్లీలే 8-40 విజయవాడలో జరిగిన కర్ణాటక సంగీత కచేరీలనుండి కొన్ని ముక్కలు: 8-55 ప్రస్తుతాంశం 9-00 ఆం వా: 9 15 ఆంగ్లమున: 9 20 వాద్యబృందం 9-30 ఆంగ్లప్రసంగం: 9-45 రసమయి 10-00 మెకట్రాడి సంకీర్తనలు 10-30 ఆం వా: 10-35 సమాప్తి - జనగణమన

### హైద్రాబాద్ - ఎ

405 4 మీ (740 కిలోసై)

ఉదయం 6-30 సుప్రభాతం కార్యక్రమ వివరణ: 6-40 ఆం వా 6-45 భక్తిరంజని శ్రీశైల మల్లికార్జున సుప్రభాతం 6-55 భగవద్గీత 7-00 తెలు వా 7-15 ఎమ్ ఎస్ మహాదేవన్ 8-00 ఆం వా 8-15 ఆర్ భద్రరాజు పైడిపాటిగార్ల గేయాలు 8-30 ఐయార్ 9-00 సమాప్తి

మధ్యాహ్నం: 11-40 వి రిలే 12-10 హైదరి వలె 12-30 వి రిలే 1 00 ఖయాల్ 1-30 లలితసంగీతం 1-40 ఆం వా 1-50 తెలు వా 2-00 హైదరి వలె 2-10 ఉ వా: 2-20 హైదరి వలె 2-30 సమాప్తి

సాయంత్రం: 6 00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా 6 15 ప్రస్తుతాంశం 6-20 కదంబం (హిందీ) 7-00 తెలు వా 7-15 కమరాసీకి రాహ్‌పర్ 7 30 హైదరి వలె 8-50 ఆంగ్లమున 8 55 ప్రస్తుతాంశం 9-00 ఆం వా: 9 15 ఉ వా 9-45 వి రిలే 10-00 వి రిలే 10 30 ఆం వా 10-35 సమాప్తి - జనగణమన

### హైదరాబాద్ - బి

కడప

252 1 మీ (1190 కిలోసై)

విశాఖపట్నం

322 6 మీ (930 కిలోసై)

సాయంత్రం 6-00 నుండి రాత్రి 9-30 వరకు

89 42 మీ (3355 కిలోసై)

(హైదరాబాద్ మాత్రమే)

ఉదయం: 6 30 హైదరి ఎ వలె: 7-45 సమాప్తి

49 02 మీ (4990 కిలోసై)

8-00 హైదరి ఎ వలె 9-00 సమాప్తి

42 02 మీ (7140 కిలోసై)

[హైద్రాబాద్ మాత్రమే]

మధ్యాహ్నం: 11-40 హైదరి ఎ వలె 12-10 క్లారినెట్ 12-30 హైదరి ఎ వలె 2-00 ఎమ్ ఎస్ మహాదేవన్: 2-30 సమాప్తి

సాయంత్రం 6-00 హైదరి ఎ వలె: 6 20 గ్రామస్థులకు 7-00 తెలు వా 7-15 గ్రామస్థులకు 7-30 వి రిలే 8-30 ఢి రిలే 8-40 వి రిలే 8-55 హైదరి ఎ వలె 9-15 ఆంగ్లమున: 9-25 విరామసంగీతం 9 30 హైదరి ఎ వలె 10-30 సమాప్తి-జనగణమన

### మద్రాస్ - బి

ఉదయం. 6-40 ఆం వా 6 45 మంగళగానం 7-00 తెలు వా 7-15 వాద్యగోష్ఠి 7-30 మ ఎ వలె 8-00 ఆం వా: 8-15 సమాప్తి

మధ్యాహ్నం 12-00 కార్మికులకు 12-30 మ ఎ వలె 1-00 కదంబం 1-30 ఆం వా 1 40 గీతమంజరి 1 50 తెలు వా 2-00 మధురగీత 2-10 మ ఎ వలె 2-40 సమాప్తి

211 3 మీ (1420 కిలోసై)

60 98 మీ (4920 కిలోసై)

సాయంత్రం 5-30 పాశ్చాత్య సంగీతం 6-00 ఆం వా 6-05 మ ఎ వలె 6-20 వాతావరణ సూచన స్థానిక ప్రకటనలు (ఆంగ్లం) 6 30 కార్యక్రమ ఎపరణ (తమిళం) 6-35 టి ఎస్ గోపతి 7-00 తెలు వా 7-10 సంగీతమాల 7 30 ఎస్ రాజరత్నం 7-40 నవమదు తపాల్ పెట్టె 8-00 భోతలుకోరినపాటలు 8-30 పి ఎస్ రాజరత్నం 8-50 ఆంగ్లమున 8-55 ప్రస్తుతాంశం: 9-00 ఆం వా 9-10 ఆంగ్లమున 9-30 నేర్చుకునుటకు శిక్ష తప్పదు (నాటిక) రచన పెంపోరావ్ 9-40 రసమయి 10 00 భక్తిరంజని 10-30 సమాప్తి - జనగణమన

## టెండరు నోటీసు

మొవ్వ గ్రామ పంచాయతీ

(దివి తాలూకా — కృష్ణాజిల్లా)

Roc-No 50/64-AI Dated 28-2-64

ఈ దిగువ తెల్పిన ఎనుబు చేయుటకు సీలువేసిన టెండర్లు మొవ్వ గ్రామ పంచాయతీ ఎగ్జిక్యూటివు ఆఫీసరుగారిచే పంచాయతీ ఆఫీసునందు 5-3-64 తేదీ సాయంత్రం 4 గంటవరకు తీసుకొనబడును మరియు టెండర్లు అదే రోజు సాయంత్రం గం 4-30 లకు హాజరైన టెండరుదారుల సమక్షమున తెరువబడును ప్రతి ఎస్టిమేటు పనికి నూటికి రూ 5/- లు వంతున డిపాజిట్టు సొమ్మును చెల్లించి రసీదును టెండరులో జతపరచవలెను యితర వివరములు ఆఫీసు పనిచేయు వేళలందు తెలుసుకొనవచ్చును

| వరుస నెం | పనియొక్క పేరు | ఎస్టిమేటు మొత్తం | డిపాజిట్టు సొమ్ము |
|---|---|---|---|
| 1 | మొవ్వలో (1) గొల్లల బజారు, (2) మొవ్వ కొండవరంరోడ్డు బ్రిడ్జినుండి నడిమి డొంక రోడ్డుబ్రిడ్జివరకు రబ్బిష్ వేయుట | రు 3 300/- | రు 165/- |
| 2 | మొవ్వపాలెంలో మొవ్వ - కాజరోడ్డునుండి స్మశానం వరకు రబ్బిష్ వేయుట | రు 2 000/- | రు 100/- |
| 3 | యిసుక వేయుట యం కోటేశ్వరరావు అండ్ యం రామయ్యగారి ఇళ్ల రోడ్లు | రు 700/- | రు 35/- |
| 4 | టి సుందరామయ్య అండ్ వి వెంకట్రామయ్యగారిఇండ్లరోడ్లు | రు 700/- | రు 35/- |
| 5 | మూలపాలెంలో దేవాలయంనుండి భీమనదివరకు | రు 650/- | రు 30/ |
| 6 | మూలపాలెంలో మొవ్వ - కొండవరం రోడ్డు నుండి టి రామదాసు యింటి వరకు | రు 1 170/- | రు 60/- |

(సం) పి రామమోహనరావు బి ఎ

ఎగ్జిక్యూటివు ఆఫీసరు


దశమ చేనేత సప్తాహము

1-3-1964 నుండి 8-3-1964 వరకు

జంఖానాక్లబ్బు గ్రౌండ్సు ఆవరణలో

"కోఆప్‌ఫాబ్రిక్స్"

చేనేత వస్త్రముల అమ్మకముపై ప్రత్యేక తగ్గింపు

రూపాయికి 10 న పై రిబేటు

నాణ్యమైన చేనేతచీరెలు, ధోవతులు షర్టింగులు దుప్పట్లు, క్యాలెండరు చేయబడిన లాంగ్‌క్లాత్ మల్లులు చెక్‌షర్టింగులు వగైరా వగైరా

★

కుటుంబములో అందరికి కావలసిన రకములు విక్రయించబడును

ఆంధ్రప్రదేశ్‌లోని చేనేతసంఘము లన్నింటిలోను మా డిపోలలోను ఈ సప్తాహ సందర్భమున

అనగా 1-3-1964 నుండి 8-3-1964 వరకు

ప్రత్యేక రిబేటు ఇవ్వబడును

ఆంధ్రచేనేత సహకారసంఘము లిమిటెడ్

విజయవాడ - 3

తి 1-3-1964 సాయంత్రం 7 గంటలకు

సుప్రసిద్ధమద్రాసు సినిమా నర్తకి

కుమారి యస్ విజయలక్ష్మిగారి భరత నాట్య ప్రదర్శనము

శ్రీయుతులు మండవ వెంకటసుబ్బయ్య కొల్లి లక్ష్మణరావుగార్ల నాయకత్వాన రేపల్లెలో ఎబ్రవరి 24 న సత్యాగ్రహం జరిపిన దళం

## వివిధ రాష్ట్రాలలో కార్మికుల నిరశన దీక్ష

విజయవాడ ఫిబ్రవరి 28

**అఖిలభారత కార్మికసంఘాల కార్యాచరణసమితి పిలుపు ననుసరించి ఫిబ్రవరి 20 వ తేదీనుండి 22 వ తేదీ వరకు వివిధ రాష్ట్రాలలో వందలకొలదీ కార్మికనాయకులు, కార్మికులు నిరశనదీక్ష సాగించారు**

ఫిబ్రవరి 20 వ తేదీనుండి 22 వ తేదీవరకు జాతీయ ఆందోళనకమిటి పిలుపు ననుసరించి బీహారురాష్ట్రం మొత్తంమీద 15 పారిశ్రామిక కేంద్రాల్లో వందమందికిపైగా కార్మికసంఘాల కార్యకర్తలు నిరశనదీక్ష సాగించారు

అఖిలభారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ రాష్ట్రసంఘం నాయకులు కార్మికుల కోర్కెలను బలపరుస్తున్న ఎాండ్‌మడ్‌దూర్ సంఘం యు టి యు ఎలతో సంయుక్త కార్యాచరణకు పూనుకోవటానికి సంప్రదింపులు జరుపుతున్నారు

మార్చి 7 వ తేదీనుండి ప్రారంభమయ్యే రెండోదశ ఆందోళనా కార్యక్రమంలో రైతు సంఘం, ఖేత్‌మడ్‌దూర్ సంఘాలతో కలసి సంయుక్తంగా ఆందోళన జరపటానికి నిర్ణయించారు

### గుజరాత్

సంగ్రాను సమితిలో సభ్యులుగా చేరినందుకు కార్మికులపై అమలుపరిచి నిర్బంధం వల్ల నిరసనగా శ్రీ ఇందూలాల్ యాగ్నిక్ ఫిబ్రవరి 17 వ తేదీ నుండి నిరశన దీక్ష ప్రారంభించారు దీనితోబాటు 2 వ తేదీనాడు అహమ్మదాబాద్‌లో 8 వేల మంది కార్మికులు సామూహికనిరాహారదీక్ష పూనారు

బరోడాలో యాభై మంది ఆనంగర్‌లో 25 సురేంద్రనగర్‌లో అయిదుగురు నవ్‌సారి బిల్లిమోరియా కేంద్రాలలోనూ కార్మిక కార్యకర్తలు నిరాహార దీక్ష పూనారు

### కేరళ

కేరళ రాష్ట్రంలో వివిధ పరిశ్రమలకు సంబంధించిన ఎనిమిదివేలమంది కార్మికులు నిరశన దీక్షలో పాల్గొన్నారు.

21 వ తేదీన శాసన సభా భవనంముందు 110 మంది కార్మికులు నిరశనదీక్ష వహించారు శాసన సభా ప్రతిపక్ష నాయకులు శ్రీఇ ఎం ఎస్ నంబూద్రిపాద్, కార్మిక నాయకులు శ్రీ వంక జాక్షన్ శ్రీ సుకుమారన్‌గార్లు వీరిని అభినందించారు శాసనసభలో శ్రీ అచ్యుతమీనన్ వాయిదా తీర్మానాన్ని ప్రవేశపెట్టటానికి ప్రయత్నించగా స్పీకర్ అనుమతి నికాకరించారు

### మధ్యప్రదేశ్

మధ్యప్రదేశ్‌లోని అన్ని పారిశ్రామిక గనుల ప్రాంతాలలో కార్మికులు నిరాహార దీక్ష పూనారు రామ్‌పూర్ ప్రాంతంలో అరవై మంది నిరాహారదీక్ష పూనారు

### మహారాష్ట్ర

బొంబాయిలోనూ, రాష్ట్రంలోని యితర పారిశ్రామిక కేంద్రాలలోనూ కలిపి మొత్తం 15 వందల మంది కార్మికులు నిరశనదీక్ష పూనారు బొంబాయిలో జరిగిన నిరశనదీక్షలో పెజంట్సు అండ్ వర్కర్సు పార్టీ, లాల్ నిషాన్ పార్టీ కూడా పాల్గొనటం ఒక విశేషం

శ్రామిక మహిళా హక్కుల రక్షణ సమితి తరపున 40 మంది మహిళలు కూడా పాల్గొన్నారు

ఫిబ్రవరి 26 వ తేదీన నాగపూర్‌లో ఏ ఐ టి యు సి హెచ్ ఎం ఎస్ పార్వర్డు బ్లాక్‌ల నాయకత్వాన సంయుక్త నిరశనదినం జరిపారు

### మైసూరు

మైసూరు రాష్ట్రంలోని అన్ని పారిశ్రామిక కేంద్రాలలోనూ కార్మికులు ఉత్సాహంగా నిరశనదీక్షలో పాల్గొన్నారు

ఇదే సమయంలో నాన్‌గెజెటెడ్ ఉద్యోగులుకూడా జీవనవ్యయ సూచికతోబాటు కరువు భత్యం పెంచాలనికోరుతూ ఆందోళన ప్రారంభించారు 20 వ తేదీన బెంగుళూరులో సభజరిపారు

### ఒరిస్సా

ఒరిస్సా రాష్ట్రంలో కటక్ చౌద్వార్ హీరాకుడ్ బార్బిల్ రూర్కెలా ప్రాంతాలలో అనేకమంది కార్మికులు నిరశనదీక్ష పూనారు

### పంజాబ్

పంజాబు రాష్ట్రంలో అందనాలకు మించి కార్మికులు నిరశనదీక్షలో పాల్గొన్నారు మొత్తం 339 మంది కార్మికకార్యకర్తలు యీ దీక్షలో పాల్గొన్నారు

లూధియానాలో ఐదువేల మంది కార్మికులుమహావిక్షాపన పత్రంపై సంతకాలు చేశారు

ముక్తసార్, మన్సా చోగవాన్ భటిండా ప్రాంతాలలో రైతులు వ్యవసాయ కార్మికులు కూడా కార్మికుల కోర్కెలకు సానుభూతిగా నిరశనదీక్షలో పాల్గొన్నారు

ఫరీదాబాద్‌లో ఐ ఎన్ టి యు ఎకి చెందిన కార్మికులు ముగుసు నిరశనదీక్షలో పాల్గొన్నారు 22 వ తేదీన జరిగిన ప్రదర్శనలో వారి పతాకాలను పట్టుకొని అనేకమంది జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్‌కుచెందిన కార్మికులు పాల్గొన్నారు

ఈ సందర్భంగా బిలాస్‌పూర్‌లో 22 వ తేదీన పెద్ద పూరేగింపు జరిగింది అనేకమంది మహిళలు కూడా ఊరేగింపులో పాల్గొన్నారు

### రాజస్థాన్

బీహార్‌లో నిరశనదీక్ష పూనిన కార్మికులకు అండగా 21 వ తేదీన అయిదు వేల మంది కార్మికులు పెద్ద ప్రదర్శన చేశారు పట్టణంలోని జౌళి మిల్లులన్నీ మూతబడ్డాయి

### ఉత్తరప్రదేశ్

ఉత్తర ప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాలలో కార్మికులుగాని రైతులుగాని సుమారు అయిదు వేల మంది నిరశన దీక్షలో పాల్గొన్నారు

లక్నోలో జరిగిన నిరశన దీక్షకు అయిదుగురు శాసన సభ్యులు నాయకత్వం వహించారు.

21 వ తేదీన నలుగురు ఇండిపెండెంటు శాసనసభులు ప్రభుత్వ విధానాలకు నిరసనగా ఒకరోజు నిరశనదీక్ష పూనారు

22 వ తేదీన కాన్పూరులో జరిగిన పెద్ద బహిరంగసభలో అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్ ఏ డాంగే ప్రసంగించారు

డెహ్రాడూన్ ప్రాంతంలో 144 వ సెక్షన్ వుండటం మూలకంగా నిరశనదీక్ష చేయలేదు కానీ గ్రామీణ ప్రాంతాలలో పెద్దయెత్తున నిరశనదీక్షలో పాల్గొన్నారు

### పశ్చిమబెంగాల్

పశ్చిమ బెంగాల్లో మొత్తం 200 మంది మూడురోజులపాటు జరిగి నిరశనదీక్షలో పాల్గొన్నారు

కిద్దర్‌పూర్ ప్రాంతంలో 21 వ తేదీన రెండువేలమంది సామూహిక నిరశనదీక్ష కొనసాగించారు.

### ఢిల్లీ

ఢిల్లీ ప్రాంతంలో సుమారు 200 మందికి పైగా కార్మికసంఘ కార్యకర్తలు మూడు రోజులపాటు నిరశన దీక్షలో పాల్గొన్నారు

22 వ తేదీన అయిదువేల మందితో పెద్ద ఊరేగింపు జరిగింది తరువాత బహిరంగసభ కూడా జరిగింది

### గోవా

గోవాలో ముప్పై మంది కార్మిక నాయకులు కార్మికులు నిరశన దీక్షలో పాల్గొన్నారు.

22 వ తేదీన మజీగాన్ రేవు కార్మికులు మొత్తం 400 మంది పని చేస్తూనే నిరశన దీక్ష పూనారు తరువాత ఊరేగింపు బహిరంగ సభ జరిపారు

## పేదలకు న్యాయశాస్త్ర విషయాల్లో సహాయం

### జిల్లా స్థాయిలో కమిటీల ఏర్పాటు

హైద్రాబాద్ ఫిబ్రవరి 29

పేదలకు అర్హులైన వ్యక్తులకు న్యాయశాస్త్ర సంబంధమైన సహకారాన్నిచ్చేటందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జిల్లా స్థాయిలో సహాయకమిటీలను యేర్పాటు చేసింది

ఈ జిల్లా స్థాయి కమిటీలకు ఆయాజిల్లాల కలెక్టర్లు అధ్యక్షులుగా వ్యవహరిస్తారు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ న్యాయవాది వీలైతే రిటైరైన ఒక న్యాయశాఖ అధికారి ఒక సంఘసేవకుడు మరో యిద్దరు ప్రముఖ న్యాయవాదులు యీ కమిటీలో సభ్యులుగా వుంటారు

కలెక్టర్ పర్సనల్ అసిస్టెంటుగానీ లేదా ఆయన కార్యాలయంలోని హుజూరు ఎరస్తారుగానీ, కమిటీకి కార్యదర్శిగావుంటారు

## ఢిల్లీలో హోలీ ఉత్సవాలు

### ప్రశాంతంగా ముగింపు

న్యూఢిల్లీ ఫిబ్రవరి 29

హోలీ ఉత్సవాలు నిన్న యిక్కడ ప్రశాంతంగా జరిగాయి

లోక్ కళాయిండ్ అనే ఒక సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యాన జరిగిన ఒక సమష్టివిందులో రాష్ట్రపతి రాధాకృష్ణన్ రాజధాని మేయర్ శ్రీ హుమ్దీర్ అహ్మద్ లోక్‌సభ స్పీకర్ కేంద్ర మంత్రులతోపాటు అనేక దేశాల దౌత్యప్రతినిధులుగూడా యీ విందులో పాల్గొన్నారు

ఒక పక్షం రోజులుగా అత్యంత వైభవంగా సాగిన హోలీ ఉత్సవాల ముగింపు చాదకంగా యీ విందు జరిగింది

## కమ్యూనిస్టు నాయకుని నిరశన దీక్ష

### అదనపు భూమి శిస్తుకు నిరసనగా

హుజూర్‌నగర్ ఫిబ్రవరి 28

హుజూర్‌నగర్ బ్లాక్ కమ్యూనిస్టు కమిటీ సభ్యులు మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ చింతల వాడి రాములుగారు అధిక భూమి శిస్తు విధింపుకు నిరసనగా 28 వ తేదీ నుండి స్థానిక తహసీల్ ఆఫీసు ముందు నిరాహార వ్రతం చేస్తున్నారు

ఈ రోజు సాయంత్రంతో ఆయన దీక్ష విరమణ చేస్తారు

## గుంటూరు జిల్లాలో అక్కుళ్లకు చిల్లర ధర

### జిల్లా కలెక్టర్ ప్రకటన

తెనాలి ఫిబ్రవరి 27

గుంటూరు జిల్లాలో అక్కుళ్ళు బియ్యం కిలోగ్రాము 0-56 న పై రేటున చిల్లరధరగా ప్రభుత్వం నిర్ణయించినట్లుగా జిల్లా కలెక్టరు ఇక్కడ ఒక సమావేశంలో తెలియ జేశారు

తెనాలి ప్రాంతీయ బియ్యం వ్యాపారుల ఆహార ధాన్యం వ్యాపారుల కిరాణా వర్తకుల సమావేశం మొన్న తెనాలి రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు కార్యాలయంలో జరిగింది

జిల్లా కలెక్టరు శ్రీ పి శ్రీనివాసాచారిగారు ప్రభుత్వంచే నిర్ణయింపబడిన ధర అక్కుళ్ళు 1 కి గ్రాం 0-56 న పై చొప్పున చిల్లరగా అమ్మాలని వ్యాపారస్తులు ఈ ధరను అమలు జరుపుటలో సహకరించవలసినదిగా విజ్ఞప్తి చేశారు ఎవరైనా అమలుజరుపకపోతే తీవ్రచర్యలు తీసుకొనబడుతవని హెచ్చరించారు

సమావేశానికి ఎఎల్ పప్పయిస్ డిప్యూటీ రైతుల్రెడ్డు శ్రీ తె సత్యనారాయణ ఆర్ డి ఓ శ్రీ పి సత్యనారాయణమూర్తి, తదితర అధికారులు హాజరయ్యారు. (ని వి)


అద్దాలమేడ

29-2-64 నుండి

శ్రీనివాస్ విజయవాడ
మినర్వా . విజయనగరం
మినర్వా కాకినాడ
కుమారి .... రాజమండ్రి
గోపాలకృష్ణ . ఏలూరు
వెంకటేశ్వర . గుంటూరు
స్వామీజీ .. భీమవరం

ఆంధ్రప్రదేశ్

నాటకపోటీలు

ఏప్రిల్ 4 5 6 తేదీలలో

పామర్రులో

జరుగును ఎవరములకు వెంటనే వ్రాయుడు.

కోగంటి దుర్గామల్లి కార్జునరావు,

కార్యదర్శి

లలితకళాసమితి పామర్రు, కృష్ణాజిల్లా.

అతిత్వరలో విడుదల

విజయవాడ-శేష్‌మహాల్ | రాజమండ్రి-విజయాటాకీస్

ఈగల్ పిలింస్‌వారి

షికారి

ఈస్టుమన్ కలరు చిత్రం

* రాగిణి
* హెలెన్
* అజిత్
* KN సింగ్

మ్యూజిక్ కోహ్లి

డైరెక్షను MD హాస్పేన్

—వెరైటీ రిలీజ్

సంపాదకవరం: కాట్రగడ్డ రాజగోపాలరావు (అధ్యక్షులు) ఏటుకూరు బలరామమూర్తి తుమ్మల వెంకటరామయ్య విశాలాంధ్ర విజ్ఞానసమితి తరపున ఎడిటర్ ప్రింటర్ అండ్ పబ్లిషర్ కాట్రగడ్డ రాజగోపాలరావు, స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్ విజయవాడ-4